VISALAANDHRA, VIJAYAWADA Phone 376

ఉదయం

Regd No. H. 203

విశాలాంధ్ర

702224

సంపుటి 16, సంచిక 6] విజయవాడ 29—3—1966 మంగళవారం [6 పేజీలు 10 పై

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

నిరసన సమ్మెకు హిందుస్థాన్ ఏరోనాటిక్స్ కార్మికుల నిర్ణయం

బెంగుళూరు, మార్చి 28

1962 63, 64 సంవత్సరాలకు హిందుస్థాన్ ఏరోనాటిక్స్ కంపెనీ తన ఉద్యోగులకు [illegible] చేసుటకు హిందుస్థాన్ ఏరోనాటిక్స్ ఉద్యోగుల సంఘ కార్యవర్గం నిర్ణయించింది.

జయప్రదంగా సాగుతున్న ఆర్.టి.సి. సమ్మె

జంటనగరాలలో వివిధ పరిశ్రమలలోని 20 వేల మంది కార్మికులతో గొప్ప సానుభూతి ప్రదర్శన

గుంటూరులో 20 వేల మంది పొగాకు కార్మికుల సమ్మె; 2వేల ఉద్యోగుల సంఘీభావ ప్రదర్శన

విజయవాడలో 'ఉద్యోగుల-కార్మికుల ఐక్యత'ను వ్యక్తంచేస్తూ ఆరువేలమందితో ఊరేగింపు

"ఆర్. టి. సి. కార్మిక ఐక్య శక్తి"తో రెండువేల బస్సులు పూర్తిగా బంద్

హైదరాబాద్, మార్చి 28

గత రాత్రి 12 గంటలనుంచి నిర్విఘ్నంగా జయప్రదంగా సాగుతున్న ఆర్. టి. సి కార్మికుల సమ్మెను బలపర్చుతూ హైదరాబాద్‌లో నేటి ఉదయాన వివిధ పరిశ్రమలకు చెందిన 20 వేల మంది కార్మికులు సంఘీభావ ప్రదర్శన జరిపారు.

ఆర్ టి. సి బస్సులు మొత్తం 2 వేలు నేడు మూలబడ్డాయి. రోజూ ఈ బస్సులపై 7 లక్షల ప్రయాణీకులు ప్రయాణం చేస్తుంటారు. ఆర్. టి. సి.కి రోజూ రు 8½ లక్షల రాబడి వస్తుంటుంది.

హిందమజ్దూర్ నాయకత్వంగల ఎలెక్ట్రిసిటీ, వాటర్‌వర్క్స్, పబ్లిక్ వర్క్స్ కార్మికులు మూడువేలమంది కూడా నేడు సమ్మె చేస్తున్నారు.

ఎ. పి. టి. యు. సి. కి చెందిన ముప్పాళ్ల 32 కార్మిక సంఘాల నాయకత్వంలోని అనేక వేల మంది కార్మికులు నేడు ఆర్. టి. సి. కార్మికుల పట్ల సానుభూతిగా సమ్మె చేశారు.

హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలో నిన్న అర్ధరాత్రి నుండి ఆర్. టి. సి. కార్మికుల సమ్మె ప్రారంభమైంది.

నగరంలో 5 డిపోలతోపాటు సెంట్రల్ వర్క్‌షాపు కూడా పూర్తిగా మూతపడింది. 15 వందలమంది పనిచేసేవర్క్‌షాపులోకేవలం 15 మంది మాత్రమేయీరోజు పనికోసం వెళ్ళారు. నగరవీధుల్లో ఒక్క ఆర్. టి. సి. బస్సుకూడా కన్పించడం లేదు.

ఈరోజు నగరంలోని ఎలక్ట్రిసిటీ, వాటర్ వర్క్సులోగల కార్మికులుగూడా సమ్మె చేశారు.

ఐ. యన్. టి. యు. సి. నాయకత్వానికి చెంపపెట్టు

సమ్మె నూటికి నూరుపాళ్ళు సఫలం కావడంతో, ఆ సంఘంలో తమదే పై చేయి అంటూ ఐ. యన్. టి. యు. సి. కి చెందిన శ్రీ జి. సంజీవరెడ్డి అండన అనుబంధులు చేసినంటూ వచ్చిన ప్రచార బందారం బట్టబయలైంది.

వారి అప్పిళ్ళు బంధాల్లో కార్మికుల్లో సర్వత్రా నిరసన వ్యక్తమౌతున్నది.

సంఘీభావ ప్రదర్శన

లోగడ తీసుకున్న నిర్ణయం చేరకు యీరోజు పురుషుడు 8 గంటలకు చార్మినార్ వార్తా సమీపంలోని ఆర్. టి సి సమ్మెకు బలపర్చుతూ యితర సంఘాలకు చెందిన 20 వేల మంది కార్మికులు పెద్ద ప్రదర్శన జరిపారు.

ప్రదర్శనలో ఆర్. టి. సి. సమ్మెలకు తమ సంఘీభావాన్ని వ్యక్తం చేసే నినాదాలతో నగర వీధులు యీరోజు నిర్మానుష్యంగా నిండిపోయినట్టుండినవి. ఆ డిపోవద్దు లేవు. యన్. జి. ఓ. ల సమ్మెవలెనుండబడినా, వారికిలాగేరోజు ప్రభుత్వం నెలపెట్టకపోతే బస్సులు ఎలాగూ వుండవనే పుష్టితోలోనేనని ప్రజలు భావిస్తున్నారు.

తెనాలిలో

రాత్రి 12 గంటలనుంచి ఇక్కడ ఆర్. టి సి. సమ్మె శాంతియుతంగా జయప్రదంగా కొనసాగుతున్నది.

నేటి ఉదయం ఆర్. టి. సి కార్మికులు నినాదాలతో డిపోవద్ద శాంతియుతంగా ప్రదర్శన జరిపారు.

ఈ రోజు మొత్తం 100 మంది కార్మికులు ఆర్. టి. యన్. టి. యు. సి కి చెందిన 25 మంది మాత్రం ఉద్యోగులకు డిపో లోపలికి వెళ్ళి పనులు ప్రారంభించి సమ్మెను భగ్నం చేసేందుకు ప్రయత్నించారు.

ఈ విషయం గ్రామాలలో బస్సులు నడుపుతున్న డ్రైవర్లు పంచారు.

తెనాలి యన్.టి.వి. ల ఆధ్వర్యంలో మిగతా కార్మికులు మిగతా 5 పేజీలో

కరీంనగర్‌లో అపూర్వమైనసమ్మె: ఐక్య ప్రదర్శన

కరీంనగర్, మార్చి 28

కరీంనగర్‌లో నేడు ఎన్. జి. ఓ. లు ఉపాధ్యాయులు, నాల్గవ తరగతి ఉద్యోగులు, మున్సిపల్, హైకోర్టు, ఆర్. టి. సి కార్మికులు నూటికి నూరుపాళ్ళు సమ్మెలో పాల్గొని చరిత్రను సృష్టించారు.

ప్రభుత్వపాలన స్తంభించిపోయింది. ఒక్క బస్సుకూడా డిపోనుంచి కదలలేదు.

ఉద్యోగులు కార్మికులమధ్య సంపూర్ణమైన ఐక్యత వ్యక్తమైంది.

కరీంనగర్‌లో కనీ వినీ ఎరుగనిరీతిలో జరిగిన ఐక్యప్రదర్శనలో వేలాది ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహిరంగసభలో కార్మికనాయకులు డాక్టరు వెంకటరామారావు ప్రసంగించారు.

ప్రతిపక్ష నాయకులను అంధకారంలో ఉంచిన ముఖ్యమంత్రి

ఎన్. జి. ఓ.లతో ఒప్పందం కుదుర్చుకొన్న తీరుపై శాసనసభలో శ్రీ పిల్లలమర్రి, శ్రీ తెన్నేటి విశ్వనాథం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, మార్చి 28

యన్ జి. వో. ల కరువుభత్యం విషయంలో జరిగిన ఒప్పందాన్ని శాసనసభకు, ప్రతిపక్షానికి తెలియజేయకుండా రహస్యంగా వుంచినందుకు నేడు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి, శ్రీ తెన్నేటి విశ్వనాథం ముఖ్యమంత్రికి నిరసన తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా తమకుకూడా కరువుభత్యం హెచ్చింపచాలని యన్. జి. ఓలు, తదితర ప్రభుత్వోద్యోగులు చేసిన డిమాండ్లపై, ఎన్ జి వోలలో ముఖ్యమంత్రి చేసుకున్న ఒప్పందాన్ని గురించి శాసనసభలోగాని, ప్రతిపక్ష నాయకులుగాని తెలియజేయకుండా ముఖ్యమంత్రి రహస్యంగా అట్టిపెట్టి నందుకు శాసనసభలో ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు నిరసన తెలియజేశారు.

నిన్నటి సమావేశం వాయిదా ఎలుపక ముందుగా, అప్పటి పరిస్థితిపై ప్రకటన చేయవలసిందిగా తాను ముఖ్యమంత్రిని అడగదలచుకుంటే, సంప్రదాయం ప్రకారమన్నప్పటికీ శాసనసభకు సమాచారం తెలియజేయడానికి ట్రెజరీ బెంచీవారు అవకాశం చూపారని ఎల్లపుమర్రి చెప్పారు. రాత్రి అసాధ్యంగా ఒప్పందం కుదిరినందువల్ల శాసనసభలో ప్రకటన చేయడం సాధ్యంకాకపోయిన, రేడియోద్వారాను, పత్రికలద్వారాను ఆ విషయం సభ్యులు తెలియుటకని వుండవలసిందని చెప్పారు. ఆ నిర్ణయం అంతముఖ్యమైనది అయితే, కనీసం ప్రతిపక్ష నాయకులైన మాపోర్ తెలియజేసివుండాల్సిందిఅని, హఠాత్తుగా ఆయా విషయాలు ప్రభుత్వం ప్రతిపక్షం ఎలాగూ రేపోమాపాలనిగాని, వారి ప్రాధాన్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలనిగాని ఎదురుచూడనట్టుగానే అన్నారు.

అయితే శాసనసభలో నిన్న జరిగిన చర్చలలోనే ఎన్. జి వో. లు కరువుభత్యం హెచ్చింపుపై తమ వాదం తెలియజేయవలసిందిగా ప్రతిపక్ష నాయకులు కోరివున్నందున, ఆ విషయాన్ని జరిగిన ఒప్పందాన్ని శాసనసభలో ప్రకటించడం సంప్రదాయమని అన్నారు. అందుకు బదులుగా ప్రభుత్వం రేడియోలోను, పత్రికలలోను ప్రకటన చేసిందని చెప్పారు. చిట్టచివరకు అందుకు సంబంధించిన వార్తలన్నీ సంతృప్తికరంగా సమస్య పరిష్కారమైనందున తమకు సంతోషంగా వుందని ఆయన చెప్పారు.

కరువుభత్యం హెచ్చింపుపై రాత్రి పన్నెండు గంటలకు ప్రభుత్వానికి, ఎన్. జి. వోలకు మధ్య ఒప్పందం కుదిరిందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శాసనసభలో ఒక విన్న ప్రకటన చేశారు శాసనసభ్యుల్ని కించపరుద్దామనే ఉద్దేశం తనకులేదనీ, ఆ సమాచారం ప్రతిపక్షాలకు వెంటనే తెలియజెయ్యడం అసాధ్యమనీ ఆయన చెప్పారు. ఒప్పందాన్ని గురించి పత్రికలద్వారాను, రేడియోద్వారాను ప్రకటించడం జరిగిందని చెప్పాడు.

అనేకమంది డ్యూటీకి వెళుతూ పెట్రోలు దొరకనందున, ఉద్యోగుల సౌకర్యార్థం మార్చి 29 న నెలపు ప్రకటించామనీ, అందుకుబదులు మరొకరోజు పనిచేయుటకు వారు అంగీకరించాలనీ చెప్పాడు.

ప్రభుత్వోద్యోగులు పరిస్థితులకు అనుగుణంగా ప్రవర్తించినందుకు ముఖ్యమంత్రి సంతృప్తి ప్రకటించాడు. ప్రభుత్వోద్యోగుల కోర్కెలపట్ల సానుభూతితో వ్యవహరించవలసిందిగా తమపార్టీ సభ్యులు ప్రభుత్వానికి సూచిస్తుంటారని, ప్రభుత్వోద్యోగుల కోర్కెలను బలపరచినందుకు ప్రతిపక్షాల వారిని అభినందిస్తాడు.

గత రాత్రి 10 గంటలకు ఉద్యోగుల సంఘ ప్రతినిధులు తమకు కలుగజేయాలని కోరినట్లు చెప్పారనీ, తాను అందుకు అంగీకరించానని. చివరకు ఒప్పందం కుదిరిందనీ చెప్పాడు. ఆ 89 శాతం సంపాదించే వారికి

(మిగతా 5 వ పేజీలో)

తిరుపతిలో 1000 మందితో ఊరేగింపు

తిరుపతి, మార్చి 28

తిరుపతిలో ప్రభుత్వోద్యోగులు, ఉపాధ్యాయులు, నాల్గవతరగతి ఉద్యోగులు 1500 మంది నేడు నిలువుపరు ఉద్యమంలో పాల్గొన్నారు. సూటికి 90 మంది ఈ ఉద్యమంలో పాల్గొన్నారు.

చంద్రగిరి, రేణిగుంట కేంద్రాలనుంచి వచ్చిన వార్తలు కూడా చాలా ప్రోత్సాహకరంగా వున్నాయి.

ఎన్. జి. ఓ. నాయకులతో ప్రభుత్వం చర్చిస్తున్న ఒప్పందం వివరాలు యిక్కడకు అందలేదు. కనుక దానిని గురించి భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి

తిరుపతిలో నేడు 1000 మంది ప్రభుత్వోద్యోగులతో ఊరేగింపు జరిగింది

కర్నూలులో పూర్తి సమ్మె

కర్నూలు, మార్చి 28

కర్నూలులో 27 వ తేదీ రాత్రి 11 గంటలకు తుంగభద్ర ఇండస్ట్రీస్, గవర్నమెంటు ప్రెస్, ఆర్. టి. సి. కార్మికులు 300 మంది ఊరేగింపు జరిపి, కేంద్రప్రభుత్వానికి, ఎ.కు సరిసమానమైన కరువు భత్యం యివ్వాలని కోరుతూ నినాదాలు చేశారు.

ఆర్. టి. సి కార్మికుల సమ్మె గత అర్ధరాత్రినుంచి జయప్రదంగా సాగుతున్నది. ఐ. ఎన్ టి. యు. సి నాయకులు సమ్మెను విచ్ఛిన్నం చేసుటకు జరిపిన ప్రయత్నాలు నిష్ఫలమయ్యాయి

ఐఎన్‌టిటి కార్మికులందరు సమ్మె చేస్తున్నారు.

ఆర్. టి. సి. డిపోవద్ద పెద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడింది.

న్యూఢిల్లీ, మార్చి 26

జనరల్ ఫిషర్ బస్టర్ ఫెడరేషన్ కేంద్ర హోం మంత్రి నందా మార్చి 30 వ తేదీ సాయంత్రం లోపలనే ప్రకటన చేస్తామని ఈ విషయంపై 6 వారాలదాకా తీర్మానాలు రోజులు వచ్చినట్లు స్పీకర్ చెప్పారు.

రాజ్యసభకు కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ భద్రం ఎన్నిక

మొగతా 5 స్థానాలలో కాంగ్రెసు గెలుపు

హైదరాబాద్, మార్చి 28

ఆంధ్రప్రదేశ్ శాసనసభనుంచి రాజ్యసభకు నేడు జరిగిన ద్వైవార్షిక ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ ఎమ్ వి. భద్రం, అయిదుగురు కాంగ్రెసు అభ్యర్థులు ఎన్నికయ్యారు.

అవ్వడంతో వచ్చిన మొదటి ఓట్ల వివరాలు ఇవి

నీలం సంజీవరెడ్డి (కాం) 50, జె. సి. నాగిరెడ్డి (కాం) 44, కోట పున్నయ్య (కాం) 40, కె. వి. మల్లికార్జునుడు (కాం) 40, ఎమ్ వి భద్రం (కమ్యూ) 40.

వీరు అయిదుగురు మొదటిదఫా ఓట్లలో గెలిచినట్లే నెగ్గారు.

మిగతా ఇరువురు అభ్యర్థులు అయిన మీర్ అక్బర్ అలీఖాన్ (కాం) 37 మొదటి ఓట్లు, మార్కిస్టు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ హనుమంతరావు జనకమున్నయ్యకు 24 మొదటి ఓట్లు వచ్చాయి

శ్రీ సంజీవరెడ్డికి అనంగా వచ్చిన మొదటి ఓట్లు మీర్ అక్బర్ అలీఖాన్‌కు వచ్చి కలవటంతో, అతనిస్థానానికి కాంగ్రెసు అభ్యర్థి గెలుపొందాడు.

విజయవాడలో మూలపడిన బస్సులు: నిర్మానుష్యంగా వున్న బస్సుస్టాండ్ దృశ్యం

విజయవాడ, మార్చి 28

నిర్విఘ్నంగా, జయప్రదంగా, శాంతియుతంగా సాగుతున్న ఆర్. టి సి. కార్మికుల సమ్మెను బలపర్చుతూ నేటి సాయంత్రం ఇక్కడ పట్టణంలోని కార్మికులు, ప్రభుత్వోద్యోగులు, ఉపాధ్యాయులు మొత్తం ఆరు వేలమంది బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపారు.

"విభజించి పాలించే ప్రభుత్వ విధానం నశించాలి" "ఆర్. టి. సి. కార్మిక ఐక్యత వర్ధిల్లాలి" ఆర్. టి. సి. ఎంప్లాయీస్‌కు "అదనపు కరువుభత్యం, బోనస్ యివ్వాలి" "ఉద్యోగుల - కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి" పంటి నినాదాలతో నేటి సాయంత్రం ఆరు గంటలకు బస్సుస్టాండ్‌వద్దనుంచి వేలాది కార్మికులు, మధ్యతరగతి ఉద్యోగులతో, ఉపాధ్యాయులతో కలసిన ఊరేగింపు బయలుదేరింది.

గత రాత్రి 12 గంటల నుంచి సమ్మె చేస్తున్న ఆర్. టి. సి. కార్మికులకు ఈ బ్రహ్మాండమైన సంఘీభావ ప్రదర్శన నూతన నోత్సాహాన్ని కలుగజేసింది.

ఐ ఎన్ టి. యు. సి. నాయకత్వం ఈ సమ్మెను విచ్ఛిన్నపర్చడానికి తంపెట్టిన చర్యలను స్థానిక ఐ. ఎన్. టి. యు సి. నాయకులు, సాధారణ సభ్యులు ప్రతిఘటిస్తూ, సమ్మెలో పాల్గొని, ఆర్. టి. సి. కార్మిక ఐక్యతను సాధించడంలో భాగస్వాములు కావడం మరొక ముదావహమైన విషయం.

బస్సుడిపోనుండి బయలుదేరిన ఊరేగింపు పాత టౌన్ చేరేసరికి, అక్కడ మరికొన్ని వేలమంది పబ్లిక్ వర్క్స్, మున్సిపల్, ఉపాధ్యాయులు ఊరేగింపులో కలిశారు.

విజయవాడ పట్టణంలోని వివిధ పరిశ్రమలలోని కార్మికులు, యన్. జి. వోలు, ఉపాధ్యాయులు, నాల్గవ తరగతి ఉద్యోగులు కలసి, సమ్మె చేస్తున్న ఆర్. టి. సి. కార్మికులపట్ల సంఘీభావాన్ని ప్రదర్శిస్తూ, ముక్తకంఠంతో "ఉద్యోగుల-కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి" అని నినాదాలు చేస్తూంగా, రోడ్డుకిరువైపులా నిలబడి, ఈ ప్రదర్శనను తిలకిస్తున్న వేలాది వారు హర్షధ్వానాలు పులకితమయ్యాయి. వారి కళ్ళలో ఆనందోత్సాహాలు వెలిగాయి. ప్రజలను పీడిస్తున్న సమస్యల పరిష్కారానికి ఇలాంటి ఐక్యత ఒక్కటే

(మిగతా 5 వ పేజీలో)

ఎన్ జి ఓ నాయకులతో ప్రభుత్వ ఒప్పందం

రూ. 7 నుంచి 40 వరకు డి.ఎ. పెంచడానికి ముఖ్యమంత్రి అంగీకారం

హైదరాబాద్, మార్చి 27

ఈ రోజు అర్ధరాత్రి ప్రభుత్వోద్యోగుల ప్రతినిధులకు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డికి మధ్య జరిగిన సంప్రదింపుల ఫలితంగా యన్. జి. ఓ. ల కరువుభత్యం విషయమై ఒప్పందం కుదిరింది. దీని ఫలితంగా యన్. జి. ఓ. ల పని నిలుపుదల కార్యక్రమం రద్దయ్యింది.

ఈ ఒప్పందం వల్ల ఉద్యోగుల కరువుభత్యం రూ 7 నుంచి 40 రూపాయల వరకు పెరుగుతుంది.

ముఖ్యమంత్రికి ఉద్యోగుల ప్రతినిధులకు రాత్రి సుమారు 3 గంటలసేపు జరిగిన చర్చలు జరిగినట్లు

ఆర్. టి. సి. కార్మికులు బస్సులు యిస్తామని కార్పొరేషన్ అధికారులు తుదిక్షణంలో ప్రకటించి, కరువుభత్యం విషయం ప్రస్తావనవచ్చిన అర్ధరాత్రి నుంచి 15 వేల మంది ఆర్. టి. సి. ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు. (ఈవార్త పత్రికా విలేకరులు రాశారు)

ముఖ్యమంత్రితో ఎన్. జి. వోల ప్రతినిధులకు కుదిరిన ఒప్పందం ప్రకారం డి. ఎ. హెచ్చింపు ఈ దిగువ విధంగా వుంటుంది.

మూలవేతనం	పెంచిన డి. ఎ.
రు 81 నుంచి	7.
90-140	13
150-209	16
210-320	20
321-399	25
400-600	30
601-1000	40

ఈ పెంచుదల ఏప్రిల్ 1 వ తేదీనుంచి అమలులోకి వస్తుంది.

29 వ తేదీ సెలవుదినంగా ప్రకటించడానికి ప్రభుత్వం అంగీకరించింది అయితే

(మిగతా 5 వ పేజీలో)

కరువుభత్యం హెచ్చింపు పల్లకు. 5.8 కోట్లు అదనపు ఖర్చు

ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, మార్చి 29

ప్రస్తుతం హెచ్చింపబడిన కరువుభత్యంవల్ల ప్రభుత్వానికి 5.8 కోట్ల రూపాయలు అదనపు ఖర్చు కాగలదనీ, సిటీ కంపెన్‌సేటరీ అలవెన్సు ఖర్చు సు 15 లక్షలవరకు అదనపు కలదనీ ముఖ్యమంత్రి పత్రికలవారికి తెలియజేశారు. ఆ 300 లకు తక్కువపరిమితం సంపాదించేవారికి మాత్రమే సిటీకంపెన్‌సేటరీ అలవెన్సు యివ్వబడుతుందని వివరించారు. ప్రస్తుతం జరిగిన ఒప్పందం ప్రకారం ఏకవ్యక్తి కేంద్రసంఘం అధికారులు అలవెన్సు పొందుటం ఎలిమినేట్ అవుతుందని చెప్పారు. ఈ అదనపు అప్పు భరించడానికి రాష్ట్రానికి కేంద్రసహాయం అందిస్తే, అది సహాయం ప్రస్తుతం అయ్యే ఖర్చుకంటే అధికంగా వుంటే, ఆ మిగులు ప్రాంతీయంగా తిరిగి అభివృద్ధికి అలవెన్సు హెచ్చింపుకు వుపయోగపడుతుందని చెప్పారు.

రాజస్థాన్‌లో అరెస్టులు

'బంద్'ను భగ్నం చేయడానికి ప్రభుత్వం చర్య

జైపూర్, మార్చి 28

రాజస్థాన్‌లో వివిధ కార్మిక సంఘాల సంయుక్త కార్యవర్గం నాయకత్వాన రేపు జరుగుబోయే "రాజస్థాన్ బంద్" ఉద్యమాన్ని దెబ్బ తీయడానికి రాష్ట్ర ప్రభుత్వం నేటి మధ్యాహ్నం పలు విధ ప్రదేశాలలో మొత్తం 109 మంది కార్మిక కార్యకర్తలను అరెస్టు చేసింది.

రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డు రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమలలోని కార్మికులకు బోనస్ యివ్వాలని, కరువుభత్యం పెంచాలన్న కోర్కెలను బట్టి చూస్తే ఈ "బంద్" అనివార్యమైంది.

స్మారక సభ

ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు, మాజీ శాసన సభ్యులు, మా నాన్నగారైన దర్శి లక్ష్మయ్యగారు 16—3—66 వ తేదీన స్వర్గస్థులైనారు. వారి సంస్మరణార్థం వారి పెదకూరపాడులో 30-3-66 న స్మారకసభజరుగును. అదేరోజు సాయంత్రం స్మారకప్రతిష్ఠ జరుగును.

ఇట్లు,

దర్శి పానకాలరావు
" కోటేశ్వరరావు
" రాజశేఖర్
" రవీంద్రనాథ్

విశాలాంధ్ర

అధికారభాష

తెలుగును అధికార భాషగా గుర్తిస్తూ ప్రదేశ్ శాసనసభ చేసిన తీర్మానం, అతి ముఖ్యమైనది. ఎంతో ఆలస్యంగా నైనప్పటికీ ఈ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టడం, ఉర్దూకు ప్రత్యేక ప్రతిపత్తి కలిగించవలెనా? కూడదా అనే వివాదంకూడా సమరస ధోరణిలో పరిష్కారం కావటం ముదావహం.

కాగా కేవలం బిల్లు ఆమోదించి నంతమాత్రాన చాలదు. అన్ని ప్రభుత్వ స్థాయిలలోనూ తెలుగును అధికార భాషగా చేసేందుకు విశ్వవిద్యాలయ స్థాయిలో సైతం తెలుగును బోధన భాషగా చేసేందుకు ప్రభుత్వం నిర్మాణాత్మకమైన చర్యలు తీసుకోవాలి.

ఇందుకు ప్రథమ చర్యగా తెలుగు భాషాభివృద్ధికి, సాంకేతిక పదకోశం తయారీకి ఏర్పాట్లు కావించాలి. కీ. శే. కాశీశ్వరరావుగారి అధ్యక్షతన ఒక సాంకేతిక పదకోశం లోగడ తయారు చేయబడ్డది. ఆ పదజాలాన్ని ఆచరణలో పెట్టటమే తరువాయి.

విశ్వవిద్యాలయాల స్థాయిలో సైతం తెలుగును బోధనా భాషచేసినపుడుకాని నేడు ప్రదేశ్ శాసనసభ ఆమోదించిన బిల్లు సత్ఫలితాలు పూర్తిగా అమలు జరుగవు.

ఆంగ్లభాషలో ఉన్నత విద్యపొందిన ఉద్యోగి బృందంతో నేడు పరిపాలన కొనసాగుతున్నది. వీరికి తెలుగు భాషలో వ్యవహారాలు సాగించడం అలవాటుండదు. కనీసం పచ్చే తరం వారైనా తెలుగు భాషలో కనీస ప్రావీణ్యతపొందినవారైతేనేరాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయివరకు, తెలుగుకు అధికారభాషగా నేడు శాసన సభ కలిగించిన హోదా ఆచరణలో నిజమౌతుంది.

ఆధునిక విజ్ఞానశాస్త్రాల బోధనకు, పరిపాలన నిర్వహణకు తెలుగుభాష వినియోగపడదనే అపవాదు ఒకటి ఆంగ్ల విద్యాధికులు ప్రచారంలోపెట్టిన భావం నేటికి కొనసాగుతున్నది.

ఇది పూర్తిగా అసత్య మనటంలో సందేహంలేదు.

శతాబ్దాల తరబడి తెలుగుదేశంలో, సర్వవ్యవహారాలకు తెలుగు వినియోగించబడుతూ వచ్చింది. బ్రిటిష్‌వారి రాకతో ఈ పరిణామం తెగిపోయింది. 2 వేల సంవత్సరాల పైబడిన చరిత్ర ప్రగతిలో గత మూడువందల ఏండ్లుగా ఒక్క అడుగోడ నిర్మింపబడ్డది. రాజకీయంగా ఈ అడుగోడ, స్వాతంత్ర్య సముపార్జనతో తొలిగిపోయినా, సాంస్కృతికంగా మాత్రం ఇంకా తొలగలేదు. ఇప్పుడు ప్రదేశ్‌శాసనసభ ఆమోదించిన బిల్లు ఇట్టి కృషికి ప్రాతిపదిక కావాలి.

మద్రాసువంటి కొన్ని రాష్ట్రాలు ఇదివరకే ఆయా ప్రాంతీయభాషలను అధికార భాషలుగా ఆమోదిస్తూ చట్టాలుచేసి ఉన్నాయి. కాని ఆ రాష్ట్రాలలో సైతం పరిపాలనా వ్యవహారాలు పూర్తిగా మాతృభాషలోనే అన్నిస్థాయిలలోనూ జరగటమనే మార్పు ఇంకా రాలేదు. విశ్వవిద్యాలయాలలో నేటికీ ఆంగ్లమే బోధనాభాషగా కొనసాగుతూ ఉండటమే ఇందుకు కారణం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల చేసిన విశ్వవిద్యాలయచట్టాల సవరణలు, ప్రభుత్వానికి విశ్వవిద్యాలయాలపై విశేషాధికారాలు లభించాయి. ఈ అధికారాలను సమర్థించుకుంటూ ముఖ్యమంత్రి తెలుగును బోధనాభాషగా చేయటంపంటి అంశాలలో తపనతో విశ్వ విద్యాలయాధికారులు సహకరించటం లేదనీ, అందువలననే ఈ చట్టాలు అవసరమైనవని తెలియజేశారు.

అదే నిజమైతే, తెలుగును విశ్వవిద్యలయాల స్థాయిలో సైతం బోధనా భాషగా చేస్తూ ప్రభుత్వం ఎందుకు ఆదేశం ఇవ్వరాదు?

ఏదిఏమైనా, ఆలస్యంగానైనప్పటికి అధికార భాషగా తెలుగును గుర్తిస్తూ ప్రభుత్వం చట్టాన్ని చేయటం ముదావహం. ఇక ఈ చట్టం అమలు జరిపటానికి, విశ్వ విద్యాలయాల్లో సైతం తెలుగును బోధనాభాషగా చేసేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

సైగాన్‌లో విద్యార్థి ప్రదర్శనలు

కై ప్రభుత్వాన్ని ఖండిస్తూ

సైగాన్, మార్చి 27

ప్రభుత్వ అర్థిక విధానాలను నిరసిస్తూ నిన్న సైగాన్‌లో విద్యార్థులు యువకులు ఒక పెద్ద ప్రదర్శన జరిపారు. 'కై నిరంకుశ పాలన నశించాలి', ప్రజా స్వామ్యం వర్ధిల్లాలి. అంటూ వారు నినాదాలు చేశారు.

ప్రదర్శన అనంతరం బొద్దమత కేంద్రంలో 8 వేలమంది ప్రజలు హాజరైన ఒక పెద్ద బహిరంగ సభ జరిగింది. వక్తలు ప్రభుత్వ అర్థిక విధానాలను అతి తీవ్రంగా ఖండిస్తూ ప్రసంగాలు చేశారు.

సైగాన్ తీరంలోఅమెరికా నౌకా సైన్యం

సైగాన్‌కు దక్షిణంగా 30 మైళ్ళ తీర ప్రాంతంలో గెరిల్లాలను పట్టుపెట్టేందుకు కంటా, నిన్నటినుండి అమెరికన్ నౌకా సైన్యం దిగనారంభించింది. అయితే వారికి గెరిల్లాలు మాత్రం ఎక్కడా కన్పించలేదు, నుండు జాగ్రత్తకోసం యీ 30 మైళ్ళ ప్రాంతంమీద విమానాల్లోనుంచి దుంపగా బాంబులవర్షం కురిపించారు.

మెకాంగ్‌డెల్టా ప్రాంతంలో తమ సైనికులు శత్రువును చుట్టుముడుతున్నారనీ, యిప్పటికి 245 మంది గెరిల్లాలను చంపేశారని అమెరికన్‌వర్గాలవారు చెప్పుచుండు న్నారు.

భారత రైల్వేలకు ప్రపంచ బ్యాంకుచే 30 కోట్లు రుణం

బొంబాయి, మార్చి 26

భారత రైల్వేల పెట్టుబడి అవసరాలకు ప్రపంచ బ్యాంకు రు 30 కోట్లు రుణం యివ్వనున్నదని తెలియవచ్చింది.

భారత దేశంలో ప్రపంచ బ్యాంకు, ప్రపంచ అభివృద్ధి అసోషియేషన్‌ల పెట్టుబడులపై ప్రపంచ బ్యాంకు ప్రకటన చేస్తూ ఈ విషయాన్ని తెలిపింది.

భారత ప్రభుత్వ ప్రతినిధులలో యీ విషయమై వాషింగ్టన్‌లో త్వరలో చర్చలు ప్రారంభమవుతాయని కూడ ఆ ప్రకటన తెలిపింది.

భారత ఉక్కు పరిశ్రమ అభివృద్ధికిగాను ప్రపంచబ్యాంకు రెండు రుణాలు యిస్తుందని, అవి త్వరలోనే విడుదల యిస్తుందని కూడ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

భారతదేశానికి బ్యాంకు మొత్తం 972 మిలియను డాలర్లు అప్పు యిచ్చింది. ప్రపంచ అభివృద్ధి సంస్థ 633 మిలియను డాలర్లు రుణాలు యిచ్చిందని ఆ ప్రకటన తెలిపింది.

తూర్పు జర్మనీ ప్రతినిధివర్గం స్వదేశానికి పయనం

న్యూఢిల్లీ, మార్చి 27

మనదేశంలో 5 రోజులపాటు పర్యటించిన తూర్పు జర్మనీ ప్రభుత్వ ప్రతినిధివర్గం యీ రోజు సాయంత్రం స్వదేశానికి తిరిగి బయలుదేరి వెళ్ళింది.

ఢిల్లీ విమానాశ్రయంలో భారత వాణిజ్య శాఖ ఉపమంత్రి, విదేశాంగ శాఖ ఉన్నతోద్యోగులు కొందరు వారికి వీడ్కోలిచ్చారు.

జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ ఉపప్రధాని డాక్టర్ లిబాస్కీ వారి నెంబర్చిన ప్రతినిధి వర్గసభ్యులు భారత-తూర్పు జర్మనీలమధ్య వాణిజ్యాభివృద్ధి బి.రా.సలో తమ దేశపు సభ్యత్వం గురించి, భారత ప్రభుత్వ నాయకులతో సంభాషణలు జరిపారు.

3 సం॥ ఇంజనీరింగ్ కోర్సుకు ప్రభుత్వ అంగీకారం

విద్యార్థి నాయకుని హర్షం

హైద్రాబాద్, మార్చి 27

పాలిటెక్నిక్ విద్యార్థులు కోరినట్లుగా 3 సంవత్సరాల ఇంజనీరింగ్ కోర్సును ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం అంగీకరించింది.

ఇందుకు ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ యస్. సుధాకరరెడ్డి హర్షం ప్రకటిస్తూ, వచ్చే విద్యాసంవత్సరం నుండే ఈ కోర్సును ప్రారంభించాలని కోరారు.

స్టూడెంట్సు యూనియన్‌కు విద్యార్థులే అధ్యక్షులుగా వుండాలనే, అంతర్ పాలిటెక్నికల్ విద్యార్థి సంఘాన్ని గుర్తించాలనే విద్యార్థుల కోర్కెలను ప్రభుత్వం ఆమోదించాలని ఆయన డిమాండు చేశారు.

సమైక్యంగా పోరాడి విజయం సాధించిన పాలిటెక్నిక్ విద్యార్థులను ఆయన తన ప్రకటనలో అభినందించారు.

తూర్పు జర్మనీలో భారత వాణిజ్య ప్రతినిధి సంస్థ

ఏర్పాటుచేసే సూచన

న్యూఢిల్లీ, మార్చి 26

బెర్లిన్‌లో భారతదేశం ఒకరకమైన తన వర్తక ప్రతినిధి సంస్థ నెలకొల్పుచుందని, భారత వాణిజ్యమంత్రితో జరిపిన సంభాషణల ఫలితం లభించి అని తూర్పుజర్మనీ ఉపప్రధాని డాక్టర్ విట్‌రోవర్స్కీ తెలిపారు.

పశ్చిమ జర్మనీ కక్షవాది విధానంతో యేమాత్రం హక్కులేకని తూర్పు జర్మనీ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఉల్బిగాంగ్ కిస్ పెట్టర్‌లు పశ్చిమ జర్మనీ శాంతి ప్రతిపాదనలపై వ్యాఖ్యానించారు.

తూర్పు యూరపు దేశాల మొత్తం పశ్చిమ జర్మనీ ప్రభుత్వం నాజీపంథాలో పోట్సడాం ఒప్పందాన్ని ధృవీకరిస్తున్నదని, జర్మనీల్లో వేకిలా విషయంలో మ్యూనిచ్ ఒప్పందం చెల్లనేరదని ప్రకటించిందని వారన్నారు.

కొన్ని పత్రికల కారణంగా పశ్చిమ జర్మనీ ప్రభుత్వం తాను కక్షవాదులకామని ప్రకటించుచున్నారని, కాని వాస్తవానికి దీనికి విరుద్ధంగా వున్నాయని డాక్టరు కిస్ పెట్టరు అన్నారు.

తాను కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్‌తో జరిపిన చర్చ పూర్తిగా సంతృప్తిగా వున్నాయని, ఆయన తూర్పుజర్మనీ ప్రయత్నాలను అంగీకరించారని డా. హూగర్‌బెట్ తెలిపారు.

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, తూర్పు జర్మనీలమధ్య నానాటికి సంబంధాలు బాగా పెరుగుతున్నాయని ఆమె తెలిపారు.

యూరపులో శాంతి భద్రతల ప్రయోజనాల దృష్ట్యా రెండు జర్మనీలు పున్నవనే వాస్తవాన్ని గుర్తించక తప్పదని నేడిక్కడ జరిగిన భారత - తూర్పు జర్మనీ మైత్రీ సంఘ సమావేశంలో తూర్పు జర్మనీ ఉపప్రధాని తెలిపారు.

ఐ. రా. స. లో తూర్పుజర్మనీకి సభ్యత్వమిస్తే, యూరపులోనూ, ప్రపంచంలోనూ శాంతి బలపడ్తుందని విదేశాంగశాఖ ఉపమంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమానికి ఢిల్లీ మేయరు శ్రీ సూరుద్దీన్, లోక్ సభ డిప్యూటీ స్పీకరు శ్రీ కృష్ణమూర్తిరావు, అనేకమంది పార్లమెంటు సభ్యులు హాజరయ్యారు.

మే 3వ వారంలో బొంబాయిలో ఎ. ఐ. సి. సి. సభ

బొంబాయి, మార్చి 26

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యర్యాన మే మూడవ వారంలో అఖిల భారత కాంగ్రెసు కమిటీ సమావేశం జరుగనున్నదని, ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలియజేశారు.

ఈ సమావేశం ఉత్తర బొంబాయిలోని సాంతంక్రూజ్ హాలులో మే 21 న జరుగనున్నదనీ, ఇదే హాలులో రెండు సంవత్సరాల క్రితం ఎ. ఐ. సి. సి. సభను కీ. శే. నెహ్రూ ప్రారంభించారని ఆయన తెలిపారు.

గుంటూరులో పప్పుధాన్యాల, కాయగూరల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. పాత నియ్యం పొరక్కు స్థానికప్రజలు నానా ఇబ్బందులు పడుతూ వున్నారు.

తెలుగును అధికార భాషగా చేసేబిల్లుకు ఆమోదం

మైనారిటీ భాషలకు రక్షణలు

హైదరాబాద్ మార్చి 27

ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ రాష్ట్రంలో తెలుగును అధికార భాషగా చేసే బిల్లును నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది.

రాష్ట్రంలో కొన్ని ప్రత్యేక ప్రాంతాలలో ప్రభుత్వం ఒక ప్రకటనద్వారా నిర్దిష్ట వ్యవధి పూర్తి అయ్యేవరకు ఉర్దూను, లేక మరే ఇతర భాషనైనా ఉపయోగించడానికి అవకాశం కల్పించే 7 వ క్లాజుపై శాసన సభలో తీవ్రమైన వర్చలు, వాదోపవాదాలు జరిగాయి.

7వక్లాజులో 'ఉర్దూ' అనేమాట వున్నప్పుడు ఇతర అల్ప సంఖ్యాక భాషలను కూడా పేర్కొనకపోవడం అవసరమని అనేకమంది సభ్యులు అభిప్రాయపడ్డారు.

న్యాయమంత్రి శ్రీ వి. వి. నరసింహారావు బిల్లును ప్రతిపాదించారు.

ఉర్దూను రక్షణ కల్పిస్తూ బిల్లును ఆమోదించే హక్కు శాసనసభకులేదని శ్రీ వందే మాతరం రామచంద్రరావు తెచ్చిన పాయింట్ ఆఫ్ ఆర్డరును డిప్యూటీ స్పీకరు గ్రోసి వేశారు. స్వతంత్ర పార్టీ సభ్యులు శ్రీచేరపాండె లేవదీసిన అభ్యంతరాన్నికూడా డిప్యూటీస్పీకరు నిరాకరించిన అనంతరం బిల్లుపై చర్చ ప్రారంభమయింది.

తెలుగును ఆంధ్రప్రదేశ్ అధికార భాషగా చేస్తూ లోగడ అనధికార బిల్లును ప్రవేశపెట్టిన శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య బిల్లుపై చర్చను ప్రారంభిస్తూ ఈ బిల్లు చరిత్రాత్మకమైనదన్నారు. ఇప్పటికైనా బిల్లును సవరించినందుకు ప్రభుత్వాన్ని అభినందించారు. 7 వ క్లాజులో ఒక్క ఉర్దూను మాత్రమే పేర్కొని, ఇతర మైనారిటీ భాషలను నిర్దిష్టంగా పేర్కొనకపోవడం సరికాదని, వాటికి కూడ రక్షణగా పేర్కొనాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రసంగిస్తూ 7వ క్లాజులో ఉర్దూను ప్రత్యేకంగా పేర్కొన్న విషయంపై ముఖ్యమంత్రి వివరణ ఇస్తే బిల్లుపై తీవ్రమైన ఉపన్యాసాలు, చర్చలు అవసరం లేదన్నారు. 'ఉర్దూ' అనే పదం అందులో చేర్చినప్పుడు ఇతర మైనారిటీ భాషలను కూడ పేర్కొనడం అవసరమని అన్నారు.

శ్రీ విశ్వనాథం బిల్లుపై యిలా అన్నారు "బిల్లుపై అభిప్రాయాలు చెప్పవలసిందిగా ముఖ్యమంత్రి కొన్నాళ్ళ క్రితం కోరారు బిల్లులో మైనారిటీ భాష లన్నిటికి రక్షణ ఇవ్వడం అవసరమని ఉర్దూను మాత్రమే ప్రత్యేకంగా పేర్కొనవలసిన అవసరం లేదని ఆయనకు సూచించడం జరిగింది. అందుకు ముఖ్యమంత్రి అంగీకరించారు కూడ. కాని 7 వ క్లాజు ఆ రూపంలో లేదు. అందువల్ల దీనిపై ఇన్ని వాదోపవాదాలు జరుగుతున్నాయి. ఏ భాషకు రక్షణ వుండాలో నిర్ణయించేహక్కు ప్రభుత్వం దఖలు పరచుకోవడం తప్పు. ఈ క్లాజుద్వారా ప్రభుత్వం ఏ భాషనైనా అధికార భాషగా ప్రకటించే హక్కు అట్టిపెట్టుకొంటున్నది."

ముఖ్యమంత్రి తెలుగు ఒక్కటే అధికార భాష. ఉర్దూను ఇతర భాషలకు రక్షణ ఇస్తున్నాం.

3 వ క్లాజులో పేర్కొన్నప్పుడు 7 వ క్లాజులో పేర్కొనవలసినవని విశ్వనాథంగారన్నారు. 7వ క్లాజులోని మాటలను మార్చాలన్నారు.

శ్రీ బెజ్జం శ్రీరామమూర్తి బిల్లును సమర్థిస్తూ ప్రసంగించారు.

తరువాత శ్రీ వందేమాతరం రామచంద్రరావు ప్రసంగిస్తూ 7 వ క్లాజులో ఇరవై మైనారిటీభాషలను ఉర్దూను మధ్య లేదా మూడవ తగవన్నారు.

ఉర్దూ కన్నిచ్చిన రక్షణ చరిత్రాత్మకమైనదని శ్రీ ముఖ్యమంత్రి అన్న మాటలను ప్రస్తావిస్తూ, ఈ రాష్ట్రంలో ఉర్దూకున్న చరిత్రాత్మక ప్రాధాన్యతల్లో అది లోగడ ప్రదానకరమైనదని అన్నారు.

తరువాత శ్రీ రామచంద్రరావు దేశపాండే మరాఠీలో ప్రసంగించారు.

అధికార భాషా బిల్లులో ఉర్దూను ప్రత్యేకస్థానం ఇవ్వరాదనీ, అన్ని మైనారిటీ భాషలకు ఒకే ప్రతిపత్తి వుండాలనీ అయన కోరారు.

శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ (రాం) ప్రసంగిస్తూ 7వ క్లాజులో ఇతర మైనారిటీ భాషలకుకూడ పేర్కొనడానికి తన తెల్పి అభ్యంతరమూ లేదన్నారు.

శ్రీ పిల్లలమర్రి ప్రసంగం

ప్రతిపక్షనాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ 7వ క్లాజులో ఉర్దూను పేర్కొనడం అవసరమన్నారు. అయితే దీనితోపాటు ఇతర మైనారిటీ భాషలనుకూడ పేర్కొనాలని కోరారు.

1962 లో ముఖ్యమంత్రిగా వున్న శ్రీ సంజీవరెడ్డి, మైనారిటీ భాషలకు రక్షణ ఇస్తామని హామీ యిస్తూ చేసిన ప్రకటనను ప్రస్తావించారు. ఆయన వాగ్దానం చేసిన రక్షణను కొనసాగించడం అవసరమన్నారు.

ఈ సందర్భంలో ఆయన మద్రాసు రాష్ట్రంలో వున్న 50 లక్షల ఆంధ్రుల సంగతి ప్రస్తావిస్తూ, వారి భాషకు మద్రాసు రాష్ట్రంలో ఎలాంటిరక్షణా లేదనీ, మద్రాసు రాష్ట్రంలో తెలుగును రూపుమాపారని అన్నారు.

యస్. యస్. వి. సభ్యులు శ్రీ టి. కె. ఆర్. శర్మ ప్రసంగిస్తూ, బిల్లులో ఉర్దూచేరు ప్రస్తావించిన సందర్భాన్ని పురస్కరించుకొని దీన్ని మతపరంగా చేయవద్దని సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఇతర మైనారిటీ భాషలన్నిటికి 7 వ క్లాజులో ఉర్దూతోపాటు పేర్కొనడం అవసరమన్నారు.

ముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డిచర్చలో పాల్గొంటూ ప్రసంగిస్తూ, ఉర్దూతోపాటు ఇతర మైనారిటీ భాషలకుకూడ సమానమైన రక్షణ ఇవ్వబడుతుందన్నారు.

ఇటువంటి శాసనాలుగనుంది అరోపించే దమ్మకు కొన్ని చారిత్రాధారాలను దృష్టిలో పెట్టుకోవడం అవసరమన్నారు. రాష్ట్రంలో మూడో ఇష్టరిలూడు ఇంగ్లీషువారనీ, అయితే ఎంతోమంది ప్రజలు ఉర్దూను మాట్లాడుతున్నారనీ అన్నారు. వాస్తవంగా 7 వ క్లాజులోఅన్ని మైనారిటీ భాషలకు రక్షణ కల్పించినట్లు అయితే దాని అవసరం లేదని అన్నారు. లోగడ మైనారిటీ భాషలు కిచ్చిన రక్షణలన్ని ఇరవయిందటానాకొనసాగుతవనియ్యాయమూర్తి ప్రకటన జారీచేస్తారని అన్నారు.

శ్రీ తెన్నేటి. ఈ విషయం స్పష్టం చేయవలసిందిగా నేను మొదటనే మిమ్మల్ని కోరాను. మీరు అలాచేసివుంటే ఇంత దీర్ఘమైన చర్చలు జరిగివుండేవి రావు.

మైనారిటీ భాషలకు ఒక నిర్దిష్ట వ్యవధి వరకే వినియోగించడానికి వీలుండుదనే విధంగా వ్యవధి ఏర్పరచకపోవడం మాటలను తొలంగించాలని శ్రీ వేమూరిపల్లి శ్రీకృష్ణ అన్నారు.

ప్రభుత్వం జారీచేయదల్చిన ప్రకటనలో ఈ వ్యవధి సంగతి ప్రస్తావించరాదని శ్రీ తెన్నేటి అన్నారు. ముఖ్యమంత్రి ఇందుకు అంగీకరించారు.

ఈ చట్టాన్ని సరిగా అమలు జరిపేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య కోరగా, అందుకు ఒక కమిషన్‌ను నియమించనున్నామని ముఖ్యమంత్రి అన్నారు.

తరువాత బిల్లుపై క్లాజు వారీ చర్చ జరిగింది.

బిల్లులో తెలుగు అనే పదం చుట్టు "వ్యావహారిక" అనే పదం చేర్చాలని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ సర్వేశ్వరరావు సవరణ ప్రతిపాదించారు.

అయితే బిల్లుపై వచ్చిన సవరణలన్నీ తర్వాతఉపసంహరించుకోబడ్డాయి. 7వక్లాజులో ఇతర మైనారిటీ భాషలను కూడా పేర్కొనాలనే సవరణపై శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యమీదనే కోరారు. సవరణకుఅడ్డుపడుతూంగా 31 మంది వ్యతిరేకంగా 83 మంది మంది ఓటుచేశారు.

తరువాత బిల్లు శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

రాజస్థాన్‌లో పోలీసు కాల్పులు

ఐదుగురికి గాయాలు

జైపూర్, మార్చి 26

ఈనెల 21 న రాజస్థాన్‌లోని దీవ్వారా ఒక ఊరేగింపుపై పోలీసు కాల్పులు జరిపినందున 5 గురు వ్యక్తులు గాయపడినట్లు డిప్యూటీ హోంమంత్రి శ్రీ యస్. యస్. అవస్థి రాష్ట్ర శాసనసభలో నేడు చెప్పారు.

ఊరేగింపులోని వారు ఆ ప్రాంతంలోని ఒక పోలీసు స్టేషనుపై రాళ్లుదన్నారు. ఒక పోలీసు వద్ద నుండి రైఫిల్ లాక్కొనాలని ప్రయత్నించారని చెప్పారు.

శ్రీ కె. గోయల్, శ్రీ హరిప్రసాద్‌లు ప్రవేశపెట్టిన దాయిదా తీర్మానంపై మంత్రిపై ప్రకటన చేశారు.

డిప్యూటీ హోంమంత్రి చేసిన ప్రకటనపై సభలో గందరగోళం వ్యాపించింది కాల్పులపై విచారం ప్రకటన చెయ్యవలసిందిగా ప్రతిపక్షం కోరింది.

పెరిమాన్‌ద్వారాను, పెరిగాం ద్వారాను పెట్రోలు తీసుకు ఆ ఊరివారు లంకెలిచారనీ, ఆ ఊరివారు చెంపిన ఊరగ్రామవారు అందుకు యిరా అంటేలేదని అందుచేత మిలంగా ప్రజలు గోపురాలు చేస్తానని మంత్రి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ అధికారభాష బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందింది.

భారత రైల్వేలకు ప్రపంచ బ్యాంకుచే 30 కోట్లు రుణం

బొంబాయి, మార్చి 26

భారత రైల్వేల పెట్టుబడి అవసరాలకు ప్రపంచ బ్యాంకు రు 30 కోట్లు రుణం యివ్వనున్నదని తెలియవచ్చింది.

భారత దేశంలో ప్రపంచ బ్యాంకు, ప్రపంచ అభివృద్ధి అసోషియేషన్‌ల పెట్టుబడులపై ప్రపంచ బ్యాంకు ప్రకటన చేస్తూ ఈ విషయాన్ని తెలిపింది.

భారత ప్రభుత్వ ప్రతినిధులలో యీ విషయమై వాషింగ్టన్‌లో త్వరలో చర్చలు ప్రారంభమవుతాయని కూడ ఆ ప్రకటన తెలిపింది.

భారత ఉక్కు పరిశ్రమ అభివృద్ధికిగాను ప్రపంచబ్యాంకు రెండు రుణాలు యిస్తుందని, అవి త్వరలోనే విడుదల యిస్తుందని కూడ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

భారతదేశానికి బ్యాంకు మొత్తం 972 మిలియను డాలర్లు అప్పు యిచ్చింది. ప్రపంచ అభివృద్ధి సంస్థ 633 మిలియను డాలర్లు రుణాలు యిచ్చిందని ఆ ప్రకటన తెలిపింది.

ప్రభుత్వ బేకరీలకు పబ్లిక్ కార్పొరేషన్

న్యూఢిల్లీ, మార్చి 28

బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీ, అహమ్మదాబాద్, కొచ్చిన్ నగరాలలో ఏర్పాటుచేయబోయే అను అధునికబేకరీలకు పబ్లిక్‌కార్పొరేషన్ ఏర్పాటు చేయబోయేముందు ఆహార సహాయమంత్రి శ్రీ పి. గోవిందమీనన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

బొంబాయితప్ప మిగతాచోట్ల ఏర్పాటు చేయబోయే బేకరీలలో ఒక్కొక్క దానిలో రోజుకు 85 వేల రొట్టెలు తయారు చేస్తాయి. ఒక్కొక్క రొట్టె 4 ఎండు గ్రాములుంటుంది. బొంబాయిలోని బేకరీ రోజుకు ఇటువంటి రొట్టెల్ని 70 వేలను తయారుచేస్తుంది.

ఈ బేకరీలకు అవసరమైన యంత్రాలను ఆస్ట్రేలియానుండి వచ్చేనెలలో రానున్నవని మంత్రి చెప్పారు.

ఈ బేకరీలలో తయారయ్యే రొట్టెలలో అధనంగా ప్రోటీనులు, విటమిన్లు వుంటాయని మంత్రి వెల్లడించారు.

హిందీబాగా రాకపోయినా హిందీలోనే సంతకం

లోక్‌సభలో స్వరణ్‌సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 28

"నాకు హిందీ అంత బాగారాదు. కాని రాయడానికు నియమిస్తూ జారీచేసే ఉత్తర్వులపై హిందీలోనే సంతకంపెడుతున్నాను" అని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానం చెప్పుతూ అన్నారు.

అధికార భాషపై ప్రభుత్వవిధానానికి అనుగుణంగా, విదేశాంగ శాఖలో హిందీని వాడే విషయమై శ్రీ భగత్ మరియు అజాద్ తవితులు అడిగిన ప్రశ్నకు అయన పై సమాధానమిచ్చారు.

విదేశాలలోని మన దౌత్యోద్యోగ బృందం లేదా ఏ విధమైన అధికార కార్యకలాపాలకు ఇంతవరకు హిందీ వాడుంలేకని మంత్రి చెప్పారు. హిందీ 1965 జనవరి 26 నుండి అధికారభాష అయిందని, వాళ్ళకు ప్రభుత్వం తెలియజేసినదని వారికిష్టమైతే ఏ ప్రభుత్వోద్యోగి అయినా ఉత్తర ప్రత్యుత్తరాలకుగాని, లేక పైలుపైన నోటు రాయడానికి కాని, హిందీని వాడవచ్చునని ప్రభుత్వం వారికి తెలియజేసినదని మంత్రి అన్నారు.

బ్రహ్మానందరెడ్డి స్టేడియంకై బలవంతపు వసూళ్ళు

మంత్రిమండలి, ప్రభుత్వ సిబ్బంది పద్దుపై చర్చలో పెక్కుమంది సభ్యుల ఖండన

హైద్రాబాద్, మార్చి 25

నేడు శాసనసభ ప్రశ్నోత్తరాలఅనంతరం ప్రభుత్వాధ్యక్షులు, వారి సిబ్బందికి సంబంధించిన అద్దెపై నిన్న ప్రారంభమైన చర్చ తిరిగి నేడు కొనసాగింది. శ్రీ టి.కె.ఆర్. శర్మ (సం. సో. పార్టీ) తమ పుస్తకాన్ని సాగించారు.

"స్కూల్ టీచర్లనుండీ, బడిపిల్లల నుండీ బ్రహ్మానందరెడ్డిస్టేడియానికిగంపూరుపిల్లలో బలవంతంగా వసూళ్లు చేస్తున్నారు. తక్షణం చాలాసష్టకరం. ప్రభుత్వం విజిలెన్సుకమిటీకి అవినీతి నిరోధక కమిటీకి విశేషాధికారాలిస్తే తప్ప అవినీతిని శక్తివంతంగా నిరోధించలేదు." అని అయన అన్నాడు.

శ్రీ తెన్నేటి (నే.తె.) నిన్న ప్రశ్న వేస్తే సమాధానం ఇవ్వడానికి 10-12 నెలలు పట్టున్నవి. దీని అర్థం ప్రభుత్వానికి అవినీతులమీద పట్టు లేదు. అని, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి గౌరవం అవసరం. ఎరిపాలనలో సహకరింపు కూడదు. మంత్రి చెప్పకైనా యీర్యవస్థని కట్టుదిట్టంలో పుంచడం అవసరం. పరిపాలన సంస్కరణల సంపం నిపారసుల నమసరించి లోపాలను సరిదిద్దడానికి ఒక ట్రిబ్యునల్ నియమించాలి. లోపాలు జరిగినట్లు మంత్రుల దృష్టికి తెచ్చినపుడు వారే స్వయంగా పరిశీలించాలి. పత్రికలలో మంత్రులు, అధికార్ల అవినీతి ఆరోపణలు వచ్చినపుడు వారిని ఉన్నంగా పరిశీలించ చేయాలి. అవినీతి నిర్మూలనానికి సింతానసంకమిటి సిఫారసులు అమలుజరపాలి.

"అర్థిక, పరిశ్రమలశాఖలను ఒకే మంత్రి అధ్యర్యాన పుంచడమేమిటి. పరిశ్రమల శాఖలో రీజినల్ అసిస్టెంట్ డైరెక్టర్లు డిప్యూటీ డైరెక్టర్లు విపరీతంగా పెరుగుతున్నారు. మంత్రుల సంఖ్య పోయిన సంవత్సరం 15 అని యిచ్చారు. ఈ సంవత్సరం 16 అని చూపించారు. క్రొత్తగా ఎవరై మంత్రి కావాలనుకున్నారా అనిఅడిగారు.

అందుపై ముఖ్యమంత్రి, కొంతసేపు ఆంధ్రావస్థలో పడి తెల్కపెట్టుకొని, ఉపసభాపతినడిగి "అప్పుడున్నది ఎవరున్నదీ 16 మందే నండీ" అన్నారు.

అవినీతిని నిరోధించడానికి ఒక ప్రత్యేక సెల్ ఏర్పాటుచేయాలన్నారు. కత్తి నిరోధం పట్ల మంత్రుల ప్రకటనలు దానిని ప్రోత్సహించే విగా వుంటున్నవి.

యస్. డి. వో. లను, ఉపాధ్యాయులను, కార్మికులను న్యాయమైన డి. ఏ. యివ్వండి. ఎలాగూ వారిదిగనంత మొత్తం యిస్తామని అంటున్నారు. అప్పుడు చాలా పద్దతిన సరుకులు సప్లయి చేసే స్కీము హామీకొని మొత్తం డబ్బురూపంలో నేయిస్తుంది.

శ్రీ కాశాని వెంకటరత్నం (కాంగ్రెసు) విజిలెన్సు ఆఫీసర్లను 52 మందిని వేశామన్నారు. వారుచేస్తూన్న పనేమిటో తెలియదు. క్రమ శిక్షణ ట్రిబ్యునల్స్ వున్నాయి. వాటి పని చురుకుగా జరగడంలేదు. అవినీతి నానాటా పెరుగుతూంటే అవినీతి నిరోధకశాఖ ఏం చేస్తున్నదీ కనబడదు. ఉద్యోగస్థులేకాదు. ప్రజాసేవకులయిన కాంగ్రెసు, కమ్యూనిస్టులు అందరి అస్తులూ లెక్కకడితే, బయటపడితే వారిని అవినీతి నిరోధానికి మార్గం ఏర్పడుతుందిఅనగా వుద్యోగస్థుల్నివేసైనాసరే. ఈ అవినీతిని అణచివేయాలి.

శ్రీ కె. అప్పారావు (కాంగ్రెసు): గవర్నరు తమ జీతంలో కోతపెట్టుకొన్నారన్న విషయాన్ని అభినందిస్తున్నా. సంఘంలోపున్న ద

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 23 వ మహాసభ ప్రారంభం నేడే

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతను పెంపొందించే మహత్తరకృషికి ప్రతీకగా జరుగుతున్న సమావేశం

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వమూ - కార్యకలాపాలు

సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ 23 వ మహాసభ మార్చి 29 వ తేదీన ప్రారంభమవుతుంది. ఈ సందర్భంలో ఆ పార్టీ సభ్యత్వాన్ని గురించీ, సాంఘిక సంయోజనాన్ని గురించీ, అది కొనసాగించే నిత్యకార్యకలాపాలలోని యాత్రాలను గురించీ క్లుప్తంగా యీ దిగువ వ్యాసం వివరిస్తుంది.

సోవియట్ దేశ కమ్యూనిస్టు పార్టీ, దాని కార్యక్రమాలూ, ప్రజానీకంతో దానికున్న సంబంధాలలోనూ, దాని రాజకీయ ప్రత్యక్ష కార్యకలాపాలలోనూ, ప్రజలందరి పార్టీగానూ ప్రజా ఐక్యతకు మూర్తీభవించిన రూపంగా, తయారైంది.

కమ్యూనిస్టు పార్టీ, కార్మిక వర్గ రాజకీయ పార్టీగా ఉద్భవించింది కాని, అరంభం నుంచీ కూడ ఎల్లప్పుడూ, శ్రామిక ప్రజలందరి ప్రధాన ప్రయోజనాలను వ్యక్తం చేస్తూ వాటిని కాపాడుతూ వుంది.

వి. గ్రిగారియేవ్

ప్రజలకోసమేవుంది. ప్రజలకే సేవ జేస్తోంది. సోవియట్ సమాజపు జీవితంలో నాయకత్వం వహించి దారిచూపే శక్తిగా దాని ప్రాముఖ్యత రోజురోజుకీ పెరుగుతోంది. కమ్యూనిస్టు నిర్మాణ కర్తవ్యాలను నెరవేర్చడంలో సోవియట్ ప్రజలు తమ శక్తిసామర్థ్యాలను కేంద్రీకరించేటట్లు చేసేది కూడా అదే. ప్రజలు ఆ పార్టీని గౌరవిస్తారు. నమ్ముతారు. ప్రజలతో ఆ పార్టీకున్న సంబంధాలు స్థిరమైనవి; అభేద్యమైనవి.

సభ్యత్వం

1961 అక్టోబరు 17 - 31 తేదీలమధ్య జరిగిన 22 వ మహాసభ తరువాత సోవియట్ కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వం 20 లక్షల 42వేల 184మంది పెరిగింది. 1965 జనవరి 1 వ తేదీ నాటికి మొత్తం పార్టీసభ్యుల సంఖ్య 1 కోటి 17 లక్షల 58 వేల 189.

పార్టీ సభ్యులలో మనకు కావలసింది సంఖ్య పెరగడంకాదని. నాణ్యత పెరగడం ముఖ్యమని చెప్పిన లెనిన్ ఆదేశాన్ని పార్టీ ఎల్లప్పుడూ అనుసరించుచోంది. అందుచేతనే సోవియట్ ప్రజలలో చైతన్యవంతులైన వారిని స్వచ్ఛందంగా పార్టీలోకి రమ్మని కోరడమనే సూత్రానికే పార్టీ అధికంగా కట్టుబడివుంది.

22 వ మహాసభ తరువాత, ఎక్కువ చైతన్యవంతులు, ఉత్సుకులు, పనిచేసేవారు అయిన సమిష్టి వ్యవసాయదారులు, మేధావులు పార్టీలో చేరారు.

ప్రకటింపబడిన పనిహామాన్నిబట్టి రోజురోజుకీ ఎక్కువమంది ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులూ, వ్యవసాయార్థిక వేత్తలు జంతుశాస్త్ర, సాంకేతిక నిపుణులు, డాక్టర్లు. అర్థిక శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు, ఇతర రంగాలలో ఎనిచేసే నిపుణులు పార్టీలో చేర్చుకొనబడుతున్నట్టు తెలుస్తూంది.

పార్టీ సభ్యుల సంఖ్య పెరగడానికి ప్రధాన మూలాధారాలలో ఒకటి రెండ్రియ వర్గ కమ్యూనిస్టు లీగ్. 1961 అక్టోబరు 1 వ తేదీ నుండి 1965 జనవరి 1 వ తేదీలోగా 12 లక్షల 54 వేల మంది యువక కమ్యూనిస్టు లీగు సభ్యులు పార్టీలో కేండిడేటు సభ్యులుగా తీసుకోబడ్డారు. అంటే ఆ మధ్యకాలంలో పార్టీ సభ్యులైనవారి సంఖ్యలో ఇది సగానికి సమానం వుంది.

దేశంలో పన్నిన మహత్తర మార్పులలో స్త్రీల పాత్ర కూడా వుంది. దేశపు పారిశ్రామిక సాంస్కృతిక సంపదను పెంపొందింపజేయడంలో సోవియట్ స్త్రీలు చురుగ్గా లోడ్డుకొన్నారు. 1965 జనవరి నాటికి పార్టీలో సభ్యులుగా వున్న స్త్రీల సంఖ్య 29 లక్షల 72 వేల 461. అంటే మొత్తం పార్టీ సభ్యులలో స్త్రీలు 20.2 శాతం వున్నారన్నమాట.

ప్రజల పార్టీ

పార్టీ కూర్పును చూస్తే అది ప్రజాపార్టీ అనే యదార్థం బోధపడుతుంది. సోవియట్ దేశంలో సోషలిజం పూర్తి విజయం సాధించిన ఫలితంగా ఏర్పడిన సాంఘిక నిర్మాణం పార్టీలో ప్రతిబింబిస్తుంది.

పార్టీ సభ్యులలో అధిక సంఖ్యాకులు కార్మికులు, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలలో పనిచేసే రైతులు. సమాజంలో ప్రధానమైన వర్గాలు యీ రెంటి.

పార్టీ సభ్యులలో కార్మికులు, సమిష్టి వ్యవసాయదారుల సంఖ్య 61 శాతం. కార్మికులు నుండీ, రైతులనుండీ వచ్చిన మేధావుల సంఖ్య 40 శాతం. సోవియట్ దేశంలో నివసించే మూడిశ్రేణి పన్ను ఆదాయల ప్రజలకూ పార్టీలో ప్రాతినిధ్యం వుంది. అందుచేత, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ, సమాజ ఫాయిదాలో వుండే ఒకే చెప్పదగ్గంతంగా జీవించే వివిధ సోషిల్టు శ్రేణుల ప్రజల మధ్యనున్న సోషిల్టు సౌహార్దాన్ని, ఐక్యతను తెలియజేస్తుంది.

కమ్యూనిస్టులలోఎక్కువమంది పారిశ్రామిక సంపదను ఉత్పత్తిచేసే శాఖలలో పనిచేసేటట్లు పార్టీ ప్రత్యేక శ్రద్ధ వహించింది.

కమ్యూనిస్టులలో అల్పాధిక సంఖ్యాకులు ఈ రంగంలోనే పనిచేస్తున్నారు. వారి సంఖ్య నానాటికి పెరుగుతోంది కూడా.

కమ్యూనిస్టులు పరిశ్రమల రంగంలో పనిచేసే పార్టీ సభ్యుల సంఖ్య కూడా పెరుగుతోంది. 1965 జనవరి 1 వ తేదీ నాటికి పార్టీ సభ్యులలో 63 వేల మంది ఎమ్. ఎస్సి. డిగ్రీలను దాదాపు 7 వేల మంది డాక్టరేటు డిగ్రీలను పొందారు.

ప్రధాన అంతర్జాతీయ కర్తవ్యం

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ, తాను కొనసాగించే కార్యకలాపాలన్నిటిలోనూ ప్రజానీకమే ఎక్కువ పొరపడేటట్లు చూస్తుంది, ఆ పని నిరంతరం ప్రజలమధ్యనే జరిగేటట్లు, సోవియట్ ప్రజలందరి శక్తి సామర్థ్యాలు, నేర్పు, అనుభవం అందులో ఉపయోగించబడేటట్లు చూస్తుంది, కమ్యూనిస్టులందరి పొరపాటులనూ కేంద్ర నాయకత్వాన్ని మేళవిస్తుంది. లెనిన్టు సూత్రాలైన, సమిష్టి నాయకత్వం, పార్టీ సభ్యులందరికీ పార్టీ సంఘాలు వాటి కార్యనిర్వాహకులు బాధ్యత వహించడం పార్టీ విధానాలను రూపొందించడంలోనూ అమలుజరపడంలోనూ కమ్యూనిస్టులందరూ పాల్గొనడం, విమర్శను, ఆత్మ విమర్శనను పెంపొందింప జేయడం, అనే వాటికి ఖచ్చితంగా కట్టుబడి వుంటుంది.

తనకు హృదయకోశమనదగిన ప్రాథమిక పార్టీ సంఘాలపైన మొత్తం కమ్యూనిస్టులందరి కార్యకలాపాలపైన పార్టీ ఆధారపడి వుంటుంది.

1965 జనవరి 1 వ తేదీ నాటికి సోవియట్ కమ్యూనిస్టు పార్టీలో 3 లక్షల 10 వేలమైన ప్రాథమిక సంఘాలున్నాయి. ఇవన్నీ వివిధ పారిశ్రామిక సంస్థలలోనూ సమిష్టి వ్యవసాయ క్షేత్రాలలోనూ, ప్రభుత్వ క్షేత్రాలలోనూ, విద్యా సంస్థలలోనూ ఇంకా ఇతర సంస్థలలోనూ నెలకొల్పబడి వున్నాయి

శ్రామిక ప్రజలందరి ప్రయోజనాలను నెరవేర్చడం కోసం, సోవియట్ దేశంలో కమ్యూనిస్టు నిర్మాణాన్ని కొనసాగించడమనేది తన ప్రధాన అంతర్జాతీయ కర్తవ్యమని, సోవియట్ దేశ కమ్యూనిస్టు పార్టీ భావిస్తోంది. అన్ని సోషలిస్టు దేశాలలోనూ, అన్ని కమ్యూనిస్టు, కార్మిక పార్టీలలోను, మైత్రిని, సోదర సంబంధాలను బలపర్చుకోడానికి తనకు చేతనైనంతా సోవియట్ కమ్యూనిస్టు పార్టీ చేస్తుంది. సోషలిస్టు అంతర్జాతీయత సూత్రాలను అమలు జరుపుతుంది,

నూతన సోవియట్ ప్రణాళికప్రధానలక్ష్యాలు

నూతన సోవియట్ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాపై నేడు దేశమంతటా విరివిగా చర్చలు కొనసాగుతున్నాయి. ఆ ప్రణాళిక ప్రధాన లక్ష్యం 1966-70 సంవత్సరాల మధ్యకాలంలో పరిశ్రమలను బాగా అభివృద్ధి చేయడం, వ్యవసాయాభివృద్ధిలో ఉన్నతమైన నిలకడయిన వేగాన్నిసాధించడం, వాటి ప్రాతిపదికపై ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపరచడం. సోవియట్ పౌరుల పాదార్థిక, సాంస్కృతిక అవసరాలు యింకా ఎక్కువగా నెరవేర్చబడతాయి.

ఆర్థిక కర్తవ్యాలు

పై లక్ష్యాలను సాధించాలంటే, జాతీయ ఆర్థిక వ్యవస్థ కొన్ని స్పష్టమైన ఆర్థిక కర్తవ్యాలను నెరవేర్చవలసి వుంటుంది.

మొట్టమొదటి, వచ్చే అయిదేళ్ళలోనూ మొత్తం పారిశ్రామిక ఉత్పత్తిని 1 నుండి రెట్లు పెంచడం అవసరం. ఈ క్రమ విధానంలో, మొత్తం జాతీయ ఆర్థిక వ్యవస్థయొక్క విజయం వేడిమీద ఆధారపడిందో అ రాధాన్యత, విద్యుత్ పరిశ్రమ, రసాయనిక పరిశ్రమ, ఇంజనీరింగు పరిశ్రమ, తదితర పరిశ్రమల అభివృద్ధి వేగాన్ని ఎక్కువ చేయడం ముఖ్యం. అవి తయారుచేసే వస్తువులు, యంత్రాలను, ఇతర సహాయక పరిశ్రమల ఉత్పత్తిని ఎక్కువ చేయడానికీ, వాతావరణ సరుకుల ఉత్పత్తి ఎక్కువ కావడానికీ తోడ్పడతాయి. ఆర్థిక వ్యవస్థలో ప్రధానమైన యీ శాఖలలో విజయం సాధిస్తే ప్రణాళికయొక్క లక్ష్యాన్ని - ప్రజల జీవన ప్రమాణాలను పెంచడమనే లక్ష్యాన్ని — నెరవేర్చడాని కది సహాయపడుతుంది.

వ్యవసాయ రంగం

రెండవది ప్రణాళిక ముసాయిదాలో ఉద్దేశించబడిన లక్ష్యాన్ని నెరవేర్చాలంటే వ్యవసాయ ఉత్పత్తిని బాగా ఎక్కువ చేయాలి. అభివృద్ధిలో మన వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగంకంటే వెనకబడి వుందనేది అందరికీ తెలిసిన విషయమే. ప్రజల జీవనప్రమాణాలు యింకా పెరగడానికి ఒక అవరోధంగా వుంది. వ్యవసాయ రంగంలో వున్న యీ మందగతి తన్నాన్ని వచ్చే అయిదేళ్ళలోనూ అధిగమించడానికి యీ పథకంలోని ముఖ్యమైన చర్యలు రూపొందించబడతాయి. ఈ చర్యలలో కొన్ని వ్యవసాయ యంత్రాలు, రసాయనిక ఎరువుల ఉత్పత్తిని ఎక్కువ చేయడం, నీరు దొరకు చోట్ల నీటి సరఫరా ఏర్పాట్లు చేయడం సమిష్టి వ్యవసాయ దారులూ, వ్యవసాయ కార్మికులూ పారిశ్రామిక ప్రోత్సాహాన్ని ఎక్కువ చేయడం. ఈ విషయంపై పార్టీ చర్చలు, వ్యవసాయ ఉత్పత్తిని మరింత సమర్థవంతంగా కొనసాగించడానికీ, దాదాపు యింకా బాగా వినియోగించుకోడానికీ, పంట రాబడిని పనుపంపడం అభివృద్ధి చేయడానికీ తోడ్పడతాయి. ఇదంతా మొత్తం ప్రజల జీవన ప్రమాణాలు పెరుగడానికి తప్పకుండా దోహదపడుతుంది.

పనిచేసే సామర్థ్యం

ఈ ప్రణాళికను విజయవంతంగా నెరవేర్చడానికి మరొక ముఖ్యమైన అంశం, అనే సోవియట్ సంస్థలలోనూ పనిచేసేవారి సామర్థ్యాన్ని పెంచడమే. అంటే, పనయంత్రాగారాలు, ఫ్యాక్టరీలు, గనులు, రవాణా సంస్థలు, నిర్మాణ సంస్థలు, అధునిక యంత్రసామగ్రిని వినియోగిస్తున్నవారు. వారి చేతులలో వున్న పరికరాలను మరింత బాగా ఉపయోగించుకోవాలన్నమాట. ఇప్పుడు పనిచేస్తూన్న సంస్థలు ఎక్కువ ఉత్పత్తి సాధిస్తే, కొత్త సంస్థల నిర్మాణానికి ఎక్కువ ఖర్చు పెట్టవలసిన అవసరం వుండదు. శ్రామిక ఉత్పాదన శక్తి పెరగడమనేది ఒక్కొక్క కార్మికుని సమర్థవంతం చేయడమే విద్యుత్శక్తిమీద, పనులను యాంత్రీకృతమొనర్చడంమీద. అది ఆటోమేటిక్‌గా జరిగేటట్లు చేయడంమీద ఆధారపడి వుంటుంది. వచ్చే అయిదేళ్ళలోనూ యీసమస్యలు కూడా పరిష్కరింపబడవలసి వుంటుంది.

సంస్కరణ

పార్టీ సూచించిన ఆర్థిక సంస్కరణను అమలు జరపడం మూలంగా ప్రణాళిక మసుసాయిదాలో పేర్కొన్న లక్ష్యాలను సాధించగల్గుతాము. ఈ సంస్కరణ మనుపరింది.

ఎల్. జ్లామనోవ్,

ఎమ్. ఎస్సి. (అర్థశాస్త్రం)

సోవియట్ దేశం తన ఆర్థిక ప్లానింగు పద్ధతులను మెరుగు పర్చుకుంటుంది. పారిశ్రామిక సంస్థలకు ఎక్కువ స్వాతంత్ర్యం, ఎక్కువ అధికారాలు యివ్వబడతాయి, ప్రతి కార్మికునికీ పాదార్థిక ప్రోత్సాహం ఎక్కువ ఇవ్వబడుతుంది. ఈసంస్కరణలను అమలు జరపడం నూతన పంచవర్ష ప్రణాళికను అమలుజరపడం ఒకేసారిప్రారంభమవుతాయి. ఈ ప్రణాళిక పూర్తిగా అమలు జరుపబడుతుంది. పారిశ్రామిక సంస్థలు దేనికది నూతన పద్ధతులలో పనిచేయడానికి బదులు మొత్తం ఆర్థిక వ్యవస్థలోని శాఖలన్నీ కూడ నూతన పద్ధతులలో పనిచేసేవిగా మారిపోతాయి. మన సాంఘిక ఉత్పత్తియొక్క సామర్థ్యం పెరగడానికిది తోడ్పడుతుంది. ఆ విధంగా, మన జాతీయ ఆర్థిక వ్యవస్థను ఎదుర్కొనే ప్రధాన సమస్యలను పరిష్కరించడంద్వారా దేశపు పాదార్థిక, సాంకేతిక పునాదిని యింకా ఎక్కువ అభివృద్ధి చేయగల్గుతాము. సోవియట్ దేశపు ఆర్థిక శక్తిని, రక్షణ శక్తిని మరింత పటిష్టం చేయగలుగుతాము దాని వీటివల్ల లభించే అత్యంత ముఖ్యమైన ఫలితం సోవియట్ ప్రజల జీవన ప్రమాణాలు మరింత పెరగడం.

(నోవోస్తీ వార్తా సంస్థ)

రష్యా నిపుణుని సహాయంతో వెయిట్ లిఫ్టింగ్ శిక్షణ

విజయవాడ, మార్చి 26

ఆంధ్రప్రదేశ్ వెయిట్సు కౌన్సిల్‌వారి సహకారంతో ఆంధ్రా ఎమెచ్యూర్ వెయిట్ లిఫ్టర్స్ ఏసోసియేషను ప్రఖ్యాత రష్యన్ శిక్షకులు శ్రీ వి. ఎ. పుచస్‌గారి ఆధ్వర్యంలో విజయవాడ ఎక్కడుటలో శ్రీ చెన్నుపాటి రామలింగయ్యగారి బంగళా ఆవరణలో వెయిట్ లిఫ్టింగ్ శిక్షణ శిబిరం నిర్వహించబడుతున్నది. ఈ శిక్షణ శిబిరం ఏప్రిల్ 1 వ తేదీనుండి 30 వ తేదీవరకునిర్వహించబడుతుంది. ఈశిక్షణ శిబిరమూ జేరగోయేవారు 31-3-66 వ తేదీ లోగా తమకు తగు దరఖాస్తులనివిగా కార్యదర్శి శ్రీ జి. శ్రీనివాసరావుగారికి తెలియజేస్తున్నారు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 23 వ మహాసభ జరుగుతున్న భవనం



వచ్చే ఐదేండ్లలో సోవియట్ యూనియన్‌లో పారిశ్రామికోత్పత్తి 47 - 50 శాతం పెరుగుతుంది.

ప్లానింగ్‌పై ఆధారపడిన సోవియట్ వ్యవస్థ

సోవియట్ దేశంలో అడవాలి ఫ్యాక్టరీలు, మిల్లులు, గనులు, నిర్మాణపు ప్రాజెక్టులలో, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు, ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలలో, వ్యాపార, ప్రజాసేవా వ్యవస్థలలోకూడిన యావత్తు జాతీయార్థిక రంగం ప్రభుత్వపు ఒకే ఒక ప్లానింగుమీద ఆధారపడి పనిచేస్తుంటాయి. జాతీయ ప్రాపంచికమీద ప్లానింగు చేయడం సోషలిస్టు ఆర్థిక వ్యవస్థయొక్క విశిష్ట

బి. తరసోవ్

లక్షణం. దీనిక్రింద తరియ సంపదలన్నీ అభివృద్ధి, ప్రణాళిక చేయబడుతుంది.

సోవియట్ చేనికి దీర్ఘకాలపు ప్లానులు, కొద్దికాలపు ప్లానులుకూడా వుంటాయి. గత సంవత్సరం హైదరాబాదులో జరిగిన సప్తవర్ష ప్రణాళిక, పాత్ర మహాసభ యిప్పుడు ఆమోదించనున్న కొత్త పంచవర్ష ప్రణాళిక దీర్ఘకాలిక ప్రణాళిక ప్రాతిపదికమీద తయారు చేయబడే పంచవర్ష ప్రణాళికలూ, అంతకంటే ఎక్కువ కాల ప్రణాళికలూ, కొద్దికాల ప్రణాళికలు.

సమరసమైన అభివృద్ధి

ప్రతి యంత్రాగారంలోనూ దాని నిర్వాహకులు కార్మికులతో కలిసి ఐదుగురు పూర్తి పంచవర్షంకొరకు ప్లానును తయారుచేస్తారు. ఇందులో సంబంధించిన ఆదాయాన్నంతా నేరవేర్చే యూనియన్ రిపబ్లిక్ ప్లానింగు కమిటీలు తమకుగల అవకాశాలను గురించి తెలియచేస్తారు. సోవియట్ దేశంలోని 15 రిపబ్లిక్ ప్లానింగు కమిటీలు తమ ప్రతిపాదనలను ప్రధాన రాష్ట్ర ప్లానింగు సంస్థ అయిన సోవియట్ ప్రభుత్వ ప్లానింగు కమిటీకి పంపుతాయి. ఆ సంస్థ మొత్తం దేశానికి ఆర్థికాభివృద్ధి కార్యక్రమ ఆదాయాలను రూపొందిస్తుంది. ఆదాయంగానే యీ కార్యక్రమం మొత్తంగా - దేశప్రయోజనాలను దేశ దేశ రిపబ్లిక్‌ల ప్రయోజనాలను, ప్రతి ఆర్థికశాఖను గమనించి రూపొందుతుంది, ఈ విధంగా అది దేశ ఆర్థికరంగం ఎదుగుదలకు దోహదం చేస్తుంది.

ప్రతి సంవత్సరపు ప్లానును సోవియట్ పార్లమెంటు ఆమోదించవలసి యుంటుంది. అప్పుడే అది చట్టం అవుతుంది. దాని ప్రాముఖ్యతకుతగ ప్రతి యూనియన్ రిపబ్లిక్ తన ప్లానును అమలు చేసుకొంటుంది దీని తర్వాత యంత్రాగారాలు ప్రభుత్వం ఇంకా నిర్దిష్టమైన ఆదాయాలు ఎస్తాయి. వాటి ప్రకారం పనిచేసి అవి ఐదుగురు సంవత్సరాలకు ఎదవాన్ని నిర్ణీరించుకుంటాయి. సోవియట్ ప్లానింగు విధానం యీ విధంగానే పనిచేస్తుంది.

నిరంతరాభివృద్ధి

మా ప్లానింగు వద్దతి పద్ధతులో కూడినదిగాదు. అది నిరంతరం అభివృద్ధి చేయబడుతున్నది. ఉదాహరణకు, సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ 1965 డిసెంబరు సమావేశం ప్లానింగు రంగంలో రిపబ్లిక్‌ల హక్కులను విస్తృతం చేసింది. యంత్రాగారాలకు యెక్కువ స్వాతంత్ర్యాన్ని యివ్వడం జరిగింది. అయినప్పటికీ ప్లానింగుయొక్క ఐక్యసూత్రాలు అనుల్లంఘనీయమైనవి.

ఆర్థిక ప్లానింగు మాకు చేకూర్చుతున్న దేమిటి? మొదటి విషయం, అది ఉత్పాదక శక్తులను యావత్తుంది ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా అభివృద్ధి చేయగల గలిగేందుకు వీలు కల్పిస్తుంది పెట్టుబడిదారీ విధానం, ఉత్పత్తిలో అరాచకం, ఆర్థిక సంక్షోభాలు, నిరుద్యోగం లాంటి అవస్థలను నిర్మూలించడానికి ప్లానింగు మాకు తోడ్పడింది.

సోవియట్ దేశ ఆర్థికాభివృద్ధి వేగంగా పెరుగుతున్నది. ఇది మాకు మా చేర్పాటు 50 సంవత్సరాల కాలం, దాగా అభివృద్ధి పొందినవిజ్ఞానశాస్త్రం, సంస్కృతులలోనూ శక్తివంతమైన పారిశ్రామిక దేశంగా రూపొందించుకోడానికి సహాయం పడింది. ఈ కాలంలో ప్రజల జీవన ప్రమాణాలు 6-7 రెట్లు పెరిగాయి అందుకే మేము సోషలిజం కలుగజేసే లాభాల్లో ఆర్థిక ప్లానింగు ఒకటని అంటాము.

సోవియట్ భాషల్లో భారతీయ గ్రంథాలు

హైదరాబాదు, మార్చి 27

1917 నుండి 1965 రావు భారతీయ గ్రంథాలు 800 లకు పైగా సోవియట్ భాషలలోనికి తర్జుమా చేయబడ్డాయని, 200 మందికి పైగా భారతీయ రచయితలు మన సంపదలద్వారా సోవియట్ ప్రజలకు సుపరిచితం చేయబడ్డారని యాత్రా బృందం సోవియట్ కాన్సుల్ జనరల్ శ్రీ జి. జి. కెవరిన్ నేతృత్వాన ప్రదేశ్ 'ఇస్కస్' మహాసభ సందర్భంగా సోవియట్ గ్రంథాలు, బాలల ప్రచురణల ప్రదర్శన ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

భారత-సోవియట్ దేశాల ప్రజలమధ్య పెంపొందుతున్న స్నేహ, సహకార, సంస్కృతీపరమైన సంబంధాలను బలపరచడానికి మధ్య గల ఆర్థిక సహకార సంబంధాలు తెల్పే భాండారం, సోవియట్ గ్రంథాలు ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేశారు.

నరోత్తమదేవి హాలులో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన, ప్రారంభోత్సవానికి నగరంలోని అనేకమంది మేధావులు, రచయితలు వచ్చారు.

జి. జి. కవరిన్ ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తూ, సోవియట్ గ్రంథాలు, పాఠాలు, అభ్యుదయకరమైన అభిప్రాయాలను, సైన్సు, టెక్నాలజీల్లో సాధించిన విజయాలను దేశ ప్రజలకు తెలియచేసేందుకు, పక్కని సాధనాలుగా ఉపయోగపడుతున్నాయన్నారు. సోవియట్ ప్రజల మానసికోల్లాసానికి సోవియట్ సాహిత్యం ఎంతయినా ఉపయోగకారిగా వున్నదని ఆయన అన్నారు. వివిధ దేశాల మధ్య సహకారాన్ని పర్యవర్చడంలో సోవియట్ సాహిత్యం ప్రముఖ పాత్రను నిర్వహిస్తున్నదని అయన అన్నారు.

సోవియట్ సాహిత్యం ఆ దేశ ప్రజల పరిధి పరిమితం కాలేదని, వివిధ దేశాలలోని లక్షలాది ప్రజలు, సోవియట్ సాహిత్యాన్ని చదివి, సోవియట్ ప్రజా జీవన విధానాన్ని గురించి తెల్సుకోగల్గుతున్నారని అన్నారు.

పుష్కిన్, గార్కీ, షోలోఖోవ్, గోర్కీ మొదలైన సోవియట్ ప్రఖ్యాత రచయితలు ప్రపంచంలోని సాహిత్యప్రియులందరికీ పరిచితులేనని అన్నారు. ఈ ప్రఖ్యాత రచయితల రచనలను విదేశ భాషలలోనికి తర్జుమా చేయడంవల్ల సోవియట్ సాహిత్యం ప్రపంచ ప్రజల చేతుల వచ్చిందని అన్నారు. ఇంగ్లీషులోనికి, భారతీయ భాషలలోనికి సోవియట్ సాహిత్య గ్రంథాలు అధిక సంఖ్యలో తర్జుమా చేయబడ్డాయని అన్నారు. కనీసం భాషలైన హిందీ, తమిళం, తెలుగు, బెంగాలీ, మరాఠీ, భాషలలోనూ 30 విదేశ భాషలలోనికి సోవియట్ సాహిత్య గ్రంథాలు తర్జుమా చేయబడినవని అన్నారు.

ఎంచుకున్నవాటిలో భారతీయ గ్రంథాలు సోవియట్ భాషలలోకి తర్జుమా చేయబడ్డాయని, అనేకవాటి ప్రచురణ ముద్రించబడ్డాయని ఆయన తెల్పారు. సోవియట్ యూనియన్‌లో గ్రంథ ప్రచురణకు సంబంధిత స్థానం ఇవ్వబడుతున్నదని చెప్పారు.

భారతీయ విద్యార్థులలో 19 సోవియట్ గ్రంథాలు, పాఠ్యగ్రంథాలుగా నిర్ణయించడం జరిగిందని, మరో 100 సోవియట్ గ్రంథాలు, వివిధ విద్యాసంస్థలలో చదువుకు గ్రంథాలుగా నిర్ణయించారని ఆయన తెల్పారు. భారతీయ విశ్వ విద్యాలయాలలో తత్వ, ఆర్థిక శాస్త్రాలకు సంబంధించిన సోవియట్ గ్రంథాలు పాఠ్య గ్రంథాలుగా నిర్ణయించారని అన్నారు.

ఏదియేలు, ఉర్దూ భాషను నేర్పేందుకు సోవియట్ గ్రంథ ప్రచురణ సంస్థలు.

(మిగతా 4 వ పేజీలో)

సోవియట్ లో 8 ఏళ్ల నిర్బంధ విద్య

విప్లవానికి ముందు రష్యాలో నూటికి 70మందికిపైగా చదువనూ, వ్రాయనూ వచ్చేది కాదు. అందుచేత సమాజంగానే సోవియట్ ప్రభుత్వపు తొలి కానలలో ఒకటి, నిరక్షరాస్యతను నిర్మూలించడం. ప్రజలలోవున్న విజ్ఞాన లుప్త ఇంతింతకాదు. తల నెరసిన వారుకూడా తమకంటె చిన్నవారితోపాటు, తమ పిల్లలతోపాటు చదువు నేర్వ సాగారు పాఠశాలలు అందరికీ అందుబాటులో వుండేలాగ చేయడమనేదే ఒక ముఖ్య కర్తవ్యమైపోయింది. జారు చక్రవర్తుల పరిపాలన క్రింద ప్రజలకు ప్రాథమిక విద్యకూడా లభించేదికాదు. 1920 దశకం పూర్తి అయేసరికి సోవియట్ ప్రభుత్వం ప్రారంభించిన నిరక్షరాస్యతా నిర్మూలన పోరాటం విజయవంతమౌతుందని తేలిపోయింది. దేశంలోని బాలబాలికలంతా బడికి వెళ్ళనారంభించారు.

సోషలిస్టు పునర్నిర్మాణం

1930 దశకారంభంలో సోవియట్ దేశం, తన జాతీయ ఆర్థిక వ్యవస్థను పునరావాస మొనర్చే దశనుండి, పరిశ్రమలను, వ్యవసాయాన్ని సోషలిస్టు పద్ధతిలో పునర్నిర్మాణం చేసే దశకు వచ్చింది. దేశాన్ని పారిశ్రామికవంతం చేసే పని జోరుగా కొనసాగుతోంది. జాతీయ ఆర్థిక వ్యవస్థలో అన్ని శాఖలకూ విద్యావంతులైన సిబ్బంది అవసరమైనది. ప్రభుత్వ శాసనం అనుసరించి ఏడేళ్ళ నిర్బంధ విద్యా విధానం అమలులోకి వచ్చింది. ఈ నిర్బంధ విద్యా విధానం, జాతీయ ఆర్థిక వ్యవస్థకు కావలసిన సిబ్బందిని తర్ఫీదు చేయడంలో చాలా పెద్ద పాత్రను నిర్వహించింది.

1950 దశకంలో సోవియట్ యూనియన్ కమ్యూనిజాన్ని నిర్మించే దశలో ప్రవేశించింది. 1958 డిసెంబరు 24 వ తేదీన సోవియట్ పార్లమెంటు, "జీవితానికీ పాఠశాలకూ మధ్య సంబంధాలను బలపర్చాలి. సోవియట్ దేశంలో ప్రజా విద్యావిధానాన్ని మరింత అభివృద్ధిచేయాలి" అని నిర్ణయించింది. అప్పటి నుంచి నెరంతరీ విద్యలో ప్రథమ దశగా ఎనిమిది సంవత్సరాల నిర్బంధ విద్యావిధానం అమలులోకి వచ్చింది. దేశంలోని పిల్లలందరూ తప్పని సరిగా ఆ విద్యాధ్యాయాన్ని పొందాలి. ఈస్థాయి దేశంలో అటువంటి పాఠశాలలు 63 వేలున్నాయి. వాటిలో 1 కోటి 80 లక్షలమంది బాలబాలికలు చదువుకుంటున్నారు. ఈ పాఠశాలలు సామాన్య విద్యాలయాలేగాక, పాలీటెక్నికల్ పాఠశాలలుగా కూడా వుంటాయి. అవి పిల్లలకు సామాన్య విజ్ఞానం తోపాటు, స్వతంత్ర జీవితాన్ని గడపడానికి అవసరమైన ఇతర విద్యలుకూడా గడుపుతాయి. విద్యార్థులకు గణిత శాస్త్రంలోనూ, భౌతిక, రసాయన, జీవ శాస్త్రాలలోనూ, భూగోళ శాస్త్రంలోనూ, చరిత్రలోనూ, సాహిత్యంలోనూ ఉన్నత స్థాయికి చెందిన విజ్ఞానం గరపబడుతుంది. పరిశ్రమలలోనూ పాఠశాలలకు వ్యవసాయ క్షేత్రాలలోనూ అనుభవ సిద్ధమైన శిక్షణకూడ ఇవ్వబడుతుంది.

రసజ్ఞత

వివిధ శాస్త్రాల మూలసూత్రాలను బాగా అర్థం చేసుకోడం, ఏ పని ఎలా చేయాలో తెలుసుకొని పుండటం అనేవి విద్యార్థులు సమరసంగా అభివృద్ధి చెందడానికి తోడ్పడతాయి. పిల్లలపు జీవితంలోని వివిధ సంఘటనలనుగురించి తెలియడం అవసరమని ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు. అందుచేతనే రసజ్ఞతా విజ్ఞాన బోధనపట్ల ఎక్కువ శ్రద్ధ వహించబడుతోంది. ఇది పాఠాలద్వారా కానేగాక, క్లబ్బులు, క్లబ్బులు, నాటకసమాజాలు, స్వతంత్ర సమాజాలు, వలసచిత్ర నిర్మాణ సంఘాలు మొదలైన కార్యకలాపాల ద్వారా కూడా పోషించబడుతుంది. రష్యన్ ఫెడరేషను విద్యాబోధన శాఖ పరిధిలో అధ్యక్షుల్రింద పనిచేస్తూన్న బాలబాలికల కళాత్మక విద్యాబోధన సంస్థ ఈ విషయంలో ఒక సమన్వయ కేంద్రంగా వుంది. ఆ సంస్థ పాఠశాల విద్యార్థుల కివ్వబడే రసజ్ఞతా విజ్ఞాన బోధనలో వచ్చే అనుభవాలన్నిటినీ సూత్రీకరించి, సలహాలనిస్తూ వుంటుంది. పిల్లలకోసం నెలకొల్పబడిన సాంకేతిక శాస్త్రంపట్ల అభిమానం ఏర్పడేటట్లు చేయబడుతుంది. ఈ మాదిరి క్లబ్బులు, కేంద్రాలు, స్వయం పరిపాలన సూత్రాలపైనే నడుపబడుతున్నాయి, అక్కడ ఉపాధ్యాయులు సీనియర్ విద్యార్థులలాగ, సలహాదారులలాగనే వుంటారు.

విజ్ఞాన సముపార్జనకు చక్కని పరిస్థితులు

ఇక పాఠశాలలోని తరగతుల విషయానికి వస్తే, ఇక్కడ బోధించబడే సంగతులు విద్యార్థులకు బాగా బోధపడేటట్లు చేయడానికి అనువైన పరిస్థితులన్నీ కలుగజేయబడుతున్నాయి. ప్రతీ పాఠశాలకూ అనుభవ సిద్ధమైన శిక్షణకు కావలసిన పరికరాలన్నీ అమర్చబడిన గదులుంటాయి. చాలా పాఠశాలలు టేపురికార్డులను, టెలివిజన్‌ను వ

రేడియో

బుధవారం మార్చి 30
శక 1888 ★ చైత్ర 9

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6-30 వందేమాతరం, కలో కయం, ప్రసార ఓనేషాలు. 6-40 అం. వా: 6-45 భక్తిరంజని: 6-55 సూక్తి ముక్తావళి: 7-00 తె. వా, 7-15 హై. వలె, 7-30 సంగీత శిక్షణ: 7-45 వయోలిన్: 8-00 అం. వా, 8-15 హిం. వా, 8-30 హై. వలె: 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం 12-30 కార్మికులకు: 1-00 హై. వలె; 1-30 అం, వా, 1-40 హిం. వా: 1-50 తె. వా, 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం - 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 లలిత సంగీతం. 6-00 అం. వా: 6-05 వాద్యబృందం; 6-15 ప్రాం. వా, 6-25 ప్రస్తుతాంశం; 6-30 వ్యవసాయికవిషయాలు; 7-00 తె. వా: 7-15 దీక్ష; 7-25 ముఖ్య ప్రకటనలు; 7-30 మేధావి కట్టమంచి రామలింగారెడ్డిగారు-ప్రసంగం, 7-40 ఈనెలపాట. 7-45 లలిత సంగీతం: 8-00 హై. వలె; 8-30 చిత్ర తరంగిణి 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం.వా, 9-15 అంగం; 9-25 విరామ సంగీతం; 9-30 జాతీయ కార్యక్రమం; 9-45 అమృతవర్షిణి. 10-30 అం. వా, 10-35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6-30 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6-40 అం. వా; 6-45 భక్తిరంజని; 6-55 సూక్తి ముక్తావళి; 7-00 తె. వా; 7-15 లలితసంగీతం, 7-30 వీణ: 7-45 సితార్; 8-00 అం. వా; 8-15 సంకీర్తనం; 8-30 వి.ఆర్, ధనం; 9-00 ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికుల కార్యక్రమం; 1-00 మహిళాసమాజం; 1-30 అం. వా; 1-40 హిం. వా, 1-50 తె. వా: 2-00 హై, వి. వలె: 2-01 కన్నడ శ్రోతలకు; 2-10 ఉ.వా; 2-20 సితార్ 2-30 సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 లలిత సంగీతం; 5-50 పద్యపఠనం; 6-00 అం. వా, 6-05 ప్రాం; వా. - ఉర్దూ, (హైద్రాబాద్, కడపలు మాత్రమే) 6-15 ప్రాం. వా, 6-25 ప్రస్తుతాంశం; 6-30 వి. వలె; 7-00 తె. వా: 7-15 దీక్ష; 7-25 ముఖ్య ప్రకటనలు; 7-30 చిత్రసీమ 7-45 కాలక్షేపం-ప్రసంగం; 7-55 విరామసంగీతం 8-00 చీకటి తెరలు - నాటిక; 8-30 సుగంధ సంగీత్, 8-50 ఈరోజు పార్లమెంటులో; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా; 9-15 ఉ. వా; 9-30 జాతీయ కార్యక్రమం; 9-45 సితార్; 10-00 ఉర్దూలో కార్యక్రమం. 10-30 అం.వా, 10-35 వాతావరణసూచన-నేటి భావన - జన గణ మన - సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలో సై.)

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5-30 నుండి రా॥ 9-30 వరకు

89.42 మీ. (3355 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]

ఉదయం: 6-30 హై.ఎ.వలె, 7-45 సమాప్తి.

49-02 మీ (6120 కిలోసై)

8-00 హై. ఎ. వలె 9-00 సమాప్తి.

42.02 మీ. (7140 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె. 2-00 వాతావరణ సూచన; 2-01 వీణ; 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ. (4990 కిలో సై.)

సాయంత్రం: 5-30 హై. ఎ. వలె, 7-00 తె. వా; 7-15 హై. ఎ. వలె; 9-15 అంగ్లం; 9-30 హై. ఎ. వలె, 9-45 వి. ఆర్. రనం, 10-40 హై. ఎ. వలె. 10-35 వాతావరణ సూచన - నేటి భావన - జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం 6-00 వందెమాతరం, 7-00 తె. వా; (193.5 మీటర్లపై గూడా) 7-15 సంగీతమంజరి; 7-30 సంగీతామృతం; 8-00 అం.వా; 8-15 ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం. 12-00 కార్మికుల కార్యక్రమం; 1-00 పాశ్చాత్య సంగీతం; 1-30 అం. వా; 1-40 హిం. వా. 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన-ప్రసారసమాప్తి. [5-30 నుండి 6-30 వరకు 60.98 మీ.గూడా]

సాయంత్రం 5-30 పాశ్చాత్య సంగీతం: 6-00 అం. వా; 6-05 ప్రాంతీయభాషలు (193.5 మీటర్లపై గూడా) 6-20 వాతావరణ సూచన; 7-00 తె వా. 7-15 చిత్రగానం; 7-30 గీతమాలిక, 8-00 చీకటి తెరలు-నాటిక-తెలుగు. 8-30 వాద్యగోష్ఠి. 8-50 ఈ రోజు పార్లమెంటులో, 8-55 ప్రస్తుతాంశం 9-00 అం. వా. 9-15 అంగ్లం 9-30 జాతీయ కార్యక్రమం 9-45 విరామ సంగీతం; 9-50 మైలైక పాలీశ్వరం, డాక్యుమెంటరీ రూపకం-తమిళం; 10-30 అం. వా, 10-35 వాతావరణ సూచన - జన గణ మన - సమాప్తి.

కర్నూలులో అగ్నిప్రమాదం

కర్నూలు, మార్చి 26

కర్నూలులోని కుమ్మరవీధిలో మార్చి 24న అగ్ని ప్రమాదము సంభవించి సుమారు 60 గుడిసెలు కాలిపోయినవి, కట్టి వేయబడిన ఒక వందెపు గుర్రం కాలి పోయింది. ప్రాణ నష్టములేదు, 50 వేల అస్తినష్టము జరిగి వుండవచ్చును. 300 మంది నిరాశ్రయులైనారు.

విశాలాంధ్ర మహిళాభ్యుదయం

తరతరాలఅవిద్య, అజ్ఞానాంధకారాలఫలితంగా స్త్రీలలో వ్యక్తమయ్యే కొన్ని సంకుచితధోరణులు

మూడవ క్లాసు కంపార్టుమెంటు. ఆ స్టేషనులో రైలు అర్జేంసేపు ఆగదు. హడావుడిగా ఇద్దరాడవాళ్ళు పెట్టెలోకి జొరబడ్డారు. అదివరకే దూరంనుంచి రైలు ప్రయాణం చేస్తున్న మరో ముగ్గురు సోదరీమణులు, మిట్టమధ్యాహ్నమైనా హాయిగానీట్లలో పక్కా బిచానాపేసి కదలకుండా పడుకున్నారు. కొత్తగా రైలు ఎక్కిన స్త్రీలు ఓ నిముషం యెవరైనా సీటు యిస్తారేమోనని చూసి లాభం లేకపోగా పడుకున్న సోదరీమణులని, కాస్త "జరగండి" అన్నారు. "మేం దూరంనుంచి వస్తున్నాం లేవం" అని వారి సమాధానం. "పగలు కూడా నిద్రలోవడానికి యిదేమైనా యిల్లా: మేం డబ్బిచ్చి టిక్కెట్టుకొన్నాం. జరగల్సిందే అని పైవాడు అంటున్నారు. కాని ఆ స్త్రీలు మటుకు కాస్త చోటివ్వడానికి ఒప్పుకోవటం లేదు. ఇదంతా చూస్తున్న మరొకరు ఈ అడవాళ్లు మరీను, కాస్తంత అయినా చోటివ్వరు. అదే మగవాళ్ళ పెట్టెలో అవుతే "కూచోండమ్మా" అంటూ తాము నుంచునయినా చోటిస్తారు." అంటున్నారు. అదీ నిజమే. ఇంట్లో ఆడవాళ్ళని బాగా చూడకపోయినా పరాయి ఆడవాళ్ళనయినా గౌరవిస్తాడు మగవాడు. స్త్రీ కుటుంబంలోని స్త్రీని పరాయి స్త్రీనికూడా సహనంగా చూడలేడు. మా మగారిక్కన్నా అత్తగార్లే కోడళ్ళని యెక్కువ బాధలుపెడ్తేది. అలాగే తోటి కోడళ్ళుగా వదినా మరదళ్ళుగా స్త్రీలని స్త్రీలే బాధ పెట్టుకుంటారు. ఇంతట్లో స్నేహం చేసి, అందలం యెక్కించా గలరు మన స్త్రీలు. అంతట్లో మాటపట్టింపులు తెచ్చుకు "నువ్వెంతంటె, నువ్వెంత".నుకొని అంత"దుర్మార్గురాలు," లేదని ప్రచారం చెయ్యగలరు. నేటి సమాజపరిస్థితి కూడా స్త్రీలు చాలా సంకుచిత మనస్కులుగా వుండటానికి కారణభూతం అవుతోంది.

ఆమెకి విద్యలేదు. నలుగురితో కలిసి మెలసి నాలుగు పైదేశాలు చూడనివ్వరు. తన గృహం, తన పిల్లలు ఈ పరిధిగానే ఆమె పిశాల మాతృత్వం ఇమిడి పోవాల్సి వస్తుంది తనతల్లి. తన అత్త తను పూర్వకాలపు స్త్రీలు నడచినట్లుగానే ఇంత వండుకు తింటూ ఆచారాలు, పూజలు పునస్కారాలు జరుపుకూ నగలు, చీరలవలహోదా పెంపొందించుకుంటూ తోటి స్త్రీ బాగున్నా ఓర్చలేక బాధలోవున్నా, వెక్కిరిస్తూ కేవలం తన కుటుంబం సుఖంగా వుంటే చాలన్న స్వార్థ కాంక్షతో ప్రవర్తిస్తోంది స్త్రీ.

సాంఘికంగా తమకు జరిగే అన్యాయాలని మౌనంగా, నిస్సహాయంగా భరిస్తూ స్త్రీ తన తోటి స్త్రీనే బాదింపటంతో ప్రతీకారం తీర్చుకుంటుంది. ముసలిభర్తను వివాహమాడిన కొందరు స్త్రీలు మళ్ళీ తన సవతి కూతురికి ముసలివానినిగాని, అప్రయోజకుడినిగాని వివాహం చేయాలని చూస్తారు. తీవ్రంగా అత్తగారిచే బాధపడిన కొందరు స్త్రీలు, మళ్ళీ యే పాపం యెరుగని, తన కోడలిని బాదించి ఆ ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటారు.

కాస్త పెత్తనం కల్గిన పెద్దకోడలు చిన్న కోడలిమీద అధికారం చెలాయిద్దామని చూస్తుంది. తన మాట అన్నయ్య వింటే వదినమీద నేరాలు చెప్తామని అడపడుచు, చూస్తుంది అందరూ కారుసుకోండి.

ఇంక ఇరుగుపొరుగు స్త్రీలని చూసినా. స్త్రీలు మంచిగా నాలుగు ముక్కలు మాట్లాడలేరు. ఒకరింటి సంగతులన్నీ ఆరాలు తీసి చిలవలు పలవలు కల్పించి ప్రచారం చేయడంలో వారికి వారేసాటిలా వుంది అనుకునేలా ప్రవర్తిస్తారు వీరితో మనభావంగా మసలుకుంటే. గర్వం అహంకారం అంటారు. ఎక్కువవనుపుగా ఎంతేమనింటి సంగతులు రహస్యాలు అన్నీ తెల్సుకు కాస్తంత మాట పట్టింపు వచ్చినప్పుడు, "నీ సంగతెవరికి తెలీదులే" అని చెప్పుతారు. ప్రతీ వారికి కొద్దో గొప్పో కష్టాలు. గొడవలు వుండక మానవు మన లోనివ్యథ. మరొకరితో చెప్పుకుంటే కాస్త బాధ ఉపశమిస్తుందేగాని, ఒకవారి మనకి సానుభూతి చూపుతారనుకున్న ఆస్త్రీలే, మన రహస్యాలు విని అప్పటికి సానుభూతి చూపు మన వెనకాల దెప్పడం, నవ్వడం సాగిస్తారు. రోటి స్త్రీతో కూడా మన కష్ట నిష్ఠూరాలు చెప్పుకోవడంవల్ల, మనకి, హాస్యాస్పదం తప్ప ఏమీ మిగలదు

కొందరు అమ్మలక్క లుంటారు. వారికి ఇంట్లో పని అస్తవ్యస్తం వుండదు. మధ్యాహ్నం భోజనం అయిన దగ్గిర నుంచీ వీధిగుమ్మిట కాలాలాక్కూర్చొని, యే గుమ్మటాయో అమ్మకానికి వస్తుందా అని ఎదురుచూస్తూ, తమలో కంపక తమ చూపుల్ని తాను బలికే ఎక్కువాటా అమ్మకపు అమ్మేయించుకుంటూ, ఎవ్వాహ్నం మాడింటివారా, కాలక్షేపం చేస్తారు ఇంట్లో పుస్తకాలు రేడియోలూవున్నా, అవి ఇచ్చే సత్కాలక్షేపంకన్నా వారి కెంతసేపు "ఆత్మస్తుతి, పరనింద"మీద మోజెక్కువ

ఎవరైనాతమ్మోగాలుచేస్తున్న ఆడవాళ్లన్నా పెళ్ళయి, పిల్లల్నికన్నా చదువుకుంటున్న స్త్రీలన్నా లేక యే సాంఘిక సేవో చేస్తున్న స్త్రీలనన్నా చూసి "ఆవిడలిరి వెడింది" అన్న సామెతను చల్లపేస్తూ ఆ మొగుడు అయాయకుడు గనక ఆవిడ ఆటలన్నీస్తాగనిస్తున్నాడు మన మగాళ్ళపుణేనే, చింతబరితే తీయకొస్తాడు అంటూ, మరోమూల, తమలోలేని ప్రతిభ వారికుంది. తమకిలేని అవకాశాలు వుండి వాతా సంఘంలో పైకి రాగల్గుతున్నారనే అసూయతో బాధపడుతూ వుంటారు.

కాస్త వయస్సులో వున్న స్త్రీ ఉద్యోగరీత్యాగాని, మరేదైనా సాంఘిక కార్యక్రమాల ద్వారాగాని, తమ పుటుపుడితో మెడటి పుటుపుడితో కాస్త నాలుగుసార్లు మాట్లాడితే, వాళ్ళకి అవిడకి ఏం సంబంధం వుందో అని దుర్భాషలాడతారు కొందరు.

అవునుగాంచేస్తూంటేస్త్రీకిప్రస్తుతసంఘంలో భర్త హోదానిబట్టే తన స్థానం. ఆయన పొమ్మన్నానాడు తన బ్రతుకు నిశ్చయమే, ఇంక యెంతసేపు మరో స్త్రీ వల్ల, ఆయన ఆకర్షింపబడకుండా అనుక్షణం తమ భర్తలని కాపాడుకోవాలి. అందుకో ఇంకో స్త్రీని తనకన్న అందగత్తె అన్నా?" ఆమె మిన్న తెలివితేటలు చూడు" నీవు అవిడను చూసి మంచి సంగతులు నేర్చుకో అన్నా భర్తలమీదవిరుచుకుపడతారు భార్యలు. తన భర్త అందగాడు, కాస్త సంఘంలో హోదాగలవాడూ అయితే, అతనివద్ద పనిచేసే స్త్రీలు వచ్చినా, అతను యెవరినైనా స్త్రీలను మెచ్చుకున్నా, ఇంకా ఆ భార్య ఈ స్త్రీలందరూ తమ భర్తని వలలో వేసుకోవాలని చూస్తున్నారనే తలుస్తుంది.

"అవతల స్త్రీకి భర్త సంసార వుంటుంది. వివాహం కాకపోయినా, స్త్రీ, అయినా తనకి యీడుజోడైన వాడిని వివాహం చేసుకోవాలనే కలలు కంటుందనే ఆలోచనరాదు ఈ భార్య, కాస్త, ప్రతిభవున్న స్త్రీలను పోషల్‌గావున్న స్త్రీలనిచూసి, వారందర్నీ చెడిపోయేవారికిందే లెక్కవేస్తుంది.

కాని తనకెంత శీలం పవిత్రం అని భావిస్తుందో, యెదుట ఆడదికూడా శీలం అంత పవిత్రం అనే భావించి, అవసరాన్ని బట్టి మగవాళ్ళ మధ్య మెలగవలసి వచ్చినా తన జాగ్రత్తలో తానువుంటుందనే, సంగతి అనుమాన పిశాచం అవహించిన ఈమె కళ్ళకి తెలీదు. ఇంట్లోంచి బైటికిరాని స్త్రీలంతా పవిత్రులు, బైట తిరిగే స్త్రీలంతా వ్యభిచారిణులు అందానికి వీలులేదు, గుణం మంచిదైతే యెంతమందిలోతిరిగినాచెడిపోదు, అరిలేనప్పుడు ఇంట్లో కూచున్నాచెడిపోవచ్చు.

అనవసరంగా అపవాదులు, కన్యమీగాడ, గృహిణిమీదగాని ఇంకో స్త్రీ చేస్తే, తోటి స్త్రీ భవిష్యత్తు నాశనం చేయడమే అవుతుంది. చీటికి మాటికి ఇంట్లో సరుకులకి అప్పుకు బయలుదేరతారు కొందరు గృహిణులు, ఓసారి రెండుసార్లదులున్నది. అదైనాఅత్యవసరంగా అప్పూ ఇవి లేకపోతే గడవదన్న వస్తువులే. కాని కొంతమంది చీటికి మాటికి బయలుదేరడం, అవట్టు తెళ్ళినది సక్రమంగా ఇవ్వక పోవడం అదిగితే నిష్ఠూరాలు వేయడం, పోనీ అస్తమానం ఇలా చేస్తోందని బదులుఇవ్వకపోతే అనవసరంగా ఆ గృహిణిని, ఆడిపోయ్యడం ఇలాంటివి చేస్తారు. ముందరేనిండుదున్న సరుకులు తెప్పించుకోవడం, అవసరంలేని సరుకులు కూడా ఇస్తున్నారుకదా అని అప్పు అడగడం మానెయ్యాలి.

కొందరు గృహిణులు చేతిలో డబ్బు వున్నా, చీరలకి, నగలకి ఖర్చుచేస్తారుగాని, పేపర్లు, కథల పుస్తకాలు అనలు కొనరు యెవరైనా ఇంకొరు కొనీ కొనకుండానే "ఇవ్వరా," మాస్తారి అని పీడిస్తారు. పోనీ అని ఇస్తే యెన్ని రోజులయినా, వదిలి ఇవ్వరు. ఒకోసారి పోయాయనడం, పిల్లలు చింపేసినవి, యివ్వడం జరుగుతుంది. ఇవ్వకపోతే పుస్తకాలు యిచ్చిందికాదని ఏదో వంకని నిష్ఠూరాలాడడం, వాళ్ళు ఏమైనా పుస్తకాలు కొంటేమటుకు ఇవల లావాదలాపిగితేఇవ్వడం.ఈమన స్తత్వం మంచివారు, ఓ వీధిలో వున్నవారుగాని, ఓ ఇంటిలో అద్దెకున్నవారుగాని, ఒకే హోదాలో ఒకే స్వభావాలలో ఉండుకదా! కొందరు స్త్రీలు తమకన్నా మీదరాలైన స్త్రీని లోపరచగా, గొప్ప వారైన స్త్రీని ఈర్ష్యగా చూస్తారు. కాస్త గొప్పగావున్న ఆమె పనియంగా వున్న వదుకున్నన ఏదోఏమో చూపి "ఆ డబ్బుంతని దానికి పహా మిడిసి పాటులెల్లా' అనంతా డబ్బున్న బొగరు బోతుతనం."ఇలా అంటారు. లేదామె కాస్త పోలీగావుంటె, "మింగ మెతుకులేదు, మీసాలకి సంపంగి నూనెట" ఇట్లుచూస్తే పూట గడవదు. ఈవిధ కింద మీదా పన్నాడు అంటారు. అయాయ పనిసంబంధవల్ల వున్నా ఒక సంబంధ యీమెకి రాసూరాదు. లేనాపడని ఎపరించినందువల్ల ఆవిడ లేమిని ఈమె తీర్చాలేదు, నోరు వారేయోవశమని దాన్ని అంటాయి.

ఆలోచించి మాట్లాడడం తక్కువ మాట్లాడడం, సద్వాక్కాయి మాట్లాడడం స్త్రీలు నేర్చుకోవాలి ముఖ్యంగా.

ఒకామె కెత్తులు పెత్తరాలు చేయడం. అచేవిగా మాట్లాడడం అలవాటువుతే మరొకామె మితభాషిణిగా వుండవచ్చు- వేరొకరు, పుస్తకాలు రేడియోలు. ఇంట్లో పనిలో కాలక్షేపం చేస్తూ అమ్మలక్కలు బాతాఖానీలో, తండూర్కిపోవచ్చు, ఇంకవారిని"తలుపులు తియ్యరు,అస్తహసంగ ఇంట్లోనేకూర్చుంటుంది పంపెత్తుది," అని పేర్లుపెట్టకూడదు.తమలో సంభాషణలలో తమకు పాల్గొనదని, ప్రక్కన కాపురంవున్నయామెతోఏదోవంకన కలహాలు పెట్టుకోకూడదు చేతనయితే యెదుటివారిలో కడిగి నెత్తిన జల్లుకు అమిత మర్యాదచేసి. చీరెలు సారెలు పెట్టి పంపుతారు.

అత్తింటివారితో భర్త కాస్త బాగా మాట్లాడినా, గుడ్లురిమి చూస్తారు. మన పైపు బంధువులు మన కెంత అప్యాయులో భర్త తరపు వారంకంటే అప్యాయులని భావించి నప్పుడే "భారతనారి" అన్న నామం సార్థకం కాగలదు,

ముసలివారైతమపంచచేరినఅత్తమామలని నానా మాటలు అంటూ, సరిగా అన్నం పెట్టకపోవడం, భర్త వారిని బాగా చూస్తే కలహాలు పెట్టుకోవడం ఇలా చేస్తారు. కొందరు, స్త్రీలు కనిపెంచిన వార్ని అదుకోవలసిన బాధ్యత భర్తకి వుంది, తద్వారా తన నేను, అన్న గ్రహింపు వారికుండదు. తమ పుట్టింటలో మటుకు, అన్నా వదిన తమ తల్లితండ్రులని బాగాచూడక పోయినా, తమని ఏదాదికొసారైనా పిలవక పోయినా వారు బాధపడతారు. కాని తమవరకువచ్చేసరికి "అత్తారిసంతని", "చెయ్యలేకవస్తున్నాం" అని విసుగులు పోతాయి.

ఇంక పిల్లలని కూడా, "వారు లేనివాళ్ళు వారితో ఆడకు, ఇది యెవరికీ పెట్టకు నువ్వేతిను. వాళ్ళేమి మాట్లాడుకుంటున్నారో వినిరా చాటుగా"ఇలాంటి బుద్ధులు నేర్పిస్తారు.

మరికొందరు తమ పిల్ల అత్తవారింట్లో అందర్నీ అప్యాయంగా చూస్తున్నా, పిల్లికి వాళ్ళతో యెందుకలా అంత అప్యాయంగా వుంటావు. వాళ్ళకి మీ డబ్బు అంత ఇచ్చు పెట్టడం యెందుకు హాయిగా వేరింకాపరం పెట్టుకో అని హుకుమి బుద్ధి పిలవడానికి ప్రయత్నిస్తారు.

పెళ్ళి అయ్యాక కొందరు స్త్రీలు మరీ స్వార్థపు గుణాలు నేర్చుకుంటారు. అదివరకు వచ్చిన చదువు సంగీతం ఇతర కళలు అన్నీ ఓ మూల పడేసి అర్థంలేని సంభాషణలతో కాలక్షేపం చేస్తారు చాలా మంది స్త్రీలు.

వివాహం అయినా పిల్లలున్నా, ఇంట్లో పని అయిన తీరిక వేళ, కళాత్మకమైన (వారి కభిరుచులయిన) యే వ్యాపకమో కల్పించుకొంటూ తోటి మహిళా మణుల సమావేశాలలోని జ్ఞాన విషయాలు వర్రించుకుంటూ. అనాథులకి చేతనైన సేవచేస్తూ, స్త్రీల న్యాయమైన హక్కుల కోసం కలసి కట్టుగా తీవ్ర కృషిచేస్తూ, స్త్రీ ఇంటా, బయటా విశాలహృదయంగా మెలిగి ఉత్తమ మాతృస్వరూపిణిగా వున్నప్పుడే మనదేశం అభ్యుదయ పథాన పురోగమిస్తుంది.

మహిళా సమాజాలలో నిర్మాణాత్మకమైన కృషి జరగాలి. ఆడంబరాలకి అతిశయోక్తి కాపుండకూడదు. కష్టాలలో వున్న స్త్రీని హేళన చేయడం, సాయం కోరివచ్చినామెను చులకనగా చూడడంగాక ఆ బాధ మనకే వుంటే యెలా వుంటాం ఆ పరిస్థితులలో అనుకుని, చేతనైన సాయం చేయాలి. సేవా కార్యకర్తల అవసరం నేడు వివిధరంగాలలో యెంతో వుంది. చదువు, అందం, ధనం స్త్రీకి వినయం, కరుణ సేవాభావం నేర్పేవిగా వుండాలిగాని, అహంకారం,తోటి స్త్రీల యెడ నిరసనభావం నేర్పేవిగా వుండకూడదు. ముఖ్యంగా మన స్త్రీలందరం కలసి కట్టుగా మన స్త్రీల న్యాయమైన హక్కులకోసం అందోళన సాగించినా నాడు మనకి అనసుహలంగావున్న శాసనాలలో మార్పు త్వరలో వస్తుంది. చిన్న చిన్న కలహాలు మాని స్త్రీలు దేశంకోసం తమ కోసం ఐకమత్యంగా పాటుపడాలి.

రాజమండ్రి మహిళాసభ అధ్వర్యాన ఉగాదినాడు రచయిత్రులకు సన్మానం

రాజమండ్రి, మార్చి 26

అఖిలభారత మహిళాసభ, రాజమండ్రిశాఖ ఆధ్వర్యాన పరాభవ సంవత్సరాది పండుగ సందర్భంలో 23 వ తేదీ నాయంత్రం, శాఖ అధ్యక్షురాలు శ్రీమతి అడేపల్లి విజేకానందదేవి అధ్యక్షతను విక్రమ హాలులో ఇద్దరు రచయిత్రులకు సన్మానం జరిగింది.

శ్రీమతి నాయని కృష్ణకుమారి, శ్రీమతి వానిరెడ్డి సీతాదేవిగారలు సన్మానితులు.

కార్యదర్శి శ్రీమతి తంగిరాల సత్యలక్ష్మీ దేవి స్వాగతం చెప్పారు.

శ్రీమతి నాయని కృష్ణకుమారికి శ్రీమతి దాట్ల సత్యవతీరాజు, శ్రీమతి వానిరెడ్డి సీతాదేవికి శ్రీమతి హోళా కామేశ్వరమ్మ సూతన వస్త్రాలనిచ్చి సత్కరించి పరిచయంచేశారు.

శ్రీమతి విజేకానందదేవి మాట్లాడుతూ కవిత్వాన్ని స్త్రీ కవిత్వము పురుష కవిత్వము అని హేళన చేయనక్కర లేదన్నారు.

ఒక్కొక్కపుడుఒక్కొక్కరికిఒక్కొక్క రకంగా కదులుతుందనీ, అది పురుషుని ఒక రకంగానూ, సున్నితమైన స్త్రీ హృదయాన్ని మరోరకంగాను కదల్చవచ్చునని అన్నారు.

"సాంఘికంగాను, గృహిణిగానూ స్త్రీ ఎదుర్కొంటున్న సమస్య లేమిటో రచయిత్రి మలుచుకొచ్చే స్త్రీ సమస్యలపరిష్కారం మన కర్తవ్యంగా భావించి ఈ సన్మానం చేస్తున్నాం, ఈ నాడు స్త్రీ తమ సమస్యలను తాము పరిష్కరించుకోవలసివుంది. అలాంటివి కవయిత్రులు ఇలాంటి సమావేశాలు పెట్టి స్త్రీ సమస్యలను వివరిం చి అవసరం. రచయితలు తమ అనుభూతిని బట్టి వ్రాసినవి అంత పుస్తకరూపం కాకపు, ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వ్రాసే రచనలు తప్పకుండా పైకెదుగుతాయి" అన్నారు.

తరువాత శ్రీమతి నాయని కృష్ణకుమారి సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ తాము జయవాణి రేడియో కవితాగోష్ఠిలో పఠించిన "పరాభవపద్యాగీతం" అన్న పద్యాలను భావయుక్తంగానూ చిరకాలంగా మహిళలు సాహిత్యానికి పుస్తు సంగతిగురించి ప్రస్తావించారు. భావాలేశం స్త్రీ పురుషులిద్దరికీ సమానమేనన్నారు. చెప్పుకోగల శక్తి అందరికీ వుండక పోవచ్చునని స్త్రీ జనమే పాటలలో తన నిత్యజీవిత భావాలో తనబిడ్డ అందాన్ని ఎలా పర్తిస్తోంటో తెలిపేందుకు ఒక గీతాన్ని ఉదహరించారు.

స్వీయానుభూతులపై ఆధారపడిన స్త్రీల పద్యాలు

"చిక్కుడు పువ్వెరుపు
చిలుక ముక్కెరుపు
రక్కెన పండెరుపు
రాగి చెంబెరుపు
కాయెరుపు తన వారిరోస"

అమె యింకా యిలా అన్నారు;

ఈ పాటలో తన కూరుపు అందాన్ని తాను చూచే వస్తువుల అందంలో చూస్తోందన్నమాట! శాస్త్రకారుడైన కవి వకిట్టు పదాలలో వ్రాసి రూపకల్పన చేయవచ్చు. నిత్యం చూసేవస్తువులు మనోజ్ఞతను గుప్తపెట్టుకొని చక్కని భావంతో కూడిన పాటలతో యిలా పోల్చవచ్చు

అలాగే భార్యాభర్తలను తగువులు వచ్చినపుడు ఒకరితో ఒకరు మాట్లాడుకోడానికి అభిమానం అడ్డువచ్చింది. భార్య పంకాదు పాపు, సన్నబియ్యం అన్నం వండింది. ఇంటికి వచ్చిన భర్తతో .

వంకాయ వండాను
వరిహాను వార్చాను
తినమని చెప్పవే
తడికో తడికా

అని తడికతో చెపుతుంది ఇది సినిమాలో తడికపాటకాదు.

ఈ పాట వింటూంటే ఆనాటిసలవమయంబటం హంస రాయబారం గుర్తుకొస్తుంది భార్య అన్న దానికి తిరిగిభర్త ..

పగిలాడి మాటలకు
వళ్ళంత మండింది
వద్దన చెప్పవే
తడికో తడికా.

అంటాడు. కాని భార్యకోసంబజారునుండి తెచ్చిన చీర విప్పిపెట్టి, అ చీర విషయం భార్యకు చెప్పలేదంటా పుండలేక 'ఎట్టచీర తెచ్చాను కట్టమని చెప్పవే తడికో తడికా' అంటాడు దీనిని కవిత్వం కావంటామా?

చదువువల్ల సంస్కారం ఎక్కువకావచ్చు చదువు బాగా వుండవలసిందే

నాంధ్రవాచకర కవిత్వంలో తొలిరోజులలో స్త్రీ కనిపించదు. అది కవిత్వం కలిగొల్లు పెంపుమాం, భక్తి, పారమార్థిక విషయాలు గురించి రచన చేసింది. కాని సాంఘిక విషయాలమీద వ్రాయలేదు అలాగే మొల్ల భక్తి ప్రధానితంగా రామాయణం రచించింది. కాలం మారినకొద్దీ శృంగారభరిత కావ్యాలు వ్రాశారు. ముద్దుపళని రాధికా సాంత్వనం రచించింది. సంధియుగంలో ఎవరూ కనిపించరు. ఆధునికంగా పద్యాలు కాకుండా నవలలు, నాటకాలు, కథలుమీద కృషిచేస్తున్నారు. నవల, నాటకం, కథలను మలచడానికి సాంఘిక సన్నివేశాలను పద్యరూపంలో వ్రాస్తే బాగుగా వుంటాయి. కథగా మలిస్తే రక్తికటుతుంది. క్రమంగా రచయిత్రిగా స్త్రీకి వుండవలసిన స్థానం ఏమిటన్న ప్రశ్న బయలుదేరింది. స్త్రీలు కొన్ని విషయాలను పురుషులు చూచినట్లుగాక కొత్త దృక్పథాలతో చూడగలుగుతారు.

విషయాలను గృహిణిగా చూచే తీరు

గృహిణిగా పిల్లలను, కుటుంబాన్ని ఎలా చూడాలో, గృహ సమస్యను స్త్రీ పరిశీలించి చూచినట్లు పురుషుడు చూడలేడేమో ననిపిస్తుంది. వాతావరణ చిత్రణ పురుషులలో తక్కువ, స్త్రీలు కొన్ని సమస్యలను విస్పష్టంగా చెప్పగలుగుతారు.

కొందరు, స్త్రీలను వేరే సంఘాలెందుకు అంటారు. పురుషులకున్న సాధనాలు స్త్రీలకు లేవు. రచయిత్రుల సంఘాలు ఎర్పడితే ఆసంఘాల సహకారంద్వారా అప్పుల పద్దతిద్వారా ఆరచయితల పుస్తకాలను వెలుగులోకితెచ్చి, వారి రచనాదీక్షను బైటికిలాగవచ్చు, రచయితల సంఘాలపట్ల అనాదరణ చూపవద్దు"అని విజ్ఞప్తి చేశారు.

సీతాదేవి ప్రసంగం

కథారచయిత్రి వానిరెడ్డి సీతాదేవి యిలా అన్నారు.

"కాలమాన పరిస్థితులు, బుద్ధి వికాసాన్ని బట్టి కథలుపుంటేవి. సాహిత్యచేత్త సంస్కారాన్నిబట్టి. మహోన్నతమైనబట్టి రచనపుంటుంది. మహారాజులు పోషించేవారు. ఈనాటున్నన్ని సమస్యలుండేవికావు. ఆనాటి కథలు మహారాజ్యప్రాభారు తినాడు సమస్యలుఅనేకం విశ్రాంతిగా కూర్చుని వ్రాయలేం. చిన్న కథద్వారా పరిస్థితిని వివరించాలి. భాష మన సంస్కారాన్ని బట్టి పుంటుంది. కథను కన్నన ఎంతో అవసరం. ఇక స్త్రీలకు ప్రత్యేక స్థానాలు కావాలనడం వంచించుకోవడమే. పురుషుల నుండి స్త్రీలు తగిన ప్రోత్సాహం లభించేదాకా కొన్ని సంఘాలు పున్నా, క్రమంగా యివీ పోతాయి. అభ్యుదయ రచనలను "అశ్లీల కవిత్వ"మని హేళన చేస్తున్నారు, మానవుడు తాయిపుట్టింది మొదలు తన వారికోసం, సమాజం, దేశం ప్రపంచంకోసం బ్రతుకు దున్నాడు. అలాటి మానవుడు సృష్టించిన సాహిత్యానికి ప్రయోజనం లేనపుడు సమాజం కాదు. స్త్రీలు స్త్రీలను గురించే వ్రాయాలని పురుషులనుగురించి వ్రాయకూడదన్న దానిని అంగీకరించను. కొందరు పురుషుల అధికారానికి - బ్రతుకలేని స్త్రీల తమ శీలాన్ని పోగొట్టుకున్నవంగిన నేనెరుగుదును.అలాంటి వారినిగురించి ఎందుకు వ్రాయకూడదు".

రచన శిల్పమే కాని ఫొటోగ్రాఫ్ కాదు

అనంతరం ప్రభుత్వ ట్రైనింగ్ కళాశాల లెక్చరర్ శ్రీమతి జి. పుల్లమాంబ మాట్లాడుతూ ఈ సందర్భంలో ప్రసంగిస్తూ రచన ఫొటోగ్రాఫుగా పుండరాదని, శిల్పంలా పుండాలని కథ వ్యక్తిత్వాన్ని చూపాలిగాని వ్యక్తిని చూపరాదని అన్నారు. (పి. వి.)

రాజమండ్రి మున్సిపల్ కార్మికుల మెమోరాండం

రాజమండ్రి, మార్చి 24

జీ. ఓ. ప్రకారం, పట్టణ వైశాల్యం జనాభాల పెరుగుదల కనుగుణంగా రాజమండ్రి పట్టణంలో మునిసిపల్ పనివారి సంఖ్యను పెంచాలనీ, వివిధశాఖలలో పనిముట్లను వెంటనే సమకూర్చేయాలని, 1965 లో ఇవ్వవలసిన దుస్తులను వ

ఎరువుల పంపిణీకి ప్రత్యేక కార్పొరేషన్

ఆలోచనలో ఉన్నట్లు ఆహారమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 26

ప్రభుత్వం చేతిలో ఎరువులు పంపిణీ కార్పొరేషన్‌ను స్థాపించాలని అనుకుంటున్నట్లు కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో చెప్పాడు.

దిగుమతి చేసుకొనుచున్నట్టి ఎరువులను దేశంలో ఉత్పత్తి అయ్యే ఎరువులను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం తీసుకొనున్న చర్యలపై పట్టిన అనేక ప్రశ్నలకు శ్రీ సుబ్రహ్మణ్యం, ఇదివానమిత్రా పై విషయం తెలియజేశారు.

అయన ఇంకా ఇలా అన్నాడు

"1966-67 లో దేశంలో ఉత్పత్తి అయ్యే ఎరువులు నాలుగు లక్షల టన్నులు ఎగుమతి చేయబడుతుంది. విదేశాలనుండి ఇదివరకే ఆమదంతటి టన్నుల ఎరువుల్ని దిగుమతి చేసుకొన్నాం. ఈ ఎరువులను ఒకే రెక్టిఫికేషన్ ఇవ్వడమే కాకుండా మేము వేరు రాష్ట్ర ప్రభుత్వాలకు రేటాయించడం జరిగింది. రాష్ట్రప్రభుత్వాలు ఈ ఎరువులను సహకార సంఘాల ద్వారాను, ప్రైవేటు వర్తకుల ద్వారాను పంపిణీ చేయిస్తున్నాయి. అయితే ప్రభుత్వం ఆ ఎరువుల ధరలను నిర్ణయించింది. ప్రభుత్వం ఎరువుల పంపిణీకార్పొరేషన్ ఏర్పాటు చేయాలను కొంటున్నది.

జయప్రకాష్ నారాయణ శాంతి సంఘంలో చేరే సమస్య

రహస్య నాగ నాయకులపై ఆధారపడివుందని ప్రకటన

కలకత్తా, మార్చి 27

తన నాగ శాంతి సంఘంలో నాగ చేరే సమస్య రహస్య నాగ నాయకుల పైఖరిపై ఆధారపడి వున్నదని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడిక్కడ అన్నారు.

నా యందు అపార విశ్వాసమున్నదని, నన్ను శాంతిసంఘంలో సభ్యుడిగా వుంచవలసిందిగా కోరుతున్నారని వారు తెలియజేయాలి" అని ఆయన అన్నాడు.

శాంతిసంఘం నుండి రాజీనామా చేయవద్దని నాగ స్టూడెంట్ కౌన్సిల్‌నుండి తనకు ఉత్తరం వచ్చిందనీ, అయితే సంప్రతింపులు జరిపేది స్టూడెంట్ కౌన్సిల్‌తో కాదనీ, రహస్య నాగ నాయకులు ఈ విషయంపై ఏమను కొంటున్నారో వారు తెలియజేయవలసి వుంటుందని అన్నాడు.

శాంతి సంఘంలోని ముగ్గురు సభ్యుల మధ్య లక్ష్యాలయి భేదాలు లేవన్నాడు.

ఇటీవల కోహిమాలో రహస్య నాయకులు జరుపన కాల్పుల విరోధాన్ని గురించి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ [illegible] పార్లమెంటు లోపలా వెలుపలా అంతఆవేశ కావేషాలు ఎందుకు ఉత్పన్న మయ్యాయో తనకు బోధపడటం లేదన్నాడు.

"నాగాభూమిలో 1954-55 నుండి ఒహింసంగా తిరుగుబాటు జరుగుతూనే వుంది. వాటిని సైనిక శక్తితో అణచడానికి చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. శాంతి సంఘం ఒక్కటే నాగ భూమిలో యుద్ధ విరమణను దారిచేసింది. ఉభయులూ ఇప్పుడు సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు,

రిపబ్లిక్ దినం జరిపిన వారు ఎడమగా భారత సైన్యంలో దౌరాడుతున్నారే యన్న విమర్శ జరిగినంత మాత్రాన, వారు కాని, ఇటు భారతదేశంలోని తన పైఖరిని విడనాడాలని అర్థం వెడుకదా. అయితే ఉభయులూ తమ దృక్పథాలను సమర్థించుకొనడానికి ఉపశీర్షి మాటలను మాట మాటలు వాడుతు వుండడం సందిగ్ధ కాదా"

రెపరెపెయస్కాడ్ నాగాలెంగువాయిలవాళ్ల రిపబ్లిక్ దినోత్సవాలలో పాల్గొనడంలో తప్పు లేదని అన్నాడు

అయన రిపబ్లిక్ దినోత్సవాలలోపాల్గొన్న మాత్రాన వారి స్వతంత్ర నాగాభూమి నినాదాన్నివదలమన్నట్లు అర్థంతీయరాదన్నాడు.

హైద్రాబాద్‌లో బాలానంద ఏసంతోత్సవం

హైద్రాబాద్, మార్చి 28

ఉగాది సందర్భంగా మార్చి 24న హైద్రాబాదులోని బంజారా దాలానంద సంఘమువారు వసంతోత్సవము జరుపు సన్నాహాలు దాని సభ్యుల అల్లుడు పటుకపుమైన వీధిపంచలలో "లంబ జనాలు"ను ఏర్పరచారు. ఉగాది జోస్యం, కప్పరోతుసు, రింగుసుడా మొదలగు వేషాలతో 200 మంది పైగా బాలురు పాల్గొన్నారు. అల్లరిచేసి, నాట్యాలు గానాలు బాలల నృత్యనాటికలను ప్రదర్శించారు. వసంత పాలను ఆహ్వానిస్తూ "దాల విలాస్" బాలల నృత్యం చేశారు.

దాలానంద సంఘం సహకారార్థం సభ్యశ్రీ నిర్భయ్‌వారి 'అర్జాంగ్' చిత్రాన్ని ఈ నెల 27 వ తేదీ ఆదివారం బంజారా టాకీస్‌లో ప్రదర్శించారు.

మధురైలో కమ్యూనిస్టుల ప్రదర్శన

మధురై, మార్చి 28

ఉత్సవాలు జరిపిన సందర్భంలో మధురైలోని మహిళలు, మహిళా కమ్యూనిస్టులు పెద్ద కార్యకర్త శ్రీ అల్లం నాయుడమ్మ నేతృత్వంలో కమ్యూనిస్టు ప్రదర్శనలు జరిపారు. తరువాత శ్రీయుత్సవ, కార్మిక నాయకులు శ్రీ యం. యస్. అనిరాయన్. శ్రీ కృష్ణస్వామి మొదలగు వారు కలిసి పెద్ద సమావేశం నిర్వహించారు.

కమ్యూనిస్టుపార్టీ నిధికి రు 670 లు

కావలి, మార్చి 26

నెల్లూరుజిల్లా కావలితాలూకా ఉలవపుగుంట గ్రామం మజరా చౌరి పాలెము గ్రామములో, దక్షిణ నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ వి. వీ. నరసింహారావుగారు (అన్నగారు) శ్రీ వట్టినేని వెంకయ్యగారు. కావలితాలూకా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ రోపి సుబ్బారాయుడు, కావలి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ షేక్ ఖాసిం. చౌరి పాలెం గ్రామ కమ్యూనిస్టు శాఖ సభ్యులు శ్రీ దాసంరెడ్డి రమణారెడ్డిగార్లు, ఒక చోటగా కమ్యూనిస్టు పార్టీ నిధికి పదూలు జమచేశారు.

కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీ ఉత్పత్తి

1969 మార్చికి ప్రారంభం కాగలదని మంత్రి వెల్లడి

హైదరాబాదు, మార్చి 27

కొత్తగూడెంలో ఎరువులఫ్యాక్టరీలో 1969 మార్చినాటికి ఉత్పత్తి ప్రారంభం కాగలదని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు.

రామగుండంవద్ద ప్రైవేటురంగంలో రు. 16 కోట్ల అప్పుతో ఎరువుల ఫ్యాక్టరీ నెలకొల్పుటకు ఆంధ్రా షుగర్స్ వారికి లైసెన్సు యివ్వబడినట్లు కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ ఆయల్ల రామలింగారెడ్డి ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు. ఆ ఫ్యాక్టరీ లక్షటన్నుల యూరియా, 74 వేల టన్నుల అమోనియా ఉత్పత్తిచేయగలదని చెప్పారు.

జయప్రదంగా సాగుతున్న సమ్మె

(1 వ పేజీ తరువాయి)

ఆర్. టి. సి. ఉద్యోగులతోపాటు, మున్సిపల్, హెల్త్ తదితర శాఖల ఉద్యోగులు సూటికి నూరుపాళ్ళు ఈ రోజు సమ్మెలో పాల్గొన్నారని మా కార్యాలయానికి అందిన వార్తలుబట్టి తెలుస్తోంది.

ఆర్. టి. సి. బస్సులు ఒక్కటికూడా కదలలేదు.

దుకాణాలు, హోటళ్ళు అన్నీ మూసివేయబడినాయి.

ఇతర డిపోల్లో

నరసరావుపేట, మినుకొండ, మాచెర్ల డిపోలలో నూటికి ఆర్. టి. సి. కార్మికులు సమ్మె విజయవంతంగా కొనసాగుతున్నట్లు ఈ నూటు గుంటూరునుండి వస్తున్నట్లు తెలియచేస్తోంది.

చీరాల తిరిగి ఎనుకొండపుంది మాత్రమే ఈ విషయం మనల్లోకి వెళ్ళినట్లు తెలుస్తున్నది.

ఒంగోలు, పొన్నూరు డిపోల్లో కూడా సమ్మె నూటికి నూరుపాళ్లు కొనసాగుతున్నది.

రేపల్లెలో హర్తాళ్

ఆర్. టి. సి. కార్మికుల సమ్మె

పట్టణ బస్సు కార్యాచరణసంఘం పిలుపు మేరకు నేడు రేపల్లెలో నిరసన సమ్మె జరిగింది. సమ్మెకు సానుభూతిగా పట్టణంలో హర్తాళ్ జరిగింది. సమ్మెలో, ఆర్. టి. సి. కార్మికులు, ఆఫీసు ఉద్యోగులు, మున్సిపల్ ఉద్యోగులు, కోర్టులు, ఇతర ప్రభుత్వకార్యాలయాలలోని ఉద్యోగులు పాల్గొన్నారు.

పట్టణంలోనూ, రేపల్లె తాలూకాలోనూ ఉపాధ్యాయులు పని నిలుపుదల చేశారు. నేటి నిరసన సమ్మెలో నాల్గవ తరగతి ఉద్యోగులు కూడా పాల్గొన్నారు.

ఆర్. టి. సి. కార్మికులు సమ్మెలో 75 శాతం పాల్గొన్నారు. డ్రైవర్లు, కండక్టర్లు కూడా కదలలేదు.

ఆర్. టి. సి. కార్మికుల సమ్మెకు బలపరుస్తూ మున్సిపల్ కార్మికులు నిరసనసమ్మె చేసి, ధర్నాలు జరిపారు.

ఆర్. టి. సి. కార్మిక సమ్మెకు సానుభూతిగా రిక్షా కార్మికులు రిక్షాలను నిలిపివేశారు.

పట్టణంలోని దుకాణాలన్నీ మూసివేయబడ్డాయి. ఆర్. టి. సి. సమ్మె ప్రశాంతంగా కొనసాగుతున్నది.

కాపలి

కావలిలో సంవాయతీ పనివారు ఉదయం 6 గంటలనుండి పని మానివేశారు.

శనివారం సాయంత్రమే టీపట్లు, ఉద్యోగులు, పంచాయతీ ఉద్యోగులు మూకుమ్మడి సెలవు పెట్టినట్లు వంపారు.

సోంపేటబార్ అసోసియేషన్ విజ్ఞప్తి

కార్మికుల న్యాయమైన కోర్కెలను అంగీకరించి 23 వ తేదీన పని నిలుపుదల జరగకుండా చూడమని కోరారు, సోంపేట బార్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

విజయవాడలో

విజయవాడ బస్‌స్టాండ్‌లో నేటి రాత్రి నైట్ సర్వీస్ బస్‌లు సుమారు 35 వరకు నిలిచిపోయాయి.

గుంటూరులో వచ్చిన విజయవాడ, ఇంకకు, గుడివాడ పట్టణాలలోని ఐ. ఎన్. టి. యు. సి. సంఘాలకు చెందిన ఆర్. టి. సి. ఎంప్లాయీస్ అంతా తమ నాయకుల ఆదేశాలను శిక్షరించి, సమ్మెలో పాల్గొంటున్నారు. తమ నాయకులు శ్రీయుతులు జి. సంజీవరెడ్డి, శ్రీ వేదుల జగన్నాథరావుగార్ల సమ్మెవ్యతిరేక వైఖరినివారు నిశితంగా విరసిస్తున్నారు. తమ నిరసనను టెలిగ్రామ్లద్వారా తమ నాయకులకు తెల్పుతున్నారు.

విజయవాడలోని మునిసిపాలిటీ సంఘం, టింబర్ వర్కర్స్ సంఘం, ఫైర్‌పవర్ వర్కర్స్ సంఘం లేపు నాయకుల సమ్మె చేయవద్దనున్నారు.

విజయవాడ ఆర్. టి. సి. డిపోకు చెందిన డైరెక్టింగ్ షెడ్డులోని నైట్ షిఫ్టు కార్మికులు, గ్యారేజీలోని నైట్‌షిఫ్టు కార్మికులు నేటిరాత్రి సరిగ్గా 12 గంటలకు సమ్మె చేస్తూ బయటకు వచ్చేశారు.

ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు శ్రీవై. వి. రావు, శ్రీ టి. వెంకటేశ్వరరావు, శ్రీ ఎం. వేణుగోపాల్, డెప్యూటీ జనరల్ సెక్రటరీ వైజ్ఞ అనారీ యూనియన్ నాయకులు శ్రీ పత్తెయ్య, మునిసిపల్ స్టాఫ్ అసోసియేషన్ నాయకులు శ్రీసరినీహా మూర్తిగార్లు నేడు సంయుక్తంగా ఒంటరు, సమీపాన, హెడ్ ఆఫీసు డిపోలను సందర్శించి సమ్మెను జయప్రదం చేయవలసిన అవసరాన్ని వివరించారు. ఆ డిపోలలో కార్మికులంతా సమ్మె పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో ఆర్. టి. సి. ఎంప్లాయీస్ సమ్మెకు నూటికి నూరుపాళ్ళు చేయబడినప్పటికీ పూర్తి విశ్వాసంతో పోరాటరంగంలోకి దిగారు.

వి. బి. రాజు విచ్ఛిన్నపాత్ర

ప్రభుత్వోద్యోగుల కోర్కెల పరిష్కారానికి ఇటీవల ఆర్. టి. సి. కార్పొరేషన్ చైర్మన్ శ్రీ వి. బి. రాజు స్వయంగా తన శాఖలోని కార్మికుల కోర్కెల విషయం పట్టించుకోవటంలేదు, కాగా యస్ యస్.జి.టి.ల పట్ల లేనిపోని సద్భావం ఒలకబోయడం. ఐక్యపోరాటాన్ని విచ్ఛిన్న పరచేదుద్దేశంతోనేఅనిపిస్తున్నది, అని ఆర్. టి.సి ప్రభుత్వోద్యోగుల యూనియన్ అధ్యక్షులు శ్రీ ఎస్.యమ్ మొహియుద్దీన్ యిక్కడ పత్రికలవారితో వ్యాఖ్యానించారు.

మహదేవ్‌సింగ్ ప్రకటన

హైదరాబాద్, మార్చి 27

అదనపు డి. ఏ. నిటి అలవెన్స్, అలాగే బోనస్ విషయంలో కేంద్ర ప్రభుత్వ సూచనను, విద్యుత్ పనివారి విషయంలో అపరిష్కరించబడినట్లు రాష్ట్ర ప్రభుత్వం నష్టం చేయకపోతే, సమ్మెజరపాలనే యూనియన్ నిర్ణయంలో మార్పుండదని, శ్రీ టి. యస్. మహదేవ్‌సింగ్ రాత్రి తెలిపారు.

ఎన్. జి. వోలతో ముఖ్యమంత్రి ఒప్పందం వివరాలు

(1 వ పేజీ తరువాయి)

ఈ రోజుకు మూడవ ఇంక్రిమెంటు ఉద్యోగులు పనిచేయాల్సి వుంటుంది.

కేంద్రప్రభుత్వం నిర్ణయించిన అలవెన్సు యివ్వటానికి ముఖ్యమంత్రి అంగీకరించారు.

ముఖ్యమంత్రితో జరిపిన చర్చలలో ఎన్. జి. ఓ. యూనియన్ అధ్యక్షులు శ్రీ శ్రీరాములు, శ్రీ వి. వి. రాఘవాచారి, శ్రీ కె. రసూల్, శ్రీ భద్రయ్య, శ్రీ చుక్కారెడ్డి, శ్రీ అమోజీలు పాల్గొన్నారు.

కార్యదర్శులు ఉపాధ్యక్షులు శ్రీ హనుమంతరావు కూడా ఆనందంకూడా ఈ చర్చలలో పాల్గొన్నారు.

ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తన ఉద్యోగులకు 7 నుండి 40 రు.ల వరకు డి. ఏ. పెంచినా, కేంద్రం ఉద్యోగులతో పోల్చితే ఇంకా తేడా మిగిలే వుంటుంది.

మూలవేతనం	కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు	రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు	తేడా
రు. 89 వరకు	55	33	8
90- 149	58	58	—
150- 209	63	76	13
210- 320	71	93	22
321- 399	56	93	37
400- 600	61	100	39
601-1000	40	100	60

పాకిస్తాన్‌కు చైనా మద్దతు:

పాక్ ప్రభుత్వ విందులో చైనా అధ్యక్షులు లీ షావ్ చీ ప్రసంగం

రావల్పిండి, మార్చి 27

"విదేశ దురాక్రమణను ఎదుర్కొనే అందరికీ" పాకిస్తాన్‌కు తమ పూర్తిమద్దతు వుంటగలదని, చైనా అధ్యక్షులు లీ షావ్ చీ నిన్నరాత్రి ఇస్లామాబాద్‌లో పాక్ ప్రభుత్వ నాయకులు యేర్పాటుచేసిన ఒక విందులో ప్రకటించారని చెప్పారు.

దురాక్రమణను ఎదుర్కోవలసి వస్తే చైనా ప్రజలు యావన్మందీ ఒకే వ్యక్తిగా పాకిస్తాన్‌కు అండగా నిలవగలరని ఆయన అన్నారు.

పాకిస్తాన్ అధ్యక్షులు గత సంవత్సరం మార్చిలో చైనా సందర్శించారు. ఇప్పుడు చైనా ప్రభుత్వ ప్రతినిధివర్గం పాకిస్తాన్ ఎర్పాటిస్తున్నది. చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్ యీ కూడా యీ ప్రతినిధి వర్గంలో వున్నారు.

"సామ్రాజ్యవాదులూ, వారి బంట్లు, మా దేశానికి దురుద్దేశాలు, అంటగట్టారు, మా దేశానికి చుట్టూ ఒక శత్రువలయాన్ని నిర్మింప జూస్తున్నారు. సామ్రాజ్యవాదులు, వలసవాదులు, నయా వలసవాదులు, అమ్రికా దేశాల్లో సైనిక తిరుగుబాట్లు తెస్తున్నారు." అని లీ షావ్ చీ అన్నారు.

లీ షావ్ చీ, పాక్ అధ్యక్షునికో సంప్రతింపులు జరిపారు. వియత్నాం సమస్యలో సహా, ఆసియాలోని ఈ ప్రాంతంపై కాంతికి దోహదిని ప్రమాదాల గురించి వాదప్రతివాదం జరిపారు. పాక్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరుచెప్పారు.

కాశ్మీర్ సమస్యపై చర్చలు జరిపారు. కాశ్మీర్ సమస్యకు చర్చల ద్వారా పరిష్కారం కావలసి వుంటుందని వారు అభిప్రాయపడ్డారని గూడా ఆయన తెలియజేశారు.

చెన్-యీ భుట్టో మంతనాలు

రావల్పిండి, మార్చి 27

చైనా విదేశాంగశాఖ మంత్రి చెన్-యీ, పాక్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో యీ రోజు నాలుగు గంటలసేపు చర్చలు జరిపారు.

వియత్నాం యుద్ధం గురించి ప్రధానంగా ఈ చర్చలు జరిగినట్లు తెలుస్తోంది.

ఆసియాలో శాంతిని రక్షించడం ఎలా? అనే విషయమై చర్చలు జరిగాయని పాక్ విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు.

కాశ్మీర్ సమస్యపైన చర్చలు వస్తుందని నిన్న అధికార ప్రకటనలోనే పేర్కొనడం జరిగింది.

ఈరోజు సంధానాల వివరాలను పాక్ ప్రభుత్వ ప్రతినిధి తెల్పలేదు.

అయూబ్, శ్రీషావ్‌చీల మధ్య రాత్రి జరాంతరంగా సంప్రతింపులు జరిగాయి.

వాషింగ్టన్-పెకింగ్‌ల మధ్య సామరస్య వాతావరణ పాకిస్తాన్ యత్నిస్తున్నదనే కొన్ని వార్తలను గురించి పాకిస్తాన్ అధికారులు ఎటువంటి వ్యాఖ్యానాలు చేయకుండా మిన్నకున్నారు.

చైనా ప్రతినిధివర్గంలో కొంతమంది అర్థిక ప్రవీణులున్నారని, బహుశా ఈ సందర్భంలో రెండు దేశాలమధ్య కొత్త ఆర్థిక ఒప్పందం ఒకటి కుదరవచ్చునని తెలుస్తోంది.

రేపు లీషావ్‌చీ లాహోర్ వెళ్ళేముందు సంయుక్త ప్రకటన వెలువడవచ్చునని అనుకుంటున్నారు.

దివాకర్ కమిటీ నివేదికపై త్వరలోనే ప్రభుత్వ నిర్ణయం

లోక్‌సభలో సమాచారశాఖ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 28

చిన్న పత్రికల అభివృద్ధి గురించి దివాకర్ కమిటీ సమర్పించిన నివేదికపై త్వరలో ప్రభుత్వం నిర్ణయం చేస్తుందని రేడియో సమాచార శాఖమంత్రి శ్రీ రాజ్‌బహదూర్ లోక్‌సభలో ప్రకటించారు.

ఆ నివేదికపై రాష్ట్ర ప్రభుత్వాలు, పత్రికాధిపతుల అభిప్రాయాలను సేకరించటం జరుగుతుందని అన్నారు. 'అనవసరంగా ఆవ్యం ఏమీ చేయం. నాభ్యపయోగంగా త్వరలో నిర్ణయం చేస్తాం' అని ఆయన చెప్పాడు.

కొన్ని పత్రికలు తమకిచ్చిన న్యూస్ ప్రింట్‌ను బ్లాక్ మార్కెట్టులో అమ్ముకుంటున్నట్లు న్యూస్‌ప్రింట్‌ను కొనుక్కుంటున్న సంగతి యదార్థమేనా? అని శ్రీ యస్. యమ్. చెట్టీ అడిగారు.

అటువంటి బ్లాక్‌మార్కెట్ జరిగినట్లు ప్రభుత్వదృష్టికి వస్తే ప్రభుత్వం తీవ్రచర్యలు తీసుకుంటుందని, అందువల్ల ఎక్కువ ఎక్కడ తెలిస్తే ప్రభుత్వదృష్టికి తేవలసిందని మంత్రి కోరారు.

ఈ విషయమై తర్వాత జరిగిన చర్చ సందర్భంలో మంత్రికి, శ్రీ హీరాలాలాకు తీవ్ర వాగ్వివాదం జరిగింది.

కొంచి సంవత్సరాలక్రితం ఒక పత్రికకు అసలు ప్రచురణ ప్రాంతం కాకముందే అవసరాన్నమించి న్యూస్‌ప్రింట్ కోటా యివ్వడం ఎంతో యదార్థమేనా, అని హీరాలాలా అడిగారు. అటువంటి అవకతవకలే ఇంకా జరుగుతున్నవా అని ప్రశ్నించారు.

హామీదారుడా చేత్తన్న ఆరోపణ సరియైనదైతే తమకు తెలియచేయమని మంత్రి అన్నాడు.

ఆంధ్రప్రదేశ్‌నుండి "వేదియస్ ఆఫ్ కాంగ్రెస్ పార్టీ"పేరిట కొంచిలికి ఒక పత్రికకూ సంబంధం వున్నదని హీరాలాలా అన్నాడు.

కాంగ్రెసు వార్తా పత్రిక ఉన్నదని అసలు తెలియదని మంత్రి జవాబు యివ్వడం తప్పు పడుతుంది మంత్రి ఎలా పేర్కొనటంలేదు హీరాలాలా సమాధానం యిచ్చాడు.

హీరాలాలా అన్న కొన్ని మాటలు తత్కాలసభాధ్యక్షుడు తొలగించారు.

భరించలేక తెల్లబోతున్నాడు వారుకున్నంత ధరలు పెంచుతున్నారని ఇటీవలకొన్ని పత్రికలు చేసిన ప్రకటనపై ప్రభుత్వ అభిప్రాయం ఏమిటని డాక్టర్ రంజన్ సేన్ అడిగారు.

పేపరు అట్టి ధర నిర్ణయం అనేది పెద్దపెద్ద పత్రికల మధ్య అవాంఛనీయ పైన పోటీ నివారించడానికేనని, కొంత పరకు పెద్ద పత్రికల ధరలు పెరగడం జరగిందని అన్నారు.

పేపరు సంఖ్య పెంచకుండా ధరలు పెంచారు గదా అని రంజన్‌సేన్ అన్నారు.

ధరలపై కంట్రోలులేదని మంత్రివెల్పారు.

ఒక పాడి మంత్రి ప్రారంభించిన పత్రికకు అనుగుణంగా న్యూస్‌ప్రింట్ యిచ్చిన సంగతి యదార్థమేనా? యదార్థమయితే ఏమిటి చర్యలు తీసుకున్నారు? అని శ్రీ హీరేమఠ్ అడిగారు.

'కేవలం ఆర్థిక సహాయం కోసమే అమెరికా వెళ్లటంలేదు'

పారిస్‌నుండి బయలుదేరుతూ ప్రధాని ప్రకటన

పారిస్, మార్చి 27

అమెరికానుండి సహాయాన్ని అర్థించేందుకు మాత్రమే తాను అమెరికాలో పర్యటించి నున్నానన్నదు సరియైనదని కాదని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ 'ఫ్రాంకియాస్ వార్తాసంస్థ' విలేకరికి కిచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.

ఆమె మరింత యిలా అన్నారు:

"హెల్సింకీ మరియు దురాక్రమణ సమస్యలు అమెరికా భారతదేశానికి సహాయాన్ని నిలిపివేసింది. తత్ఫలితంగా మా అర్థికాభివృద్ధికి అంతరాయంకల్గింది. కొన్ని ఫ్యాక్టరీలు మూతపడ్డాయి. అమెరికా సహాయం కొనసాగుతుందా లేదా అనేది ఇప్పుడు మన సమస్య అని ఆమె అమెరికా బయలుదేరి వెళ్తూ అన్నారు.

అమెరికాలో అడుగు పెట్టిన తరువాత భారత ప్రభుత్వం పరిస్థితుల కనుగుణంగా ఆర్థిక ప్రణాళికను రూపొందించుకోగలదని ఆమె అన్నారు.

అర్థికాభివృద్ధిని సాధించటమే భారతదేశ ప్రధానలక్ష్యం. అర్థికస్వాతంత్ర్యం లేకుండా ఈ దశలో నిజమైన స్వాతంత్ర్యాన్ని అనుభవించడం దుర్లభం అని ఆమె అన్నారు.

విజయవాడ ప్రదర్శన

(1 వ పేజీ తరువాయి)

అయోపాయం అన్న ప్రభావం వారి ముఖాలలో వ్యక్తమైంది.

ఈ ఉద్యోగం చివరకు గాంధీనగర్‌లోని న్యూ ఇండియా సెంటర్‌కు చేరుకొన్నది. అక్కడ జరిగిన బహిరంగసభలో ఒకే వేదికపైనుండి కార్మిక నాయకులు, ఎన్. జి. వో. నాయకులు, ఉపాధ్యాయ నాయకులు ప్రసంగించారు.

బహిరంగసభ

నేటి సాయంత్రం విజయవాడ గాంధీ సెంటర్‌లో యన్. జి. వోలు, కార్మికులు, తమ కోర్కెల సాధనకు ప్రారంభించిన ఐక్య ఆందోళన సందర్భంగా బహిరంగసభ జరిగింది. సభలో సుమారు పదివేల మంది ప్రభుత్వోద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

సభకు కాసనపంతుల సభ్యులు, ఉపాధ్యాయ నాయకులు శ్రీ పి. శ్రీరామమూర్తి అధ్యక్షత వహించారు.

ఆయన యీ క్రింది విధంగా ఉపన్యసించారు:

ఎన్. జి. వోలు, కార్మికులు తమ కోర్కెల సాధనకు ప్రారంభించిన ఐక్య ఆందోళనలో ప్రముఖపాత్ర నిర్వహించిన ఆర్. టి. సి. కార్మికులపట్ల చాలా అన్యాయం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వం యన్. జి. వోలతోను, ఉపాధ్యాయులతోను విడివిడిగా ఒప్పందం కుదుర్చుకుని, ఐక్యఆందోళనోద్యమాన్నుచీల్చి ఆర్. టి. సి. కార్మికులకు అన్యాయం తలపెట్టింది. అందుచేతనే ఆర్. టి. సి. కార్మికులు తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నారు.

వారి పోరాటానికి మేలాది ఎన్. జి. వోలు, ఉపాధ్యాయులు, తదితరుల సహాయ సానుభూతులు పుంటానుకోవటంలో ఏ మాత్రం సందేహంలేదు.

ఆర్. టి. సి. కార్మికుల పోరాటం కొనసాగించుటకు అ సంఘ నాయకులు తీసుకున్న నిర్ణయం సమంజసంగా వుంది.

నిన్నరాత్రి జరిగిన ఒప్పందంవల్ల ఎన్. జి. వోలు, ఉపాధ్యాయులు, తదితరులు కూడా వాస్తవిక విజయం మాత్రమే సాధించగల్గారు. వారు తమ కోర్కెల సాధనకు యింకా పోరాడుట చెయ్యవలసి వుంది.

పై ఒప్పందంద్వారా రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు సమ్మె ఏర్పడిన బక్కతనం విచ్ఛిన్నం చేయబడిగాయని ప్రభుత్వం నమ్మితే, ప్రభుత్వ అశలు అడియాసలుకాక తప్పదు.

ఎన్. జి. వోలతో ప్రభుత్వం చుట్టుకున్న ఒప్పందం ఫలితంగా హర్తాళ్ విరమణ జరిగింది. అంతేకాని ఆర్. టి. సి. కార్మికుల పోరాటం పట్ల ప్రజలకు సానుభూతిలేక ప్రభుత్వం దాచితే, అట్టి ప్రయత్నం తొలగడానికి ఎంతో కాలం పట్టదు.

తరువాత ఆర్. టి. సి. కార్మికుల పని నిలుపుదలను బలపరుస్తూ శ్రీ తుమ్మలపాటి, శ్రీ సి. తిరుపతిరావు, శ్రీ కతుమ, శ్రీ నాగభూషణరావు, శ్రీ జోస్యవట్ల సత్యనారాయణ, ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు శ్రీ టి. వెంకటేశ్వరరావు, ఆర్. టి. సి. మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు శ్రీ సి. నరసింహం ప్రభృతులు సభలో మాట్లాడారు.

బస్తరు ఘటనలపై నిష్పాక్షిక విచారణ

రాజ్యసభలో కాంగ్రెసు సభ్యులు సమ్మా డిమాండ్

న్యూఢిల్లీ, మార్చి 28

బస్తర్‌లో జరిగిన ఘటనలనుగురించి సమగ్రంగా దర్యాప్తు జరిపించే బాధ్యతను కేంద్ర అవరాధ పరిశోధనశాఖకు అప్పగించాలని కాంగ్రెసు సభ్యులు శ్రీ పి. ఎన్. సమ్మా నేడు రాజ్యసభలో ప్రతిపక్షసభ్యులతో కలిసి డిమాండ్ చేశారు.

శ్రీ అతల్‌బిహారీ వాజపాయి ప్రతిపాదించిన కాల్‌లబ్ధాన్ నోటీసుపై జరిగిన చర్చలో పాల్గొంటూ, శ్రీ సమ్మా మాట్లాడుతూ, ఆ నిష్పక్షపాతంగా జరుపబడగలదన్న విశ్వాసం అదివాసులకు, మొత్తం భారత ప్రజలకు కలుగజేయవలసిన బాధ్యత కేంద్రంపై వున్నదని అన్నారు.

బస్తర్ ఘటనలపై న్యాయ విచారణను రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసిన దృష్ట్యా, ఈ సభలో దానిపై చర్చ జరపడం ధర్మం కాదని కేంద్ర హోమ్‌శాఖ సహాయమంత్రి శ్రీ జె. ఎల్. భాటియా సమాధానమిచ్చారు.

బస్తర్‌లో ఇటీవల జరిగిన పోలీసు కాల్పులలో మరణించిన ప్రజల సంగతి పార్లమెంటు సభ్యులు శ్రీ ప్రభుభంజదేవ్, యింకా అనేకమంది అదివాసులు మరణించిన సంగతి పార్లమెంటు విదితమే.

అమెరికాలో వస్తున్న గొప్ప విప్లవ ఉప్పెన

పెకింగ్ బహిరంగసభలో హర్షం

పెకింగ్, మార్చి 27

వియత్నామ్‌లో డాక్టర్ ప్రభుత్వ దురాక్రమణ విధానాలను వ్యతిరేకంగా అమెరికాలో ప్రవర్తిస్తున్న ప్రగతిశీల పోరాటాలను మొట్టమొదటిసారి పెకింగ్‌లో హర్షం ప్రకటించారు.

అమెరికా ప్రజల అదుపాలుంపక అలేవైనా జరగడం దీనికి ఇదే మొదటి సారి. ఇలాంటి సభలు నేడు రోమ్, లండన్, టోక్యోలలోను, ఆస్ట్రేలియా అంతటా జరిగాయి.

పెకింగ్ నుండి 16 మంది ప్రజలు హాజరయ్యారు. వియత్నామ్‌లో డాక్టర్ ప్రభుత్వం అనుసరిస్తున్న దురాక్రమణ విధానాలను ప్రతి ఎత్తిన్నను అమెరికా ప్రజలు పోరాడుతున్నారు. అదొక మహత్తర ఉప్పెన వస్తున్నదనే విధంగా పెకింగ్‌లో జరిగిన సమావేశం కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి అభిప్రాయపడినట్లు తెలుస్తోంది.

శ్రీ కాకుళం జిల్లాలో విషమిస్తున్న ఆహార పరిస్థితి

కిలో బియ్యం రు. 1.87; అఖిలపక్ష కమిటీ నియామకానికై ప్రభుత్వానికి జిల్లా కమ్యూనిస్టు సమితి విజ్ఞప్తి

టీపుపట్లి, మార్చి 28

"జిల్లాలో నేడు ఆహార సమస్య తీవ్రరూపం దాల్చింది. కిలో బియ్యం రు 1.87 నుంచి పైనలవరకూ పెరిగింది. ఈ ఏడు పంటలు పాడగుటమూలంగా ఒకప్రక్క బియ్యం సప్లయి సరిగా లేదు. రెండోప్రక్క ఆ ధరకుకొనే స్థోమతగూడ పడిపోయి గ్రామాల్లో పేద రైతులు, స్వయపోషకులు చాల యిబ్బందులకు గురౌత

ఇంఫాల్‌లో విద్యుచ్ఛక్తి కొరత

బయటి ప్రపంచంతో వార్తా సంబంధాలు బంద్

ఇంఫాల్ మార్చి 27

ఇంఫాల్ పట్టణానికి, మిగతా దేశానికి మధ్య 24 వ తేదీ నుండి వార్తా సంబంధాలు పూర్తిగా నిలిచిపోయి వున్నవని యీ రోజు యిక్కడ అధికారులు ధృవపరిచారు.

విద్యుచ్ఛక్తి సరఫరా లగ్గిపోయినందువల్ల టెలిగ్రాముల ఎంపీటీ పూర్తిగా నిలిచి పోయింది. వార్తా పత్రికలను పంపే టెలిగ్రాములు సైతం మూలపడివుంటున్నవి.

ఇంఫాల్ గౌహతీనగరాలమధ్య 6మహాసాల క్రితం టెలీఫోన్ సర్వీసుడేర్వాటుచేశారు. అయితే, విద్యుచ్ఛక్తి సరఫరా తగినంత లేనందువల్ల అవీ మూతపడేవుంది.

రక్షణశాఖలోని పౌర ఉద్యోగుల సమస్యలు

చర్చలకు శ్రీ చావన్ సంసిద్ధత

న్యూఢిల్లీ మార్చి. 27

రక్షణ శాఖలోని పౌర ఉద్యోగుల కోర్కెలను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు వారి ప్రతినిధులతో చర్చలు జరపడానికి సిద్ధంగా వున్నానని రక్షణమంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు హామీ యిచ్చారు.

రక్షణ శాఖలోని పౌర ఉద్యోగులసంఘం కేంద్ర అఖిలభారత మహాసభకు శ్రీ చావన్ నేడిక్కడ ప్రారంభోత్సవం చేస్తూ తాత్కాలిక, దినసరి ఉద్యోగులతోసహా ఈ శాఖలోని ఉద్యోగులందరి సమస్యలపట్ల తాను సానుభూతి కలిగివున్నానన్నారు.

కార్మికుల సమస్యలపట్ల ప్రభుత్వం నిర్మాణాత్మక దృక్పథం కలిగివున్నదనీ, కార్మికులు కూడా ఇదే వైఖరిని అవలంబిస్తే వారి సమస్యల పరిష్కారం సులభమౌతుందనీ అన్నారు.

క్విలన్‌లో రాధా వాలీదాల్ పోటీలు నేడు పొద్దుగూకిన కారణంగా ఆగిపోయాయి.

Books & Periodicals

"Revenue Test Part 1, and Criminal Judicial Test (Andhra Pradesh) Questions / Answers for all Parts Available. Apply: Account test Institute Madras-8"

తాజా కోడిగ్రుడ్లు

"గ్రేడ్ చేసిన తాజాకోడిగ్రుడ్లు, గవర్నరు పేట, కమ్మహాస్టలు ప్రక్కనున్న ప్రభుత్వ కోళ్ళ మార్కెటింగ్ సెంటరులో ఉదయం 10 గంటలనుండి సాయంత్రము 5 గంటల వరకును, ఉదయం 8 గంటలనుండి 10 గంటలవరకు పెరుపుల ఆస్పత్రిలోను, సాయంత్రము 4 గంటలనుండి 5 గంటల వరకు సూర్యారావు పేట పాల సరఫరా కేంద్రములోను అమ్మబడును."

(సం.) యస్. వి. భాస్కర్
ప్రాజెక్టు ఆఫీసర్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్సు శాఖ
చిట్ టెండరు నోటీసు
పాడిగింపు

ఈదిగువ సుదహరించబడినపనికి టెండర్లు తీసికొనుటకు తేదీ 5-3-66 నుండి 12-4-66 తేదీ సాయంకాలము 4 గంటల వరకూ పొడిగింపబడ్డదైనది.

టెండరు ఫారములు 9-4-66 తేదీవరకూ ఆఫీసు పనిచేయు దినములలో ఉదయం 11 గంటలు మొదలు సాయంకాలము 5 గంటలు వరకూ అమ్మబడును.

టెండర్లు 12-4-66 తేదీ సాయంకాలము 5 గంటకు సూపరింటెండింగ్ యింజనీరు వి. డబ్ల్యు. డి వాల్తేరు సర్కిల్‌వారిచే తెరవబడును.

మిగిలిన షరతులు మొదట ప్రకటించిన నోటీసులోనున్న వాటికి ఎట్టిమార్పులేదు.

పనిపేరు: శ్రీకాకుళంజిల్లా పార్వతీపురం తాలూకా సింగపురం గ్రామమువద్ద నిర్మింపబడు గుమ్మడిగెడ్డ అనికట్టునుండి ఎడమకాలవ త్రవ్వుటకున్నూ మరియు బ్రాంచికాలువలు మరియు క్రాసు రోడ్డు పనులు చేయుటకును.

మొదట ప్రకటించిన టెండరునోటీసు 715/III తి. 28-2-66

ఇట్లు,
(సం.) జి. సుబ్బారావు
సూపరింటెండింగ్ ఇంజనీరు,
వాల్తేరు సర్కిల్.

దేశ ప్రజల్లో అత్యధికులను సమీకరించగలిగినప్పుడే...

కాంగ్రెస్‌ను గద్దెదించగలమని శ్రీ రాజశేఖరరెడ్డి వివరణ

కదిరి. మార్చి 26

నేడు కాంగ్రెసు వెనుకవున్న ప్రజలతోపాటు దేశంలోని అత్యధిక సంఖ్యాక ప్రజలను కూడగట్టగలిగినప్పుడే కాంగ్రెసు ప్రభుత్వాన్ని తొలగించగలగడం సంభవమనీ ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డిగారు కదిరి బహిరంగసభలో వివరించారు.

శ్రీ నీలం రాజశేఖరరెడ్డిగారు కదిరికి వచ్చిన సందర్భంగా కదిరి పట్టణంలో మార్చి 18న గొప్ప బహిరంగ సభ జరిగింది. పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చై. హుసేనుమంతరాజుగారు అధ్యక్షత వహించిన ఈ సభకు 5 వేలమంది ప్రజలు హాజరయ్యారు. గత రెండు సంవత్సరాలుగా కదిరిలో యింత గొప్ప బహిరంగ సభ జరగలేదు. సభకు పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు హాజరయ్యారు.

తొలుత తాలూకా కమిటీ సభ్యులు శ్రీ టి. గురివిరెడ్డి, శ్రీ ఎం. ఏ. మయానా (అధ్యక్షేట్)గార్లు తాలూకా కరువు పరిస్థితి, యింత వరకు కరువు నివారణకు కమ్యూనిస్టుపార్టీ జరిపిన ఆందోళన కార్యక్రమాన్ని గురించి వివరించినారు.

తరువాత శ్రీ రాజశేఖరరెడ్డిగారు ఉపన్యసించుతూ ఇలా అన్నారు.

"నేడు మనదేశంలో ఆహారసమస్య తీవ్ర రూపం ధరించింది. కేరళబంద్, బెంగాల్, బంద్‌లు దిగ్విజయంగా సాగినాయి. ఆహార సమస్యపై ప్రభుత్వంయొక్క ప్రజలలోగల తీవ్ర అసంతృప్తి అనేక రూపాలలో నేడు గోచరించుచున్నది. నేడు యిది ఒక జాతీయ సమస్యగా తయారైనది. రాయలసీమలో కరువు వుంది. కదిరితాలూకాలో అది మరింత తీవ్రంగావుంది. కాంగ్రెసు ప్రభుత్వం అనుసరించు భూస్వామ్య అనుకూల, పెట్టుబడిదారీ అనుకూల విధానాలలే ఆహార కొరతకు కారణం. మిలు యజమానులు ఆహార ధాన్యాలు నిల్వచేసి కరువును సృష్టించినారు. ప్రభుత్వం కరువు వృద్ధికి రైతుల బదాన్యాపరులకు, మిల్లు యజమానులకు ప్యాంటుల ద్వారా అప్పుయిచ్చి వారికి లాభాలు చేకూర్చి ప్రజలకు ధాన్యం దొరకనివ్వడంలేదు.

ఇక ప్రాజెక్టులు కట్టడానికి ప్రారంభించితే 5 సంవత్సరాలకు అని ప్రారంభించితే 10 సంవత్సరాలకుగానీ పూర్తికాదు. కట్టిన వాటిలో కోట్లరూపాయల దుర్వినియోగం. అందనాలు తారుమారు. ప్రయోజనం స్వల్పం ఖర్చు అధికం, తుంగభద్ర ఎగువ కాలువ ఎన్ని సంవత్సరాలు గడచినా పూర్తి కాదు. కాబట్టి దేశ దారిద్ర్యానికి, కరువుకు కారణం కాంగ్రెసుప్రభుత్వతప్పుడు విధానాలు వీటిని ప్రజలు ఐక్యమై ఎదిరించాలి. దేశంలోని అతివాద పార్టీలు వారి వెనకాలవున్న జనం ఐక్యమై ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఓడించ వలసిన ఈ తరుణంలో కమ్యూనిస్టు పార్టీ రెండుగా చీలిపోయింది. విప్లవం పేరుతో, మార్క్సిజం పేరుతో కమ్యూనిస్టుపార్టీ నుండి కొందరు చీలిపోయి పోటీ కమ్యూనిస్టుపార్టీని యేర్పాటు చేసుకొన్నారు. ఈ చీలిక దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థను బలహీనం చేసింది. ప్రజలను తీరని హానికలిగింది. కానీ ఎడిపోయిన సోదర కమ్యూనిస్టులుమాత్రం దీనిని పవిత్రంగా భావించుచున్నారు. ఈచీలిక వల్ల కాంగ్రెసుకు లాభించిందా లేదా అని మార్క్సిస్టు కమ్యూనిస్టు మిత్రులను ప్రశ్నించుచున్నాను. చీలిక కదిరిదాకా దాపురించే వరకు కదిరి తాలూకాలోని ప్రజలకు కమ్యూనిస్టుపార్టీ అభిమానులకు, సభ్యులకు చీలిక తెచ్చిన దుష్ఫలితం అర్థంకాలేదు. ఇప్పుడు అర్థమైనది. నేను యిక్కడికి వచ్చినప్పటినుండి అనేకమంది రెండు కమ్యూనిస్టుపార్టీలు ఐక్యం కావాలని నన్నుకోరినారు. అందుకు మా పార్టీ అన్నివేళల సిద్ధమే. కాబట్టి తప్పుదారిపట్టినమార్క్సిస్టుకమ్యూనిస్టు మిత్రులకు కూడా నచ్చజెప్పుమని ప్రజలను కోరుచున్నాను.

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ మిత్రులు ఐక్యతకుకావలసిన వాతావరణంకలుగజేయ. దానికి బదులు వ్యతిరేక వాతావరణాన్ని కలుగజేయుచున్నారు. వారిని మేము తప్పుదారిపట్టిన కమ్యూనిస్టులంటే మమ్మలను వారు 'రాంగేయిలు' అంటారు ఈలాంటి చౌకబారు మాటలతో కనీసం ప్రజా సమస్యలపై కూడా ఐక్యత సాధ్యపడదే. మేము కూడా వారిని 'యువరయ్య మురా' అని అనలేదూ? కానీ మేము అలా అనదలచుకోలేదు.'

ఎందుకు చీలిపోయారు అని అడిగితే పాలసీభేదాభిప్రాయాలుఅంటారు. 20సంవత్సరాలుగా పార్టీలో భేదాభిప్రాయాలు వున్నాయి కానీ చీలలేదు. పర్చించి అనేకసార్లు పాలసీనిమార్చుకున్నాము. అనుభవంతో అనేక గుణపాఠాలు నేర్చుకొని పాలసీని సరిదిద్దుకోవడం సహజం. కానీ భేదాభిప్రాయాలు వచ్చినప్పుడల్లా పార్టీ చీలితే పార్టీలు నిలుస్తాయా? వారి పార్టీలో భేదాభిప్రాయాలు లేవా? వున్నాయి కాబట్టి వారిలోని కొందరు మూడవపార్టీ పెట్టవచ్చా? ఇలా చేస్తూ పోతే అంతవుంటుందా? పార్టీలు నిలుస్తాయా? ప్రజలే ఆలోచించాలి

చైనావారు గడ్డివోయినా మొదలని ప్రాంతం కొరకు భారత దేశంలో తగాదా పుంచుకొన్నారు. దీనివల్ల దేశంలోని కమ్యూనిస్టు వ్యతిరేకులు బలపడితేలేదా? దేశాన్ని రక్షించడానికి మేము పుట్టినామని కాంగ్రెసు ప్రభుత్వం జరాన్ని అన వెనకతిప్పుకొనడానికి తొట్రపడలేదా. ఈ విషయంలో చైనా జాతీయ తత్వం చేసింది అని అనడంలో తప్పేముంది? ఇది మార్క్సిస్టులనికి ఎలా విరుద్ధం? చైనా తప్పు చేసింది అని నేనంటే వారికి కోపం. నన్ను రివిజనిస్టు అంటారు. అంతర్జాతీయత లోపించింది అంటారు. వారు వారి పత్రికలు రష్యా అర్థికవిధానాన్నే దుమ్మెత్తిపోయవచ్చు. అది మాత్రం తప్పుకాదా?

ఇక భారతదేశంలో కాంగ్రెసుకు వ్యతిరేకంగా తుపాకిబట్టి పోరాడింది కమ్యూనిస్టు పార్టీ. వందల వేలసంఖ్యతో మెరికలెలాంటి కమ్యూనిస్టులనుపోగొట్టుకొన్నాము. 1955 లో కాంగ్రెస్‌తో ఎన్నికల పోరాటం చేసినాము ప్రజామోదం లేకపోయింది. కాంగ్రెసులాల్ని సన్నగిల్లచేయలేకపోయినాము. దీనివల్ల కాంగ్రెసు వెనకాల గణనీయమైన సంఖ్యలో జనం వున్నారు అనేది తేలిపోయింది. ప్రతి ప్రతి పక్షాలకు ఒక కోటి ఓట్లు వస్తే కాంగ్రెసుకు 5 కోట్ల ఓట్లు వచ్చినాయి. కాబట్టి ఓడికలో పనిచేసి కాంగ్రెస్ వెనకాల గల జనాన్ని కూడా మనంరాబట్టాలి, అదే దేశంలో రైతు కూలీ రాజ్యం యేర్పడుతుంది. సమ్మెలు. సత్యాగ్రహాలలో గాని యితర పోరాటాలలో గాని కాంగ్రెసు వెనకాలి జనాన్నికూడా కూడగట్టాలి, తద్వారా కాంగ్రెసును గద్దెదించాలి.

ఇలా మేము చేసే మార్క్సిస్టుకమ్యూనిస్టుపార్టీ వారు ఒప్పుకోరు. మరి యేమార్గం ద్వారా కాంగ్రెసును ఎదగొట్టుతారో వారికే తెలియాలి. తప్పుదారిపట్టిన మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ సభ్యులు, సానుభూతిపరులు తమ తప్పిదాన్ని సరిదిద్దుకొని ప్రతిపక్షకు ప్రాకులాడక ఐక్యతకు కృషి చేసి కాంగ్రెసును దెబ్బకొట్టడానికి దేశంలో రైతుకూలీ రాజ్యస్థాపనకు మార్గం సులభం చేయడానికి తోడ్పడాలని విజ్ఞప్తిచేస్తున్నాను."

తరువాత తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ నిజాం అలీగారు మాట్లాడుతూ. తన జైలు అనుభవాలను, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ సోవియట్ వ్యతిరేకపార్టీగా యెలా తయారైనదీ తాను ఆ పార్టీనుండి తెగతెంపులు చేసుకోవడానికి కారణాలను, యితర స్థానిక విషయాలను వివరించినారు. (వి. ని.)

శ్రీ మిహిర్ సేన్ మద్రాసు ప్రయాణం

భారత-సింహళాల మధ్య హిందూ మహాసముద్రం ఈదడానికి

కలకత్తా. మార్చి 27

1958 సెప్టెంబరులో ఇంగ్లీషు ఛానల్‌ను ఈదిన ప్రథమ భారతీయుడు శ్రీ మిహిర్ సేన్ రామేశ్వరం సమీపంలోని మండపం వద్ద నుండి భారత-సింహళం మధ్యహిందూ మహాసముద్రం ఈదడానికి నేడిక్కడ నుండి మద్రాసుకు బయలుదేరి వెళ్ళారు. ఇక్కడ భారత - సింహళమధ్య సముద్ర దూరం 30 మైళ్ళు. వాతావరణం, సముద్రపు అటుపోట్లపరిస్థితులపై ఆధారపడి ఈనెల 30 నుండి ఏప్రిల్ 7 వ తేదీ మధ్య శ్రీ మిహిర్ సేన్ హిందూమహాసముద్రం ఈదుతారు

భారత ఎలక్ట్రానిక్స్ నికరలాభం రు 93.59 లక్షలు

బెంగుళూరు. మార్చి 26

ప్రభుత్వ ఆధ్వర్యాన నడుస్తున్న భారత ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెంగుళూరు) 1964-65 సంవత్సరంలో రు. 16.59 లక్షల నికర లాభం సంపాదించిందని నేడు ఒక ప్రకటన ద్వారా తెలియ పరిచింది.

అంతకుముందు సంవత్సరం నికరలాభం 53.61 లక్షలు. పెట్టుబడిపై లాభం రు 26.06 లక్షలు.

ఈ సంస్థ ప్రారంభ దినాలలో దీని పుట్టి శక్తి రు. 4.21 కోట్లు కాగా, ఈ సంవత్సరం పుట్టి రు 9 కోట్లు.

మద్రాసు శాసన సభలో కమ్యూనిస్టు సభ్యుల వాకౌట్

మద్రాసు. మార్చి 28

తిరువిజిల్లా, పుయకొట్టాయ్ ప్రాంతం తనాంఘాయిల సాగునీటి ఇబ్బందుల పరిష్కారానికి. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అసంతృప్తికరంగా వుంటున్నవని తాయిప్రతిపాదించిన వాయిదా తీర్మానాన్ని నిరాకరించినందుకు నిరసనగా మద్రాసు శాసనసభనుండి కమ్యూనిస్టు శాసన సభ్యులు శ్రీ ఎమ్. కల్యాణసుందరం, శ్రీ ఎ. కె. సుబ్బయ్య వాకౌట్ చేశారు.

వైతులు ఇక్కడ్లను తొలగించడానికి ప్రయత్నం చేయుచున్నదని భక్త వత్సలం ప్రకటించారు.

రిపబ్లికన్‌పార్టీ నాయకుడు పార్లమెంటు సభ్యులు శ్రీ బి. పి. మౌర్య పార్లమెంటు సంయుక్త సోషలిస్టుపార్టీ గ్రూపులో చేరారని తెలియపరిచింది.

ఎక్స్‌కార్ట్సు కంపెనీ సప్లయిచేసిన ఎక్స్‌రే యంత్రాలు

విరిగిపోవడంలేదని మంత్రి ప్రకటన

హైద్రాబాదు, మార్చి 28

రాష్ట్రంలోని వివిధ ఆసుపత్రులలో నెలకొల్పడానికి వీలుగా ఎక్కువసంఖ్యలో ఎక్స్‌రే యంత్రాలను, కేంద్రప్రభుత్వ స్టోర్సు శాఖద్వారా రేడియాలజిస్టులకమిటీ ఎన్నిక చేసిన సమానాలో ఎక్స్‌రే యంత్రాలను ప్రభుత్వం ఆర్డరిచ్చిందని ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ ప్రశ్నకు సమాధానంగా ఆరోగ్యమంత్రి శ్రీ వై. శివరామప్రసాద్ అసెంబ్లీలో సమాధానం చెప్పారు. వాటికి పెండ్లి విలివాసనీ, ఎస్కార్ట్సు కంపెనీ తక్కువ కొటేషను యిచ్చినందున ఆ కంపెనీకే ఆర్డరు యివ్వబడిందని చెప్పారు.

ఆ కంపెనీ ఎక్స్‌రే యంత్రం సప్లయి చేసిన తర్వాత, సబ్‌కమిటీ వాటిని పరీక్షించి తాము నిర్ణయించిన ప్రకారం వుందని సంతృప్తి ప్రకటించిందని మంత్రి చెప్పారు.

విశాఖపట్టణం, కర్నూలు ఆసుపత్రులకు పై కంపెనీ సప్లయి చేసిన ఎక్స్‌రేయంత్రాలు తరుచు విరిగి పోతున్నాయని, ఎస్కార్ట్సు కంపెనీని మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు బ్లాక్‌లిస్టులో ఎక్కించాయనీ, పై విషయాలు ప్రభుత్వానికి తెలియచేసు బడ్డాయనీ తెలిసిందనీ, ఆ సమాచారం నిజం మేనా అని శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ అనుబంధ ప్రశ్న వేశారు.

యంత్రాలు విరిగిపోడం, యంత్రంలోని లోపంవల్ల కాకపోవచ్చుననీ, ఆయంత్రాన్ని ఉపయోగించడంలోకూడా లోపం వుండవచ్చునని మంత్రి సమాధానం చెప్పారు. వివిధ ఆసుపత్రులలోని రేడియాలజిస్టులతో కమిటీ నెలకొల్పబడిందనీ, వారు ఎక్స్‌రే యంత్రాల తయారీ వల్ల సంతృప్తి వెల్లడించారనీ. ఆ కమిటీ అభిప్రాయం తెలియజేసిన తర్వాత ప్రభుత్వానికి తక్కువ కొటేషను అంగీకరి వడం తప్ప మార్గాంతరం లేదని చెప్పారు.

ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలతో సంప్రతించి బ్లాక్‌లిస్టులో వుండో లేకో తెలుసుకోవలసిందనీ, పై కంపెనీ పెట్టిన కొటేషను, ఆ కంపెనీ తయారు చేసిన ఎక్స్‌రే యంత్రాన్నిసిఫారసు చేయవలసిందిగా రేడియాలజిస్టుల కమిటీనిపైకొండరచేయడం, ఒత్తిడి పెట్టడం యాథార్థంకాదా? అని శ్రీ శ్రీకృష్ణ మరో అనుబంధప్రశ్న వేశారు.

కమిటీ ఆ కంపెనీ యంత్రాలను సిఫారసు చేసిందనీ. పనరాష్ట్రాలలో ఆ కంపెనీ బ్లాక్‌లిస్టులో లేనీ మంత్రి సమాధానం చెప్పారు.

మరికొన్ని అనుబంధ ప్రశ్నలు వెయ్యబోతుండగా, ముఖ్యమంత్రి కలగజేసుకుని ప్రభుత్వం రెండు నియమాలను ఆధారంగా తీసుకుంటనీ, తక్కువరేటు, ఎక్స్‌రే యంత్రాలను కొనడంతోనే నియమించబడిన నిపుణులకమిటీ ఎక్స్‌రే యంత్రాల తయారీ వల్ల సంతృప్తి ప్రకటించి, చేసిన సిఫారసులను ప్రభుత్వం దృష్టితో పెట్టుకుందని అన్నారు.

మధ్యప్రదేశ్ మంత్రివర్గం తక్షణం రాజీనామా ఇవ్వాలి

సంయుక్త సోషలిస్టు, కమ్యూనిస్టుపార్టీల డిమాండ్

రాయపూర్. మార్చి 27

బస్తర్‌లో జరిగిన కల్లోలాలను పురస్కరించుకొని మధ్యప్రదేశ్ మంత్రివర్గం తక్షణం రాజీనామా యివ్వాలని, భక్తిదర్శన్ ప్రాంతాలలోని సంయుక్తసోషలిస్టు, కమ్యూనిస్టునాయకులు నేడు డిమాండ్ చేశారు.

కీ॥ శే॥ ప్రవీర చంద్రభంజ్‌దేవ్ రాజప్రాసాదంలో కూడిన అదిమజాతులపై పోలీసులు కాల్పులుజరిపిన సంఘటనపై నిష్పాక్షికమైన దర్యాప్తు సాగేందుకు అడిషనలని, జిల్లాలోని అధికారులను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.

బస్తర్ ప్రాంతంలో పోలీసులు కాల్పులు జరిపి భంజ్‌దేవ్‌తోసహా అనేకమంది ఆదివాసులను కాల్చి చంపటం "కావాలని చేసిన దారుణమైన హత్యాకాండ" అని కమ్యూనిస్టు నాయకులు తమ ప్రకటనలో నిరసించారు.

బస్తర్ ప్రాంతాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించాలని యస్. యస్.పి. నాయకులు తమ ప్రకటనలో డిమాండ్ చేశారు.

ఛత్తీస్‌ఘర్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ గుండేసింగ్ ముఖర్జీ, రాయపూర్‌జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ నందకుమార్ పటేల్ ఛత్తీస్‌ఘర్ కమ్యూనిస్టు ప్రాంతీయ కమిటీసభ్యులు శ్రీ ముత్తూర్ హాస్సన్‌లు ఒక సంయుక్త ప్రకటన చేశారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా, బస్తర్‌ప్రాంత ఎస్టిఎస్, నాగభూమి మిజో జిల్లాల పరిస్థితులపోల్చి నిన్న విధాన సభలో ప్రకటన చేసినందున వారు తమ ప్రకటనలో నిరసన తెలిపారు. బస్తరు ప్రాంతంలోని ఆదివాసుల దేశభక్తినిశంకించరాదని పిలుపునివ్వడంచేశారు.

జననష్టపాయలు చేసిన ప్రకటనలో బస్తరులో జరిగిన కాల్పులు మధ్యప్రదేశ్ కాంగ్రెస్ పరిపాలన నైతికపతనానికి ఎరాలాక్షి అని పేర్కొన్నారు.

కేరళకు మద్రాసునుంచి విద్యుత్ సప్లయి

మద్రాసు మార్చి 28

కేరళకు విద్యుత్ సప్లయి చేయటానికి మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రి అంగీకరించారని కేంద్ర మంత్రి డాక్టర్ కె. యల్. రావ్ నేడిక్కడ ప్రకటించారు.

దేశంలో ఏర్పడిన విద్యుత్ కొరతను గురించి పరిశీలించడానికి ఆ రాష్ట్రం వెళుతూ ఆయన మద్రాసులో ఆగారు.

ఆంధ్రలో రామగుండంప్రాజెక్టును వదలకూడదు. కొత్తగూడెం కేంద్రంలో అదనంగా మరో యూనిటు నెలకొల్పాలని కేంద్రం నిర్ణయించింది.

మూలిగే నక్కమీద తాటికాయ

అసలే విద్యుత్‌కొరతతో కేరళరాష్ట్రంలో పరిశ్రమలు మూతబడి, వేలాది కార్మికులు నిరుద్యోగానికి గురికావటం. ఉత్పత్తి దెబ్బతింటూ వుండగా, వచ్చేనెల ప్రారంభంలో ఉత్పత్తి ప్రారంభిస్తుందనుకున్న ఒక హైడ్రోఎలక్ట్రిక్ కేంద్రంలో ఉత్పత్తి ప్రారంభం వాయిదా పడింది.

మొన్న ఈ కేంద్రంలో ట్రయల్‌కోసం పరిస్థితి నిరాశే సరికి ఒక జెనరేటర్ కాయిల్‌పుండి పోయింది. దానిని తిరిగి ఏర్పాటుచేయటానికి ఒక నెలపట్టుతుంది.

పాకిస్తాన్‌లో పరికొందరు ప్రతిపక్షనాయకుల అరెస్టు

పెషావర్, మార్చి 27

దేశంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొనవలసిన రోజులుగా జరుగుతున్న ఆందోళన సందర్భంలో ప్రతిపక్ష పార్టీల నాయకులు అరెస్టు చేసింది.

రిక్షాలుపంచిన ఈ అరెస్టులు జరిగాయి. గతవారం లాహోర్‌లో ఎనిమిది ప్రతిపక్ష పార్టీల నాయకులను అరెస్టు చేశారు.

అమెరికాకు ఇందిరాగాంధి ఆగమనం

లాంగ్లే (వర్జీనియా) మార్చి 27

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అమెరికా పర్యటనార్థం నేడిక్కడికి చేరుకున్నారు. అమెరికాలో ఆమె ఆరురోజులుంటారు

భారతదేశ, అమెరికా ఆర్థిక సహాయం, ఇతర అంశాలనుగురించి కెన్నెడీతో చర్చలు జరుపుతారు.

ఈరోజు పార్లమెంటు ప్రత్యేకసమావేశంలో శ్రీమతి గాంధి లాంగ్లీ విమానాశ్రయంలో దిగారు.

వెంటనే పరిచయస్థులతో హెలికాప్టర్‌లో బయలుదేరివెళ్ళారు. రేపటియం శ్రీమతి గాంధి వాషింగ్టన్ వెళతారు.

కెన్నెడీతో అమెరికా చర్చలు ప్రపంచశాంతికి తోడ్పడగలవని ఆమె పత్రికలవారితో అన్నారు.

ఆహారధాన్యాల దీర్ఘకాల సప్లయి విషయమై శ్రీమతి ఇందిరాగాంధి అమెరికా నాయకులనుండి హామీ కోరగలరని తెలుస్తోంది.

పరీక్షల బహిష్కరణకు బెంగాల్ కళాశాలల అధ్యాపకుల నిర్ణయం

కలకత్తా మార్చి 27

క్రమబద్ధమయిన పే స్కేళ్ళను నిర్ణయించాలని కోరుతూ పశ్చిమ బెంగాల్ కళాశాలల, యూనివర్సిటీల అధ్యాపకులు తమ ఆందోళనను కొనసాగించాలని, పరీక్షలను బహిష్కరించాలనే నిర్ణయాన్ని అమలు జరపాలని నిర్ణయించుకున్నారు.

కేంద్ర ప్రభుత్వానికి మెమోరాండాలు, రాయబారాలు పంపా, ఎటువంటి ప్రయోజనం కన్పించలేదని అంచనా వేసిన బహిష్కరణ నిర్ణయాన్ని పునఃపరిశీలించవలసిన అవసరం లేదని ఈ రోజు జరిగిన యూనియన్ అత్యవసర జనరల్‌బాడీ సమావేశం తీర్మానించింది.

లెక్చరర్లకు రు 350-750 డిమాన్స్ట్రేటర్స్, ట్యూటర్స్‌కు రు 250-750 స్కేల్స్‌గా నిర్ణయించాలని, అలాగే వివిధ తరగతుల ఉపాధ్యాయులకు ఖచ్చితమైన, క్రమబద్ధమైన స్కేళ్ళు నిర్ణయించాలని జనరల్‌బాడీ డిమాండు చేసింది.

నిజాం సాగర్ ఉద్యోగుల వేతనాల సమస్య

1959 ప్రభుత్వ ఉత్తర్వును అమలు పరుస్తామని మంత్రి హామీ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మార్చి 27

శ్రీ కె. రామచంద్రారెడ్డి ప్రశ్నకు, రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడు శాసనసభలో సమాధానం చెబుతూ, నిజాంసాగర్, పోచారం ప్రాజెక్టు ఉద్యోగుల వేతనాల విషయంలో, 1959 జూన్ 24 న ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు ప్రకారం ఉద్యోగుల వేతనాలను నిర్ణయించడం జరుగుతుందని, ఆ ఉత్తర్వును సక్రమంగా అమలు జరుపుతామని ఇరిగేషన్ మంత్రిపై వర్షం జరిగినప్పుడు హామీ ఇచ్చానని చెప్పారు. అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ ప్రస్తుత వేతనాలను పాత పే స్కేళ్ళకనుగుణంగా రూపాయల్లో చెల్లించవలసినదిగా ఉత్తర్వు లిచ్చామని అన్నారు. ఈ విషయం గత 6 సంవత్సరాలు పెండింగులో వున్నదని, హామీప్రకారం రూపాయల్లో వేతనాలను చెల్లించే టప్పుడు వచ్చే తేడాను కార్మికులకు చెల్లిస్తారా అని శ్రీ విశ్వేశ్వరరావు ప్రశ్నించగా ఆ విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని అన్నారు.

రిపాయనిక ఎరువులను బ్లాక్‌మార్కెట్ చేస్తున్నవారిపై సత్వరం గట్టి చర్యలు గైకొనేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి అధికారాలు ఇవ్వబడినదిగా కేంద్రాన్ని కోరామని వ్యవసాయ మంత్రి శ్రీ సుబ్బారెడ్డి ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

ప్రస్తుతం అమలులో వున్న కొన్ని నిబంధనలు పల్లెలా, బ్లాక్‌మార్కెట్ దాడులపై చర్యలు గైకొనేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి పరిమితమైన అధికారాలు మాత్రమే ఉన్నందువల్లనూ, బ్లాక్‌మార్కెట్ దాడులపై చెప్పాలనే తీవ్రచర్యలు గైకొనటానికి వీల్లేకపోయినట్లని చెప్పారు

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కె. గోవిందరావు మరి కొందరు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ 1965 లో 124 బ్లాక్‌మార్కెట్ కేసులు ప్రభుత్వ దృష్టికి వచ్చాయని, వాటిలో 3 కేసులలో చర్యలు గైకొనటం జరిగిందనిచెప్పారు. మరో 25 కేసులలో తగు చర్యలకై క్రింది ఉద్యోగులకు నివేదించారు. 21 కేసులలో ఎట్టిచర్య అవసరంలేదని భావించారు. 69 కేసులలో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగుతున్నాయి.

మరికొన్ని అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ ఈ కేసులు ప్రయోజనాలు వ్యాపారులు, కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలకుకూడా చెందినట్టివి అని అన్నారు.

ఏమే కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలకు సంబంధించి పిర్యాదులు వచ్చాయని, ఆ సొసైటీలలోని వ్యక్తుల పేర్లు, బ్లాక్ మార్కెట్ స్వభావం, ఎంత మొత్తాలు బ్లాక్ మార్కెట్ చేయబడ్డాయి మొదలైన వివరాలతో సహా లు ప్రస్తావిస్తే, ఆ సమాచారం తనవద్ద లేదని మంత్రి అన్నారు.

డిప్యూటీ స్పీకర్ అదేశానుసారం ఆ వివరాలను తర్వాత వెల్లడించడానికి మంత్రి అంగీకరించారు.

శ్రీయుతులు వంకా సత్యనారాయణ, డి. సీతారామయ్యల ప్రశ్నలకు సమాధానమిస్తూ, పావురాలపుకూడా వంటలు లేని కరువుప్రాంతాలలో 20లక్షలమంది బాలబాలికలకు పాలపొడి పంచబడుతుందని అన్నారు. పాలపొడి వంటిది భద్రత జిల్లా కలెక్టరుకు పంపిణీ జరగడం జరిగింది. అయితే ఈ పంపిణీని పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్‌లు తనిఖీ చేస్తాయని ఆయన చెప్పారు.

మొదటగా అనంతపురం, చిత్తూరు, ఖమ్మం, నల్గొండ జిల్లాలలో పాలపొడిపంచబడుతుందని అన్నారు.

ఈ ప్రాంతాలలో పేద ప్రజలకు గోధుమలుకూడా పంచబడుతాయని, ఆయా జిల్లాలలో కరువుప్రాంతాల విస్తీర్ణాన్ని, కరువుకు గురైన జనాభా, బాలబాలికల సంఖ్యలనుబట్టి కోటాలను నిర్ణయించటం జరుగుతుందని చెప్పారు. ఇంకా అదనంగా పాలపొడి వచ్చినట్లయితే [illegible] విశాఖపట్నం జిల్లాలకు కూడా పంపిణీ చేస్తామని అన్నారు.

కమ్యూనిస్